UNIVERSAL LIBRARY
OU_204212
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 83.1 B22R Accession No. T.3083

Author [illegible]

Title [illegible] 1945

This book should be returned on or before the date last marked below.

ఓం

కళాంజలి ప్రచురణ. 1

రాగమాలిక

(ప్రథమ సంపుటి)

●

అడివి బాపిరాజు

వెల రు 1—8—0 [బి. ఏ.]

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి.

గ్రంథము దొరకుచోట:-

రా-స-తూ- శ్రీ- కేశవ గిరి స్వాములు

మైలాపూరు మదరాసు

Printed at Meezan Printing Works Hyderabad-Dn. June, 1945.

అంకితం

శివశ్రీ-

తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రి అన్నగారికి

భక్తితో

ఈరాగమాలికను అర్పిస్తున్నాను

అ డి వి బా పి రా జు

శ్రీ శశిరేఖా కిరణమాల

ప్రి పూరణములు

పౌలస్త్య హృదయం రు 0—6—0 [డి. .]

శ్రీ యు తు లు:

పింగళి లక్ష్మీకాంతంగారు

కాటూరు వెంకటేశ్వరరావుగారు

జాహ్నవి రు 0—6—0 (డి.)

శ్రీ యు తు లు:

వద్దిపర్తి కాశి కోటీశ్వరశాస్త్రి

రాచకొండ నరసింహమూర్తి

ప్రతులకు:-
గా-వ-మూర్తి
కేసరీ హైస్కూలు సుదరాము మైలాపూరు

నరపతి

౧

ఓ నరపతీ! [illegible] రాజ[illegible] [illegible]
[illegible] చూస్తూ ఉంటావు.

[illegible] కాలంలో [illegible] మహారాజ[illegible] [illegible]

నరపతీ! [illegible]

[illegible]

౨

ఆ నాటి ఒక [illegible] మరి అందమైన [illegible] అంతఃపురంలో, [illegible]

లేకుండా, అడ్డంగా కంచుకోని ఉన్నారు తాను జయించిన లాటి రాజ్యాల నుంచి ఖైదీలుగా కట్టుకొనివచ్చిన సామంతులు సేనానాయకులు రాజకుమారులనూ, — సార్వభౌముని రత్నపొదిగిన బంగారపు చెర్నాలతో నడుస్తూ తన మందిరం చేరాడా రాజు. ఆ మందిరవైభవం. మణిఖచితపు పర్యంక పుకే పరిగిసేరాదలు, గంధాతిముక్తక, శ్రీగంధాది దారువుల శిల్పకూనాగల గోపా. స్థేటలాయిలు, దంత స్తంభాలు, రత్నఖచిత ముక్తాసింహాసనాలు, సింహ శార్దూల వృషభాదుల కృష్ణసారాది మృగచర్మాలు, మరకతమణిఖచిత స్తంభాలు, శాశ్వతపు కట్టుబడి చేసిన గుహాలాంబరాలు కాందిసీలు, అందుండే వేశ్యలాను శిలగా దుస్తృతిలో హింసిక, వనితామణుల ఉదయపు బుద్ధి, భీమ. వాయుపుత్రాభిమన్యు రామరావణ, మందోదరీమందారాదులు గల చిత్రలేఖనములు, స్ఫటిక రత్న శిలాది వివిధవర్ణ శిలలు, చంద్రశిలలు చెక్కిన శిల్పాలు.

ఆ నరపతి వచ్చి కూర్చుండగనేలు. వధువులు చేసిన ఒక సీత ఖాళైతి అని దీపించగా, పూర్ణచంద్రబింబాస్యలగు బాలికలు వచ్చి కొందరు, సువాసనకోల్ల విసనకర్రలతో వీస్తున్నారు. కొందరు వీణాగానాలతో కంఠాలు మేళగించి, వాద్యధ్వనులతో పాటలు పాడుతూ ఉన్నారు. కొందరు పాదసేవ చేస్తూ ఉన్నారు. కొందరు వర్ణకంఠో నయారంగా అతని దేహానికి లేపనాలు పూయుచున్నారు.

ఆ నరపతి మహాసత్వుడు. ఆజానుబాహుడూ అయి ఉన్నాడు. అతని విశాలమైన వక్షం, హిమాలయపర్వతసానువులా ఉంది. అతని భుజాలు, చేతులు ఏనుగుకుంభాలు, తొండాలు. ఆనరపతిగారికి శంకరశృంగంలా మహోన్నతరూపుడు. మల్లయుద్ధ గదాయుద్ధాలలో శక్తి, తోమరం అనీ, అత్యంత నిపుణంగా చేయటంలో, రయపతివాలుకు గీతుల శస్త్రసాములు, ఘాతము, గతి, పరిభ్రమ, ప్రతిఘాత, ఆగతి, లక్ష్యము మొదలైనవాటిల్లో అత్యంతంగా, ప్రావీణ్యం ఉంది. ధనుర్వేదంలో అర్జున్నిమించినవాడు

గజతురగశాస్త్రాలతనికి క్షత్రియకుమారులకున్నట్లే అతివిదితంగా గానవచ్చును.

ఆ నరపతి చాలా అందమైనవాడు. అతన్ని చూస్తే అప్సరసలు మొదలైన దివ్యకామినులకుకూడా హృదయం కొట్టుకొనేది. కవితల్లో చేరేను అతనితో సమానమైన సుందరమూర్తి. అతను అన్నికళల్లో, అన్నిశాస్త్రాల్లో మహాసిద్ధి సంపాదించాడు.

కేవలు వసంతం. కొద్ది సేనలతో, గొప్పసైన్యాలనుకూడా చీకాకు పరచి నాశనం చేయడం, ఘనకార్యాలు చెప్పడం, వీటిల్లో ద్రోణాచార్యుడు కూడా అతనికి ఈడుకాడు.

భయంకరంగా యుద్ధము జరిగినప్పుడుకూడా అతని సైన్యాల్లో భటులు ఎప్పుడూ కొద్దిగా నశించడం. రథగజతురగపదాతిదళాలు పరిపాలించాడు, సమరాంగణాల్లో ఆ నరపతి యుద్ధకౌశలం చూసినవాళ్లు అందరూ అతనంటే మహాప్రేమతో ఉంటారు. అతను వారికి నచ్చిన నాయకుడు. గొప్పగా ధనమిచ్చి పోషిస్తూ, వారి ప్రాణం రక్షించేవాడు.

దేశాన్ని జయించాడానరపతి, కానుకలూ కప్పాలూ కొట్టాడు. రాజనీతుడు భోగములు మాటువేళ నాచిన్నతనంలోనే అగ్నము రాక పోయినా.

౩

ఆ నరపతికి పరిపాలించవలసిన కోటము. నలుదిక్కుల హేమము. పరిజనులందరు రాకులకుంపులు. వాళ్ళ చిత్తవృత్తులు అతిచంచలమైన భోగమందులు ఉత్తమపురుషులకు సామాన్య మానవులు బానిసలు. వాళ్ళకి దాస్యం చేయడానికే ఆ నరులు పుట్టింది. ఆ పరిపాలనలో మహాపురుషులకు తప్ప ఇంకెవ్వరికీ తలయెత్తి తిరగడానికి, స్వాతంత్ర్యంలేదు. వాళ్ళు సామంతరాజులైతే

యో? మండలాధిపతులైతేనేం? అందరూ ఒక్కడికి నమస్కారం చేయాల్సిందే.

ఆ నరపతితో సమానమైన గొప్పసంపదలవాళ్ళు లేనేలేరు. ఏ రాజైనా తనక్రిందివాడే. భరతదేశం అంతా దిగ్విజయయాత్రలు చేశాడు పదిహేను సార్లు. కామరూప, వంగ, మగధ, మాళవ, మత్స్య, పాంచాల, కాశ్మీర, గాంధార, సింధు, బర్బర, కాంభోజ, అవంతి, సౌరాష్ట్ర, పుళింద, కళింగ, పాండ్య, చేర, చోళ, కేరళాది సకల రాజ్యాలు అతనికి లోబడ్డాయి. మాత్రమేకాదు ద్వీపాలు—సుమత్ర, యవ, కుశ, అపవర్త, జవన, నవితి, సింహళ, కాంభోజాది ప్రాచ్యద్వీపములు, యవద్వీపం, అగరాంశ, సౌష్ఠవ, రోమకాది పశ్చిమద్వీపములు వాటి ప్రభువులు అతని నాకాబలాలకు జోహార్లు చేశారు.

అంత మహాబలవంతుడై రాజ్యం చేస్తూ ఆ నరపతి ప్రజాకంటకుడయ్యాడు. ప్రజలందరిని ధన్యాలు ఎక్కువ పన్నులు వేసి యదేచ్ఛగా వాళ్లని దోచుకోవడమే కాదు; వాళ్ళింటి ఉండే స్త్రీలచే, వాళ్ళ స్త్రీసుఖాలు విచారించడం గాని, వాళ్లకు సౌకర్యాలు కలుగచేయడం గాని, వాళ్లకు సరియైన న్యాయం ఇచ్చేట్లు చూడడం గాని. మచ్చకైనా ఏమిన్నీ లేదు. తన క్రింద ఉండే సామంతరాజులు ఎవరైనా, తన మండలంలో ప్రజానురంజకులై వారిని సకల ధర్మయుక్తంగా పరిపాలనచేస్తూ ఉంటే, ఆ రాజులను ఈ నరపతి పీడనం చెయ్యడం, వాళ్లను తన మహాసభలో అగౌరవపరచడం.

పరాక్రమ సాహసంగా లేని నైఋతిని మించిన రాక్షసుడై, నరబాధకుడై మహా అహంకారుడై, ఆ నరపతి మహోగ్ర భుజంగంలా, చండప్రభాదనంలా, క్రూరసౌందర్యంతో విరాజిల్లుతూ ఉండేవాడు.

౪

ఆనాడు ఆగార మందిరంలో శయనించి ఉండి, మూలగా వీణ వాయిస్తూ ఉన్న, ఒక దివ్యమోహన విగ్రహమైన చిన్నదాన్ని తనదగ్గరకు రమ్మని సైగచేశాడు ఆ నరపతి. ఆమెను వర్ణించాలంటే మనోహరసుగంధ కుసుమాలన్నీ ముడిగిపోతవి. మార్దవాలకు కిసలయనవాంకురాలు కూడా మాసిపోతవి. మంజులసౌదామినీలతలు మసకమసకలై పోతవి.

ఇరువది వర్షాలు ప్రాయంవాడైన ఆ నరపతి వివాహము చేసుకొన లేదు. వివాహం అతనికేమీ ఇష్టంలేదు. స్త్రీ అంటే అసహ్యము. జీవ ప్రపంచంలో హీనమైంది వనిత. వాళ్ళు సేవకే కాని ఉద్వాహం చేసుకోవటానికా? ఆ నరపతి ఘోటకబ్రహ్మచారి.

వణుకుతూ వచ్చింది ఆ కన్యక నరపతియెదుటకు. అధరకోణంలో ఉన్న అద్భుత లావణ్యవతీ గంధాలలోకెల్ల మల్లె చాలా అందమైన దాన వృటగా? నీ కన్నుల అంచులలో, నిర్మలనీలాభ్రపథముల తేలియాడి, సర్వ వర్ణాల మిసిమి కాదు నక్షత్రాలు, వినీలంలో జాజ్వల్యమాన కాదంబినీ కృష్ణ సంధ్యారాగాలు. రాత్రిలో భయంకరకాలాహి నాగరాజ్యాలిక రక్తాన్ని. పై మలో శరత్పూర్ణిమాచంద్రికాచంద్రికాంచిత స్వచ్ఛ క్షీరాబ్ధి పోలుతవిలగా? అయితే ఏం! నాకు నిన్నుచూస్తే ఈ అసహ్యం ఎందుకు? అని నరపతి అడిగాడు

ఆ బాల మాటాడలేదు. „నీ వీమ్మహానైన దేహంతో నీకు కలిగిపోయే వయ్యారంతో, నిల్చున్నావు. పరాలతో విరిగిపోతున్న నీ కంఠాన్ని ఈ వేళ్ళు పట్టిపిసికితే ఏం చేస్తావు?" ఆ అబల ఒక్క అడుగు వెనక్కి వేసింది.

„ఏస్" అని ఆ నరపతి ఆ పీఠము కట్టుదిండ్లపై ఒరిగిపోయాడు. అతని కర్కశహృదయంలో, ఏదో తీరని వ్యథ.

పసిపిల్లలా నరపతికి హేమంత వార్ధకాలు. అతను రాజ్యాలలో సంచరిస్తూ ఉంటే మనుషులు కంటపడరు. ఏ శిబిరంమీదైనా, నరపతి ఎదురుగా పోతున్నారా ఆ శిబిరంమీదికి మాటమనుండి కొరడాదెబ్బలు. ఆ కొమ్మకు ఒక చిన్న దెబ్బ కొరడాదెబ్బ.

ఆ నరపతి రాజ్యంలో ప్రజలకి అతనంటే భయం. పరాయి రాజ్యాల్లో ప్రజలకు పొరుగుభూమే ఏ మిడతలదండులా, ఏ మహామారిలా, సైన్యాల్లో వచ్చి పడతాడో అని భయం. ఎంతదూరంలో ఉండే రాజ్యాల వారికైనా సరే.

౨

అతడు శస్త్రాస్త్రాలు మూలపెట్టాడు. సంగీతాది మనోహర కళలు పట్టుకున్నాడు. సభలు, రాజ్యాంగ మంత్రాలోచనలు మానివేశాడు. మరణమంటే అసహ్యం. రాజకవులు పాడే అందలం ఎక్కడం, సైన్య శిబిరంలోకి పోవడం వాళ్ళతో మాయా యుద్ధక్రీడలు సలుపుతూ ఉండటం అదే అతనికి నిత్యక్రియ.

మళ్ళీ ఇంకొక్కమాదిరంచి లేచాడు. "ఓ బాలికా! నేను చేసిన మహా యుద్ధాలలో కొల్లకొల్లలైన రణరంగంలో, వాళ్ళకి ఎవరూ ఎదురుగా నిల్చోలేకపోయినటువంటి సామ్రాజ్యాలలో, నీ రాజ్యాన్ని సైన్యాలు, నీ బంధు సహాయ సైన్యాల పైన్యాలు — మొదలైనవాటన్నిటినీ నిర్జించి నిన్ను చెరపట్టుకు వచ్చా.

ఏమిటి నిన్ను తీసుకువచ్చిన లాభం? అర్థసంగతన్న అందరకు తెలిసిన చెప్పే రాజకన్యకంటే నాకు జాగుర్తనూతనమైనది. సత్యంటే కోపం కూడానా — కాని మాటలకే భయమంటిది వెఱకంజవేసావే, నువ్వు నా కోట కన్నెల మందర వేయటుకూడ పనికిరావు."

ఆ బాలిక కళ్ళు మిగనిట్లు గాలించాయి. ఆమె శ్వేతకపోలము, పాటల కపోలము, అరుణమూర్తిన పెదవులు కంపించినవి. "ఓ నరపతి! నీవంటి మనస్సున్నవంటి కాశీకాశ రాజ్యాల్లో ఎక్కడా యువరాజు కుమారుడున్నా, తన కాని రాజ్యాన్ని చెన్నూరి ఏమి చేస్తుందో నీ కన్నులు పారిస్తవి గాక."

తోకతొక్కిన భుజంగంలా లేచాడు నరపతి. సాయంకాలానికి సమ్మేళం. తన దర్బారు మహాపట్టణంలోని పౌరులు, సామంతులు, సైన్యాధిపతులు, అందరూ మల్లరంగానికి రావాలని ఆజ్ఞ ధరించాడు.

ఏమిటి రాజాజ్ఞ? అని అందరూ చేరారు. అత్యంత విశాలమైన మల్లరంగం కిటకిటలాడిపోయింది. జనసమూహాలతో. మల్లరంగంలో యిసుక రేణువులు ఆ అపరాహ్ణ సూర్యకిరణాల్లో తళుకుబెళుకుమని పోయాయి.

నరపతి తన పరివారాలతో వైభవంతో వచ్చాడు. ఆయుధ పాణులైన స్త్రీ భటులు కాపాడుతున్న మధ్యంలో వచ్చింది. ఆ బాలిక. ఆ అబలా రత్నాన్ని రణరంగంలోకి తీసుకొనివచ్చారు. నరపతి సింహాసనం ఆక్రమించాడు. ఆ బాలిక చేతిలో ఒక బెత్తము మాత్రమున్నది.

నరపతి కన్నుల్లో అపహాస్యపు వెలుగులు తిరుగుతూ ఉన్నవి. నరపతి చేతితో సంజ్ఞ చేయగానే ఒక వైపునుంచి రాక్షసుడొకడు (ఒక అడవి జాతి మనుష్యుడు) భయంకర రూపంవాడు, జేవురించిన ఎఱ్ఱని రంగువాడు, మిట్టకోరలవాడు, చింపిజుట్టువాడు. ముదించిన దేహంకలవాడు ఎనిమిది అడుగుల పొడవుగలవాడు. రాతిదిమ్మల వెడల్పు ఎముకలవాడు మిడిగుడ్లవాడు గట్టి బంగారపు గొలుసుతో ఒక కృపాణాన్ని కట్టుకొని రణరంగంలోకి దుమికాడు

౬

మంచుకొండలకి ఉత్తరంగా గోమేధ, మహామేధ, నరమేధ, అను వర్షాలున్నవి. మహామేధవే దక్షిణద్వీపాల పర్యాప్తపంక్తులకు, భరతఖండ,

ఉత్తరకురుదేశ, యక్షదేశముల సమీపారణ్యాలకు మార్గస్థానము. అక్కడ గాలి వీచజాలని అరణ్యాలున్నై. ఆ అరణ్యాల్లోంచి ఒక రాక్షసుడు పెద్దపులి కన్న భయంకరమైనది, సింహంకన్న కోరలు, ఏనుగులాంటి సర్పాంకలది, ఒక మృగచర్మమును తీసికొనివచ్చి, ఆ నరపతి గాంధార దేశంలో దండుతో విడిసి వున్న చోటుకు అతని ఎదుట వచ్చి నిల్చాడు

..ఓ యోధా? నువ్వు నన్ను మల్లయుద్ధాల్లో గెలిస్తే నేను సింహాసనం దింపి నాకున్నా నీకు బానిసలమౌతాము.

నువ్వోడిపోతేనో?

నీ రాజ్యాల్లో నాయిష్టమైనట్లు ఒక సంవత్సరము తిరిగి, నా అనుచరులకు పోగా, అని రాక్షసుడన్నాడు.

ఆ మాటవిన్న వెంటనే చూపాడా నరపతి. వీరులతో యుద్ధం చేయడమే నరపతి జీవితము. నేనా నాయకులకెవరికీ యుద్ధం లేకపోయినా వాళ్ళు నరపతికి తెలిసిన. రెప్పపాటు నిమిషంలో వాళ్ళు సిద్ధంగా ఉన్నవాట శాస్త్రాల చక్రవ్యూహంతో ముందుకురికాడా నరపతి భుజాస్ఫాలనం చేస్తూ పదప్రహేళికల్లా, ఉన్నతపర్వతాలవలె రెండువైపుల దాల్లా వాళ్ళిద్దరూ ఒక యామం పోట్లాడారు. రాక్షసుని బలం, అనేకబాహువు గుడైన నరపతి జవం, యుద్ధనైపుణ్యమూ అతి పవిత్రము రాక్షసుడు ఆయాసపడిపోతూ ఉన్నాడు నరపతి బలమంతా, కూడబెడుతూ ఉన్నాడు ఒక్కసారిగా మెరుపులా, రాక్షసుడు ఒళ్ళు తెలియని అదను చూస్తుపోతుండగా, రెండు కుప్పలుగా పైకెత్తి గిర గిరా త్రిప్పి, శిరము పగిలి ప్రాణాలు వేయడానికి ఉరికాడు. నరపతి అంత కన్న అతివేగంగా, కిందపడిపోయిన ఎముక పెట్టి, తలపైకెత్తి ఆ రెండు దెబ్బలు అంగాలని పడికోయి గజ్జెలతో, పిడుగులాంటి, ఒక దెబ్బ కొట్టి ఆ రాక్షసుని మొఖంపై ప్రయోగించాడు. రక్తం కక్కుకుంటూ ఆ రాక్షసుడు పడిపోయాడు.

... ...

ఆ ఘోరాక్షసుడు, కుక్కతో, రణరంగంలోకి వురికి ఆ బాలికను ఎగాదిగా చూసి, ఆ బంగారుగొలుసు విప్పాడు. నవ్వే పెదవులు, ఆమె అందాన్ని ఇనుమడిస్తూ వుండగా, ఘంగున తనమీదికి కోరలు తెరిచి, వురికిన ఆ భైరవానికంటె అమితవేగంతో ఆ బాలిక, పైకి తప్పుకొని తనచేతి బెత్తముతో ఆ కుక్కముట్టెమీద అగ్నిశిఖలాంటి ఒక దెబ్బ చుఱుక్కు మనిపించింది. ఆ జాగిలం బాధచే ఉరుములాంటి అరపు అరచింది కోపంతో కక్కు తిరిగి ఆ బాలిక పైకి ఉరక్కుండానే, చురుకున వచ్చింది, ఆ బాలిక మోముపై నవ్వు లేదు. మహాశక్తి తాండవమాడుతోంది. ఆమెచేతి బెత్తం మేఘాల్లో మెరుపైంది. ఆ సారమేయసింహము మొగముచుట్టూ ఆ బెత్తం జేవ జేవ లాడించింది. ఆ కుక్క ఏమీ తోచక ఒక ముహూర్తము చైతన్య రహితమయింది.

ఇంతటిలోకే చురుక్కుమని సన్నని బెత్తపు దెబ్బ సరిగా కుక్కకళ్ళపై తగిలి కళ్ళు మూతబడిపోయినవి కెవ్వుమని ఆసారమేయపతి నేలపై మూతి మోపి, హృదయముకలిగే అరపు అరచినాడు. ఉరుమువంటివాని గొంతుక కరిగిపోయింది.

ఆ శునకరాజము భయపడిపోయింది. ఏమియు తోచక తాత్కాలికంగా గుడ్డి అయిపోయిన కళ్ళతో నిల్చింది దానిడొక్కలు దేహము వణికిపోయాయి ఆ బాలిక ఆ బెత్తము పారవేసి, అత్యంత మాధురీ స్వరాల్లో ఆ కుక్కదగ్గరకు పోయి, దానితల తన వొడిలో ఉంచుకొని దాని చెవిలో మాటలు చెప్పసాగింది దాని ఒడలు తుడిచింది. దాని కళ్ళు ఒత్తింది నీళ్ళు కారుతూవున్న కళ్ళు విప్పిందా కుక్క, బాలిక మొగం చూచి గొంతుకధ్వనితో ఆమె మోము వాఘ్రాణంచేసింది. తన్ను ఓడించిన ఆ బాలికకూ ఆ కుక్కకూ ప్రాణస్నేహం కుదిరిపోయింది. ఆ బాలిక చురుకుపాటులతో ఆ శునకరాజముయొక్క కరకుతనం, మటుమాయమైపోయింది కళ్ళు నుడి

తిరుగు కమలనయనాలతో ఆ బాలిక ఆ కుక్కను ముద్దుపెట్టుకొని కౌగలించుకొంది.

ఆమె జవ్వని నిలబడి ఆ నరపతిదిక్కు చూచి "ఓ నరపతీ ? నువ్వు మహాబలవంతుడవట. మహా ఖడ్గకృపాణయుద్ధాల్లో ప్రఖ్యాతి నందినావట! నీకు నువ్వే సాటిట. నువ్వు ఓడించినావని గర్వపడుతూవున్న మా తండ్రి గారే నాకు గురువు. నేనూ సమస్తాయుధాలు అవలీలగా ఉపయోగించే కౌశలము కలదాన్ని. నీవు వీరుడవైతే, నాతో కరవాల యుద్ధానికి రమ్ము. నువ్వు మహాబలవంతమనుకొనే ఈ సారమేయము నాకు ఓడిపోయినది. దీనికన్న దీని స్నేహితుడవు నీ రాజ్యమునకున్నూ పతివైన నిన్ను నేను ఓడించేయగలను. అని కాంతులమెరిసే చూపులు వెదజల్లుతూ ఆ బాలిక అన్నది.

ఆ నరపతికి కోపం వచ్చింది. ఆ బాలికను ఆ పాదమస్తకం చూశాడు. సింహాసనాన్నుంచి రెండడుగుల్లో ఆ బాలిక దగ్గరకు వచ్చాడు. అతనితో పాటు సామంతులు మంత్రులు సేనాధికారులు, ఉద్యోగులు, సభ్యులు, ప్రజా సమూహం అందరూ లేచారు.

ఆ నరపతి బాలిక ముఖం కట్టి, తీక్ష్ణంగా ఆమె మోము చూశాడు. ఒక్క దెబ్బ పువ్వు నవ్వాడు తన అంగరక్షా బలాధికారికి తన కరవాలం తెమ్మని ఆజ్ఞయిచ్చాడు.

సింహాసనము పక్క ఆయుధపీఠముమీద వుంచిన నిశిత—కరవాలము—రత్నాలుపొదిగిన బంగారు పిడిగలదాన్ని—శత్రుసైన్యములో ప్రఖ్యాతివహించిన ఒక మహాసిద్ధుడు గెలిచినదాన్ని, ఓటమిఎరుగని ఆయుధ రాజాన్ని తీసి, ఆ నీరెండలో ఝుళిపించినాడు.

ఆ బాలిక, ఆ అంగరక్షక బలాధికారిని పిలిచి అతని చెవిలో ఏదో ఒక రహస్యం చెప్పింది. అతడు నరపతి అనుమతితో రాజాంతఃపురముందు చోటికి పోయి, అక్కడ ఈ బాలిక చెలికత్తెయైన ఒక అంగన దగ్గరవున్న

ఒక పాముగుపాటి పెట్టె కొనివచ్చి ఆ బాలిక ముందిడెను. ఆమె ఆ పెట్టె నొకమీట నొక్కి తెరచి అందుండి పట్టుసంచిలోనున్న ఒరగలకరవాలము నొకదాన్ని తీసింది. ఆవరనుండి సురాయాసముగా కరవాలము పైకి లాగి యుద్ధసన్నద్ధయై నిలిచింది. ఆ వంకరకత్తికి దంతపుపిడియే వున్నది. ఆకత్తిపై యిరువైనాలుగు అక్షరాల వేదమంత్రాలున్నవి. ఆ కరవాలము పూర్వ కాలాన చంద్రగిరి హస్తాన్ని వెలిగిపోయేదని బుధులు చెప్పుకొంటారు.

ఆ నరపతి క్రూరనేత్రాలు, ముకుమకుని నలకలై తీక్ష్ణసూక్ష్మగ్న లైపోయాయి. ఆ బాలిక మోము శక్తిపూర్వకమైన హాసచంద్రికలు వెదజల్లు తూనే వుంది. వారిద్దరు యుద్ధం ప్రారంభించారు. సూక్ష్మకౌశలము కొంత చూపించాడా నరపతి. ఆ బాలిక వాని నన్నంటినీ నడుమనే విరిచింది.

ముందున్న ఎడమకాలు వంచి, కుడికాలు మనోవేగాన్ని ముందుకుగా వేసి, అనుగుణమైన ఎదుటి ఆయుధాన్ని తన ఆయుధంతో, మెరుపులా పైకి కొట్టి ఆ మెలికే క్రిందికి వంపుగా త్రిప్పి, కత్తిపిడి పట్టిన ముష్టియొక్క బొటన వేలిని నడుమటకు వరాలకమని పేరు. ఆ నరపతి ఆమెను అమితవేగాన నిరాయుధనగా చేయుటకని, ఆ నేర్పుచూపగానే, ఆమె నవ్వుచు అతనికన్న అద్భుతమైన వేగంతో, దానికి మారుఎత్తు వేసి తప్పుకొనుటే కాకుండా, తూల వారియుడు పేకబరకు మెలికతో తన కరవాలము అతని నొసటను నూటి పెట్టింది. మహా కౌశల్యాంగలిగిన వాడగుట చేత ఆ నరపతి ఆశ్చర్యంతో చంగున వెనుక్కు దుమికినాడు

అక్కడనుంచి ఖంగు ఖంగుమని కత్తులమోతలతో చర్రుమను రాపిళ్ళ తో పన్నెండు మహూర్తముల కాలము వారిద్దరు ద్వంద్వ సమరం చేసిన వారైనారు. కొంతకాలము ఆ బాలిక మహాశక్తి అయినది పక్కపోటులు, అడ్డకోతలు నిలువుతీతలు, మోకాలు వంపులు, అయి మలుపువేటులు, వడివాన లోని చినుకుల్లా ఆ నరపతి చుట్టూ వర్షింపజేసింది. వేటుకు అడ్డుపాటు పం

ఘుకు నిలువు తెంపు. మెలికకు జరుగన వాలిక, తీతకు దాగును కోత, వీనితో ఆ నరపతి ఒక్క అడుగే ఒక్క అడుగే వెనక్కు తగ్గుతో ఏమరుపాటుకాని చూపుతో కాపాడుకుంటూ ఆ రంగంచుట్టూ మూడుసార్లు తిరిగాడు. విచిత్రమైన నేర్పుతో నరపతి ఒక్క గంతున నూతనగతులు ప్రారంభించి, ఆ బాలికను మడిగుండములోని పువ్వులా, ఆడించివేసినాడు. అంతకన్నను మఱియూ మంచివిన్నాణంతో, తన్ను రక్షించుకుంటూ బాలిక ఏటుకు ఏటు, పోటుకు పోటు, కోతకు కోత, బదులిచ్చుచు వెనక్కు తగ్గినది.

ఆ పోరాటము ఇంకను పది మహూర్తములు సాగినది.

౨

ఏ వేగానవచ్చిందో, ఏ మెరుపుతో వచ్చిందో ఒక అతి సన్నితమైన వజ్రఘాతమువంటి పోటు, ఆ బాలిక హృదయముకడ గాయము, చేతిలో కత్తి పట్టువీడి నవ్వుతో కళ్ళు మూతపడ. "ప్రభూ! నువ్వు విజయం గాంచినావు సుమా!" అని అంటూ దిగజారి రణరంగములో పడిపోయింది. ఆమె గుండెలనుండి చిమ్మిన రక్తపు వెల్లువ వెడలి వచ్చినది.

ఆ నరపతి కైత్రినాళ్ళా చూసాడు అటూ ఇటూ పడిపోయిన అనవపో రాకుమారిక, ఆ వీరకన్యక వైపు దృష్టి పోనిచ్చాడు. అతని కేమిటో మతిపోయినట్లైంది. ఒక్కసారిగా తిస్కదించిన ఈ గుచ్ఛబాలిక కూలి పోయింది కదా! అని సంతోషాన నిట్టూర్పుపుచ్చాడు

చెలువుల మెరుపై, కారునబ్బులలోంచి వాగిపోయే చంద్రకిరణాల దండై, సడలిపోయిన పూలదండలా, ఉన్న ఆ బాలిక మోము చూసాడు తన కత్తి విసరి పారవైచి, చటుక్కున వంగి, ఆ బాలికను ఎత్తుకొని తన హృదయానికి అదుముకొన్నాడు. ఆ నరపతి కళ్ళు నీటిసుళ్ళు తిరిగినవి. „ఎంతటి రాగుండె మనిషిని. ఈ దేవి పాదాలధూళి తాకుటకైన

అర్హుడను కానే! శుద్ధహృదయంతో,— నా ప్రాణానికి ప్రాణం, నా ఆత్మకు పరమేశ్వరియైన నా దేవిని కడకు పిశాచివలె నరకుకొన్నాను, దేవీ! ఒకసారి కనుతెరవరా! మూఢుడైన ఈ పాపిని క్షమించవా?" అని వణకిపోవు కంఠధ్వనితో విలపించాడు.

... ...

మేఘాలతో నిండిన రాత్రిలో ఉదయం ప్రవేశించినట్లు బాలిక కన్నులు విప్పింది. వర్షపు చినుకులతో నిండిన పూలపై ఉదయారుణకమల కాంతి కిరణాలు ప్రసరించినట్లు, ఆమె పెదవుల నవ్వులు ప్రసరించాయి.

„ప్రభూ! ఇప్పటికైనా మీ హృదయం కరిగిందా? ప్రేమించిన నా ప్రియు రఘుకిరాని, కర్కశశిలాచ్ఛాదితం అయి ఉన్నదని నాకు తెలుసును ఆత్మేశ్వరా!" ఆమె మాటలు ఇంకను అస్పష్టమైనాయి. „ప్రభూ మీ కఠినహస్తాలు నా పూల పా—ను—పు!" అని ఆమె కన్నులుమూసుకొని మూర్ఛపోయింది.

అతని చేతులలో దివ్యవరంలా, అమృతకలశంలా, రూపంతాల్చినపరమ మోక్షంలా ఉన్న ఆ బాలిక నుదురు పెదవులతో స్పృశించి ఆ నరపతి కన్నులెత్తి „నేను కోరుకున్న సర్వదేవతలారా! నాకు మీచే ప్రసాదింపబడిన ఈ మహాయజ్ఞప్రసాదాన్ని మీరే తరలించుకుపోకుందురుగాక!

„ఓ విశ్వాన్ని నిండి ఉన్న ఇంద్రమిత్రాగ్నిరుద్రులారా! ఈ మీ దివ్య వరమైన అమృతరహస్యాన్ని ఈ మీ నూతనభక్తుడు అంచులుమాత్రమైనా సాన్నిధ్యం చేసుకోకుండా మీరు తరలించుకుపోకుందురుగాక!

„ఓ సర్వజగజ్జీవుల ప్రియబంధువైన శమనుడా మృకండసుతుని నువ్వు చేకొనిపోలేని యట్లు నాయీ ఆత్మశక్తిరూపాన్ని తరలించుకు పోకుందువుగాక!"

అతని ఆర్తనాదము గజేంద్రుని గాఢదీర్ఘాత్మికమైన మంత్రమైనది.

ఆ బాలిక అతని చేతులలో కదలినది. అతనిచే ఆ బాలిక సింహాసనం మీద పరుండపెట్టబడినదాయెను, ఓ నరపతి! నువ్వు లోకాలను హింసించినవాడవు. నేడు ఈమె సాన్నిధ్యంలో ప్రజాదాముడవై పోయినావు.

ఓ నరపతి! నువ్వు లోకసుఖాన్ని కర్తవ్యాన్ని నీ లోచనాల వంటి ఇంద్రనీలయుక్తమైన వజ్రముమేఘాలనుకరిగించునట్లు,నీతీక్ష్ణబాధచేత కరిగించి ప్రవాహాలు కట్టించినావు.

ఆ నరపతి మాతలా ఆమె స్తనవస్త్రము సవరించినవాడాయెను.

ఆ నరపతి దెబ్బతిన్న హరిణమూకను చూచిన బాలకంలా వణికిపోయినాడు.

వెంటనే అపరధన్వంతరివంటి మహాఋషి ఆ బాలికను సమీపించి గాయము పరిశీలించి, వ్రణయము తిప్పి బిగువగా జారిపోయిన ఆ మహా గాయాన్ని ఓషధులచే కట్టుకట్టినాడు.

౨

శిశిరతమస్సులు వీడి పరిమళపూరితమైన వసంతము వనవృక్ష శాఖాంతరాల మనోరమ్యముగా, కషాయకిసలయాలుగా ఉదయించింది.

ఉషస్సులోని మిష్టపవలి నూత్నసృష్టి జలజలలాడుతూ పొంగి వస్తున్నది.

ఆకాశాన తెల్లని రాయంచజంట. చిగురు గుబురులలో పికద్వయం నగస్సులో కమలంపై లేత సూర్యకిరణం.

ఆ నరపతి ఆ బాలిక మానసవ్యాపితం ముందు ఉదయపూజారి వసిష్టుడే.

వాన

౧

„ఎల్లి జగ్గాయిపేట యెన్నంగ నేను పోతే
యెగరేసి వలపులు జల్లే దూడమ్మా, దూడ, దూడా
సిగదీసి కొప్పుబెట్టే సిందూరం బొట్టుపెట్టే
నా అందం నవ్వేపోనూ దూడమ్మా, దూడ దూడా
రంగురంగూల దూడ రంకుమా ఎగిరే దూడ
కాళ్లగజ్జె దూడ గంతూ చంగూల దూడ
దూడమ్మా, దూడ దూడా, దూడమ్మా, దూడ దూడా!!

ఈ పాట వానచినుకుల శృతిలో కలిసిపోతోంది. చిన్న ఇల్లూ, చుట్టూ చిన్న ఆవరణ, ఆవరణ చుట్టూ తాటాకుల దడి, ఆ దొడ్లో ఉన్నవన్నీ పాదులు, పాదుల మధ్యను బంతి చెట్లు, చెట్లపై బంగారు పొద్దుపూలు, గుడిసె గుమ్మంలో, నీలాలు కూర్చుని ఉంది.

బొట్టు దిద్దుకోదు. బుక్కా రంగయ్యదగ్గర కొన్న కుంకుమబొట్టు మాత్రం సూర్యబింబంలా ఆమె నీలఫాలాన ఉదయాదుగా కిరణాలు వెద జల్లుతూ ఉంటుంది. విడవలైన ఆమె కన్నుల్లో నవ్వులేదు. కంటికి పెట్టిన కాటుక, కన్నీటితో కలిసి నున్ననైన నల్లనైన ఆమె చెక్కిటమీద మరిన్ని నలుపురంగులు రచించింది

ఆమె కూర్చున్న మూర్తిలోనే అతిదీనత్వం అలుముకొనిపోయింది. ఆమె గుండెలో బాధ, కడుపులో చెయ్యేసి కలిచేసినట్లాయి, నిదర్లో ఆమె

ఒళ్ళు నీరసిస్తోంది. బిగువై, సుందరమై, పూర్ణమైన నవయౌవనంలో తీరని ఆవేదన, సర్వమునూ కుషింప చేస్తున్నవి.

తీయని తన మధురకంఠం జీరపోవ ఆమె పాట సాగించింది.

అద్దరూపాయి పెట్టి అద్దాల రవిక కొంటే,
రవికన్నా చిరగలేదే దూసమ్మా, దూడ దూడా
కోటప్ప తిరణాల్లి కోరిన సవరం తెస్తే కొప్పున్న మాయలేదే
దూసమ్మా, దూడ దూడా!
మూడురూపాయలెట్టి ముత్యాలపాపిటబొట్టు
బొట్టున్నా చెరగలేదే దూసమ్మా, దూడా!

ఆమె జీవితమంతా నిండిపోయినవాడు ఉప్పరి నాగన్న. నాగన్న పొడుగాటి కోరతలపాగా అందగాడు, గిరజాలు, పెద్దముడిజుట్టు, కాయసల్ల రాతి బండల బలం తిరిగిన వయసుకాడు. వెండి బిళ్లల తాడు, బంగారు మురుగులు, బంగారు దండకడియం, ఎడమచెయ్యి పైభాగంలో మాయపచ్చ బిందువు కలాడు బంగారుపోగు. ఎర్రరాళ్ళ కమ్మంట్లు, శుభ్రమైన ముతక పంచ ఎగదోసి కట్టుకొన్న వనితనం.

ఈలా, తనకు మొదటిసారి ప్రత్యక్షమైన నాగన్న అద్భుతరూపం, నీలాల కళ్ళల్లో మెఱుపు మెరిసింది. ఆనాడు అతగాడు పాటపాడుతూ తన తండ్రిగారి పొలంలో తనకు తారసిల్లాడు.

"బెజవాడ చిన్నదానా, బాజాబందూలదానా,
బాజాబందూలమీద, మనసేలలేదే ఓ చిన్నదానా!

తన్నుచూచి అతడు ఆగాడు. పాట ఆపాడు. నీలాలగుండె కొట్టుకుంది. పైకుబికి, రానివ్వకూడని రహస్యభావాలు ఆమెలో ఎక్కడో పెద్ద ఏరులా, బరువులుదేరినవి. బిగువుగా తొడుగుకొన్న పీకరవికక్రింద స్నిగ్ధాలై పటుత్వలై బిగువైన ఆమె వక్షాలు, రవిక ఖైదును పగులగొట్టి బయటికి వచ్చినట్లయినవి,

కమ్మని రంగురంగు చేలున్న భూదేవికి వారు అనుగుబిడ్డలు। వారి పెద్దలు, ఆ కన్నతల్లిలోని పేర్మిను మూటగొన్న ఉద్భవులు. నల్లరేగడలు, ఎర్రచెక్కులు, నీలెరుపు ఒండ్రుబంగారాలు. తెల్లని గండ్ర ఇసుకలు, బంగారు సన్న ఇసుకలు, నిండిపోయిన ధూమ్రరంగు చవుటిపర్రలు, వారి గునపాలచే పారలచే మథింపబడ్డవి.

భూదేవిలోని రహస్యాలు, ఆమె కర్కశత్వం, ఆమెలోని కరుణ, వారికి తెలియునట్లు ఇంకొకరికి ఎట్లు అవగతమవుతుంది? ఆమెలోని రసజ్ఞత్వము వారు నాటులుకట్టి పైకి తెత్తురు. ఆమెలోని మహదైశ్వర్యము గనులు దింపి లోకానికి అర్పింతురు. ఆమె దివ్యప్రేమను కాలువలు త్రవ్వి దేశదేశాల ప్రవహింపజేతురు, గుళ్ళుగా, గోపురాలుగా, భూలక్ష్మికి నూతనాలంకారాలు వారు సమర్పింతురు.

భూసంతానమైన వారి ఒడలు సకల సుగంధాలు మాలయానిలునకు అర్పిస్తూ ఉండును. అందానికి మూలమైన విశ్వాంధకారనిధినుంచే వాళ్ళు సకల సౌందర్యాలను సేకరింతురు.

ఆ ఉత్పర్ణకులంలో వాళ్ళిద్దరూ ఉత్తుంగశిఖరాలు. ఆమె చూపులు: అతనిపై, అతని చూపులు ఆమెపై; చూపులలో చూపులు కలిసినవి అతడు మదించిన యౌవనసింహము ఆమె నూతన తారుణ్యశోభావతియైన ఆడసింహము: ఆమెను చూచి అతడు అనుకున్నాడు.

„చలకనైన చిలకవే దంచవారి చిలకవే"

అతనిని చూచి ఆమె అనుకున్నది.

„ఓహోరి! నా బావ, ఒయ్యారి నా బావ!
మబ్బుల్లోంచి దిగివస్తివా! మాయదారి నా బావ!
మబ్బుల్లోంచి, దిగివస్తివా!"

౨

ఒక పెద్దజట్టుకు నాయకుడై, అయిదెకరాల మాగాణికీ, ఆరెకరాల మెరకకు భూదారై, పాలుకు రెండువందలయాభై రూపాయల ఆదాయం రాగా, మెరక ఊళ్ళల్లో ఏ సామాన్యో పల్లపు ఊళ్ళల్లో ఏ చెరువో తవ్వు కంట్రాక్టు పుచ్చుకోనిగాని, ఏ రోడ్లు బాగుచెయ్యడమో, ఏ కొత్తరోడ్లు వెయ్యడమో బోడు కంట్రాక్టువద్ద ఇప్పిస్తానని ఒప్పుకోనిగాని, పాలుకు ఒక వందరూపాయలు పైగా సంపాదించే, హనుమన్న తనకు ఏకైకపుత్రిక యైన నీలాలుకు మంచి సంబంధం తీసుకు రావాలని ఊళ్ళూవాళ్ళూ గాలించి వెతికాడు. ఏమైనాసరే ఇంటికి వచ్చిన వరుణ్ణి తెచ్చుకోవాలని,——తన జిల్లా దాటి, వేరుజిల్లాకు వెళ్ళి, ఒక జట్టుకు నాయకుడై, నాలుగు ఎకరాల మాగాణిభూమిమీద పాలుకు నూటయాభై రూపాయల ఆదాయంగలవా డునూ, అందగాడున్నూ, తెలివైనవాడివల్ల సుమారు నూరురూపాయలు ఆదా యమూ తెచ్చుకునేవాడునూ అయిన నాగన్నను అల్లుడుగా ఎన్నుకున్నాడు హనుమన్న.

పెళ్ళై కొత్తగా అత్తవారింటికి వచ్చిన నాగి సంగతులన్నీ జ్ఞాప కానికి తెచ్చుకుంది నీలాలు——

„నాగన్న భార్యను చూచి ఉప్పొంగిపోయాడు. తన అందానికి తగిన అందాలుదనుకు, పొందిస్తూనాలూ ఉప్పొంగిపోతూ, పాటలు పాడు కొనేవాడు.

„చిన్నదాన, చిన్నదాన, వన్నెల వలపుదాన!
కన్నుల నలుపుదాన, పన్నుల తెలుపుదాన!
చిన్నారి సిగ్గుదాన, యన్నెల యెలుగుదాన,
తిన్నంగ తేలిపోదాం ఓ చిన్నదానా!

ఓ చిన్నదానా!

అని నీలాలుని తన సందిట్లో బిగించుకొని, వెన్నెల్లో, ఇంటిదగ్గిర నుంచి, ఉద్యాగేసుకు తీసుకుపొయ్యేవాడు.

“నీవు నాకూ జోడుఐతే మల్లెపూల తెప్పగట్టి తెప్పమీదా తేలి
పోదాం పదవే

చల్ చిన్నారిపడుచా తెప్పమీదా తేలిపోదాం పదవే!

సిగ్గుతో నీలాలు అప్పుడు నూగిమొలిచినపువ్వులు నవ్వుతున్నది. నాగన్న మెడచుట్టూ చేతులు గట్టిగా బిగించి. అతని వెడల్పయిన రొమ్ముల్లో తన మోమును గట్టిగా అదుముకొన్నది.

“ఏంటే ఆలోచిస్తున్నావు? ఈ కళంగా గడవ ఏసుకోని మనమిద్దరమే ఎల్లిపోతావుంటే నీ మొగంసూస్తా అంతా మరిచిపోయి, ఏళ్ళ ఏళ్లు గడిపేసుకోగల్ను”

“ఎంటే నాకు బఁగుంవత్తది బాబూ!

“మరి యాపంటే భయంలేదా?

“నువ్వంటే బయంలేదు”

అల్లాగా! సూత్తావు చు ఎవికలు ఇరగేట్టు నొక్కేత్తా. ఆ బుగ్గలు కొరకేసి తినేత్తా నేను పొలంవెళ్లి వొచ్చేటప్పటికి కూడొండక పోతే చెవి డాలెక్క లాగేత్తాను.

“నువ్వు పొలంవెళ్లి వొచ్చేటప్పటికి బొచ్చిచేయకూక వొండి సిద్ధంగా వుంటే సక్కం చేస్తవు?

ఏం సేస్తానా! కడుపునిండా చేదలకూరేసుకు తినేత్తాను. నిన్ను హాం అని మింగేత్తాను”

ఓ సబ్బా నాకు బయమేటి? నీ కడుపులోనే, నేను దాక్కుంటేను”

నా కడుపులోంచి గుండెల్లోకి పోతావేంటే నీవి ?
„అవును బావా ! నీ గుండెలూ నిండుతా, నీ నిలువెల్లా నిండిపోతా.
„కూరలోనే నుంటే, కూర మింగివేత్తే.
గుండెల్లో చేరుకొని, కువకువ తీత్తుంటాను,
నా బావా !
„గుండెలో దాగుంటే, కోటి రాజ్యాలేవి, ఆకాశమంతెదిగి,
అందాలు తవ్వ్యాలా, నా పిల్లా ! చందురుణ్ణి తెత్తా
నా పిల్లా !

3

అలాంటి తనదొర, తన రాజా, తన బావను, పెద్ద రయితు దూరన్నా యంగా, ఖైదులో ఏయించాడు, గదా ! దేవుడు సేదా ! అమ్మవోయ్ నానేగా ! ఆ ఆలోచనలకి అడ్డంవచ్చాడు ఉప్పరి సెలమయ్య ఆ రోజు పొలం అడ్డ్రి మించుకోడానికి, పెద్ద రైతు, వానలోనే పదిమంది సాలేళ్ళతో వస్తున్నాడని సెలమయ్య కబురు చెప్పినాడు. వాననీరు కారిపోతుండగా తుడుసు కొంటూ ఒగర్చుకొంటూ.

ఆ మాటలు వినడంతోటే నీలాలు అదవేటు కుక్కపిల్లాగా లేచింది

„పిరనోన్నగూడా ఆగాగా సెప్పరా !" అన్నది మూలనున్న దుడ్డుకఱ్ఱ పుచ్చుకొని బయలుదేరింది,

వానజడితో విచ్చ్యుమంతున్నా కంటినీరు మాయమైపోయింది. సివంగిలా ముందుకులాగి నడిచింది. పొలం గట్టుమీద నుంచుంది. ఇంతట్లో ఒక వైపునుంచి ఉప్పర్లు వచ్చారు. మరోవైపు నుంచి, పెదరైతూ అతని పాలేర్లూ వచ్చారు. నీలాలు కళ్ళల్లో 'ఎరుపులూ, పెద్దరైతు గుండెల్లో చీకటి పొగలూ కమ్మాయి.

„నా పొలంలో ఏ యెదవ అనుగడతాడో అణ్ణి నరికేసి అక్కడే పాతేత్తాను, అంది నీలాలు.

పెద్దరైతు మాటలు రెండూ కోపంతో వణికిపోయాయి. „జాత లంజకి ఎంతపొగరూ ? దీని మెంకుణ్ణి పొగరణచినట్లు దీన్ని అణచాలి. ఈయేళకి ఊరుకొంటున్నాను. రేపొద్దున్న అడ్డంవచ్చావా, పదిమందిలో నీ సీర వొలిచి వోతలేయిస్తాను అని అరుపు అరిచాడు.

„నీర చప్పుడాయిరా! ద్రౌపదమ్మగారి సీర వొలిచిన యెదవ రక్తం, ఆమె భర్త భీముడు తాగాడు గాని, నీరక్తం నేను పుడిసిళ్ళ తాగనటా? అంది నీలాలు. నీలాల్ని కన్నెత్తి సూడలేకపోయాడు పెద్దరైతు.

పొలంగట్టున వున్న ఉప్పరివాళ్ళ ఇంటిలో ఉప్పర్లందరూ, ఆ రాతిరంతా కూచుని కునికిపాట్లు పడుతూవున్నారు

జడివాన కురుస్తూనే వుంది.

„నింగీ నేలా ఒకటయ్యాయి
మునిగినాయి, లోకాలన్నీ,
పెద్దరైతుకు బుద్ధే లేదురా.
ఓరన్నా తమ్ముడ నిద్దరపోరా ఆడీగుండెల్లో
నల్లనేలే పరిమళించే
మల్లెపూలూ మొగలీ పూలన్నా !
మొగలి రేకే భూదేవి బాకేరా !
ఓరన్న తమ్ముడ !
మొగలిలోన నాగన్న ఆడేరా !"

వాన పన్నీరుపూచే వానన. నల్లరేగడ పారిజాత పూలవానన; గరప నేల మందిగంధం పరిమళం; ఎఱ్ఱచెక్క నేల అగరువాసనా, ఇసుక నేల పెద్ద జాజి పూల సుగంధం, రాతి నేల లవంగంవాసనా, పత్తి నేల సమూద్రం వాసనా, సున్నంనేల దాల్చినచెట్టు-పూవు వాసనా వేస్తాయి.

ఈ నేలలలో వానలు కురిసినప్పుడు కొంచెం మాదిగంధం కలిపిన ఆయా వాసనలు వస్తాయి. వ్యవసాయంచేసిన భూమి దున్నినప్పుడు. తుంగముస్తల వాసన గుప్పుమంటుంది.

ఈ నేలను తవ్వే ఉప్పర్లకు ఈ వాసనలంటే ఎంతో ఇష్టం.

కాలువలు తవ్వి నీరు ప్రవహింపజేసేటప్పుడు వచ్చే సువాసన పూలచెట్లపై తోటమాలి నీళ్ళు పోసేటప్పుడు వచ్చేవాసన వస్తుంది.

ఈ పరిమళాలన్నీ ఉప్పర్ల జీవితాలలో నిండివుంటాయి నీలాలుకీను గంధాలు లేవు. మిరపతోటలో వసంతకాలపు జడివానవలె నిండిపోయింది. ఉదయం కాకుండా, పొలంలో నాగళ్ళు దింపారు. ఉప్పర్ల గున్నలు కట్టి పొలం దున్నేశారు. వాన వారి చుట్టం మబ్బులూ వారిచుట్టాలే కదా పొలమూ, వారూ ఒకటే, ఎవరయ్యా నీలాలు పొలంలో అడుగుపెట్టేది?

౪

పెద్దరైతువల్ల బాధలుపడ్డ ఒకడు నాగన్నను ఖైదుపెట్టిన, పబ్లికులు తాలూకా గ్రామం ఆ రాత్రి రాత్రిపోయి, నాగన్న పేరున పెద్దవకీలు ప్రఖ్యాతవంతుడు అయిన వీరాస్వామినాయుడుగారిని కుదిర్చి, ఆయన సలహాపైన ఆయన దగ్గరకు పోలీసు సబ్ఇన్స్పెక్టరుగారిని వానలోనే జట్కాబండిమీద లాక్కొనివచ్చాడు. వీరాస్వామినాయుడుగారు కథంతా విన్నారు ఆయన హృదయం కరిగింది. నాగన్నపొలందగ్గర అల్లరి జరగకుండా, చూడవయ్యా అని సబ్ఇన్స్పెక్టర్ని నాయుడుగారు ఠంకించారు.

నాగన్న వాళ్ళ ఉప్పర్లపల్లె, ఒక పెద్దగ్రామానికి పేటాకు, ఆ గ్రామంలో పెద్దరైతుకు నూరెకరాల ఒక ఖండము ఆనాటి నాడన్న మూడెకరాల పంపూ ఉంది, పెద్దరైతుకు ఆ చుట్టుపక్కల గ్రామాలల్లో అయిదారు వందల ఎకరాల భూములున్నవి. కలక్టర్లే పెద్దరైతు గాదికింద బంగారం తినే మూషికాలు.

నాగన్న పొలం, కాలవగట్టు పొడుగునా ఉంది. ఆ పొలం పెద రైతు నూరెకరాల కంపుకూ, కాలవకూ అడ్డుగా ఉంది. తలుచుకుంటే నాగన్న మూడెకరాలలో ఆకుమళ్ళు మిలమిలలాడిపోతూ పొట్టకు వస్తాయి. కాలవ వదిలితే అయిదు నిమిషాలలో పొలం తడిసిపోతుంది.

పెద్దరైతు ఈమూడు ఎకరాలు అమ్మమని కోరాడు. నాగన్న రక్తపుబొట్లు ధారపోసి కొన్న పొలం ఎల్లా అమ్ముతాడు.

అమ్మను బాబయ్యగారూ అని మనవిచేశాడు.

ఎంతమందిచేతనో చెప్పించాడు. పెద్దరైతు. నాగన్న అందరిదగ్గరా „స్వామీ! నా ప్రాణాలు భూమిలో ఉన్నా" యన్నాడు.

పెద్దరైతుకు పంతం వచ్చింది. బెదిరించాడు. రెండు రెట్లు ఖరీదిస్తా నన్నాడు. బదులాయిస్తు మంచిభూమి యిస్తానన్నాడు. నాగన్న „నేనేమి బాబూ! భూమి నా పెద్దదారితా నిన్నదే నీలాలని తలపించాడు.

„సరే బిడ్డాకొడకా! నీభూమి దక్కదు, నీలాలు నీకుదక్కదురా!" అన్నాడు

నాగన్న కోపంతో వణికాడు, తలవాల్చుకొని తనగూడెం పోయి, నీలాలను, తన హృదయానికి అదుముకొని, కంట నీరెట్టాడు.

„ఏటి బావా! అది, ఏంది పెత్తేరీలాగ భూదేవి గజగజలాడింది కాబోలు! ఆ మర్నాడు పెద్దవాన ప్రారంభించింది. వానతోవచ్చి నాగన్నను అరెస్టుచేసి తీసుకుపోయి తాలూకాగారియంలో ఖైదుచేశారు పోలీసువారు. దొంగతనం నేరం, మేజస్ట్రేటుదగ్గర కేసు.

౩

ఉరుములూ మెరుపులు; వాన దబ్బాటుతనం వదిలి తుంపరగా మారింది. పడమటి దిక్కున తెరిపి కనబడింది.

పుట్టింటికి పోకుండా ఉన్నా నీలాలు భర్తకోసం అతని యింట్లోనే ఉంది. నీలాలింటికి ఉత్తరం పెద్దపెళ్ళాం వచ్చి, నీలాలుకు ఆనరాగా ఉంది.

తలివరకు నీలాలుకే భూమి కాలు కిచ్చి చక్కాపోయాడు. నీలాలు మున్నాడు సాయంకాలం వాన తెరిపి చూచి, పొలం, మడుగాకు ఊడ్పిస్తే బాగుంటుందని అనుకొంది.

"ఏరాడ వున్నావు నా బావా!
ఏమి చేస్తున్నావు నా బావా?"

అని అనుకుంది నీలాలు. చలమయ్య అన్న పీచకగోరం దగ్గరకు పంపినాడు కదా! ఇంకా అన్న తనబావ ఊసెట్టుకొని రాలేదు" అని తనలో మాట్లాడుకుంది.

వెంటనే వెనకాలే వచ్చి ఎవరో కళ్ళుమూశారు. ఊరది; ఎత్తివేళ్ళా కోళ్ళాలు, ఒదిలేయి కళ్ళు మూస్తావేం? ఓ రెండురా! కుం! చంపేస్తాను. చేతులు తీయావేరా? అని యెక్కడాలేని బలంతో చేతులు లాగిపారేసి, వెక్కిలా తిరిగింది నీలాలు.

ఎదుట నాగన్న నవ్వుతో "ఎంత బలం ఉందే నీకు పిల్లా! నా యేళ్ళు రగతం వస్తున్నాయి చూసేకి" అన్నాడు.

"నా బావే!" అని ఒక్కసారంతున అతనిమీద వాలిపోయిందినీలాలు.

"పీడరయ్యగోరు వేలిమీద ఇదకల చేయించాడు, అర్ని నాకెవ్వ కట్టించావంటగా? నీ మెడలో బంగారుగుళ్ళ పేరు తొడిగినుట్టుయెట్టావంట. నువ్వు మాలచ్చివే పిల్లా! అని నాగన్న పలుకుతూ, నీలాల్ని గుండెకద మేశాడు.

వాన తగ్గింది, సాయంకాలం రెండవ, బంగారురంగులు చల్లిందా కౌగిలింతలో ఉన్న దంపతులమీద.

"ఇద్దారి మనసూ ఏకమైపోతే,
పొద్దున్న చూసేదు మాదెట్టుపూలు,
ఇద్దారి బతుకులు ఏకమైపోతే
సందేల భాగ్యాను సెంగుకిచ్చి ఇమ్ము,"

భూమి ముసిముసినవ్వులు నవ్వుకొంది.

నాగరాజు

౧

అనగా అనగా ఆంధ్రదేశంలో, పినాకినీ తీరాన్న, సింహపురి పెను మాళ్ళ దేవాలయ మండపంలో ప్రతి సాయంత్రం, చిలుముబ్బులన్నీ కరిగిపోయే, దివ్యవీణాగానం వినిపించేది. దేశదేశాల్నుంచి ఆ అమృత స్వరాలు వినేటందుకు వృద్ధులు, యువకులు, నవతుషార పరిమళ గాత్రులు, అంతా వచ్చి, పులకరాలతో, తన్మయత్వం పొందేవారు. మండపంలోనూ మెట్లమీదనూ రంగురంగుల వస్త్రాలతో బొమ్మల్లో విరగబడే, సముద్రపు కెరటాల్లా చిత్రమై పోయేవారు. కొన్ని నయనాలు, నిమీలితమూర్తై పాద్యమి నాటి చంద్రవంకలా మెరిసేవి. విస్ఫారిత నయనాలు కొన్ని చైతన్యం వదలి బంగారుకిరణాలనీటిలో మెలిది విహరించే చేపలరీతిగా, తళుకులాడేవి.

ఆ మండపంమీద సౌందర్యం మూర్తిపోసిన ఓ యౌవనుడు, దంతం, మంచిగంధం తీగెలు పోగిన వీణ మేళవించి, గౌరీశంకర శృంగాన్నై, మంచు మరిగే విమలగాంధర్వం, జగన్మోహనం చేసినాడు. బంగారం ఒలికే ఒళ్ళు, తెలుగు పల్లవుల కొంగీపుగం — ఏనుగుల కుంభస్థలాల్లాంటి భుజాలు, పర్వత సానువులంటి వెడదరొమ్ము, నల్లటి ఉంగరాల జుట్టు, చిలుకముక్కు, విశాలమైన ఫాలం, ఆ పద్మమపాటగాడు, వీణ వయ్యారంగా, వల్లెవాటు వేసుకొని చిక్కుడుకాయల్లాంటి వేళ్ళతో తీగెలు సవరించి మెట్లునొక్కుతూ వీణ పాడుతూంటే, పేరుపొందిన గాయకులు, వైణికులు వినటానికి వచ్చి, దినం దినం ఆ పట్టణంలోనే నిల్చిపోయేవారు.

సహజ సంగీత రసోద్రేకం కల యువజనులు, అతని పాటలు విని, ఆయన్ని గురువుగా యెంచుకొని, ఆ మోస్తరుగా వీణెలు మేళవించి, ఇళ్ళ దగ్గర సంగీతం నేర్చుకుంటూ ఉండేవారు.

అక్కడికి ఒక పరాయిదేశం మనిషి వచ్చి భయంకరంగా అరిచే కెంపుకళ్ళతో, ఊగిపోతూ పాట వినేవాడు. అతని అనుచద్వాని తీరున పంచెకూడా ఆ సంగీతం వినేటట్లే కనబడేది.

౨

ఒక సంధ్యాకాలంలో—ఆ వీణాధరుడు, హాయినుడు కొత్తపాట ఒకటి మోహనమైన గాత్రం కలిపి తీగెలపై మోగించినాడు. సభ్యులందరూ పరవశులై పోయినారు.

చిరునవ్వులో ఆ పాటకాడు అందరినీ చూచి, పరాయిదేశం మనిషిపై చూపు నిలిపి, ఓ నాగరాజా! నే పాడే ఈ నూత్న ఫణితులలో అద్భుత ఏమాత్రం కలిగినా, ఈ నా కుడిచెయ్యిపై కాటేసి. నన్నాదరించ వలసింది అని అడిగినాడు. గుండెలు పగిలే, హామునవ్వులో ఆ పరాయిదేశం మనిషి లేదన్నట్లు తలతిప్పాడు. ఒక్క నిమేషం నిర్మల నీలాకాశంపై పు చూపులు పోనిచ్చి కన్నులరమూతలువడగా, స్ఫటికంలాంటి, చెక్క వీణాదండాని కానించి, ఒక్క విచిత్రరాగం ఆలాపం చేశాడా బాలమూర్తి. కొండవాలాల్లో పరుగులెత్తే వాగుల నీటలు నిశ్శబ్దం[illegible] బయలు[illegible] ఉదయం మంచు గుళికలు చెట్ల లేతచిగురు ఆకులనుండి క్రింద సెలయేటి నీటిలో తాళంరీతిపడి మారుమోగాయి. వృక్షముల గానమైనది, [illegible] రాగాలలో లీనమై పోయి, తిరిగి సాగి, చలనమై తలపులు కలయమైనది. గంభీరసముద్రవీచికల హోరైంది. కథల పాడింది ఒక్కుమ్మడై ఘనరాగమై పోయింది. సర్వమహామండలాలు ఊగించి, ఒక్కమారాగి, [illegible]తారాలోకపై మాయమైంది ఆ పాట.

3

ఈ గానాల నడిలో తన్మయుడైపోయి, ఆ పరాయిదేశం మనిషి కన్నుల్తో, చెవిగా విన్నాడు. ఇటు నటు తొందవించిపోయాడు.

ఆ సమయంలో, అతని శిరస్సు వెనక మూడు సర్పశిరస్సులు బయలుదేరాయి. ఆ తలల్లో మణికిరీటాలు పొడసూపినై.

ఆ జనసమూహంలోంచి ఆజానుబాహుడైన ఒకవృద్ధతపసి లేచాడు. అతని జడలు పాలసముద్రం పరివాహాలైనై. అతని పొడుగాటిగడ్డం వెన్నెల్లో పరిస్నానం చేసే తెల్లనిమబ్బయింది, పరాక్రమం తెలిపే తీక్ష్ణదృష్టితో ఆ పడుచుపాటకుని చూచి అబ్బాయీ! కొన్ని మహాసూత్రాల కిరీతము నీపాటలో ఆదమర్పితిదోషముందా? మహాదానంగానికి లోపం ఉందా? అని కళాపరిపూర్తిదోషశిక్షా రూపమూర్తియైన ఈ పాములరాజు వదిగావు అని ఆ పరాయిదేశం మనిషిని చూచి, "ఓ నగరాజా! ఈ గానగర్వి సంగీతంలో అతులిత దివ్యానందం ఏ పక్కనుంచి వస్తుంది. పూర్వసంప్రదాయాలన్నీ త్యజించి, హీనమైన మార్గపక్కగా సృజించాడు. గాంధర్వప్రతిద్రోహుడైన ఇతనికి మరణమే శిక్ష" అని పలుకొన్నాడు.

ఆ మాటల కంఠా హాహాకారం చేశారు. ఆ పరాయిదేశంమనిషి వణికిపోయాడు. దీనంగా అతనికేసి చూశాడు. తలవాల్చి ఒక నిమేషం ఆలోచించాడు. ఋష్యుమని నిట్టూర్పువిడిచాడు. ఇంతలో ఆ పరాయిదేశంమనిషి కొంచ్యు మూర్ఛ అయ్యాడు. చూస్తుండగా, అతడు కరిగిపోయాడు. దేహమంతా, తళుకుతళుకుల పొడలున్న సర్పదేహమయింది. మనిషితల మాయమయింది:

ఎఱ్ఱజీరల నాలుకల ఆడిస్తూ మూడుఫణాలు ఛత్రాలయ్యేటట్లు ఆడిపోయినవి

౪

తేజస్సు నిండిన మోములో చిరునవ్వులు తాండవించగా, ఆ బాలకుడు కాటుకై సూర్యకిరణంలాంటి తన చేయి ముందుకు చాపాడు. ఆగా ధగావుల పానుపై దేహం, ఆకుచుట్టలు చుట్టుకొంటూండగా, బుస్సుమని, ఆ నాగరాజు పడగలు వెనకకు పోనిచ్చి, మెరుపులా కాటు వేయబోయే చిటికలో లోకాలు కదిపే తీగ పాటలస్వనంలో "ఆగు" అని మాటలు వినబడ్డాయి. ఆ మండపంమీద ఒక స్తంభాన్ని ఆనుకొని దినదినమూ పాట వినడానికి వచ్చే ఒక బాలిక దివ్యసౌందర్యగాత్రి, పద్మంలాంటి చేయి చాపి, నాగరాజును అగుమని సన్న చేసింది. శ్రుతులన్నీ మూసిపోయే మాధుర్యంతో ఆకనగిని చూచి, ఓ పూర్వసంప్రదాయమా, ఈ కుమారుని నూతన సంప్రదాయమును నీ పూర్వసంప్రదాయమున కవస్థితి తీసికొనిరాలేదు. ఈతని క్రొత్త పోకడలు, అద్భుతానందం ఇస్తున్నవి. నీ పూర్వసంప్రదాయమంతా అనేక యుగాలలో, అనేక కళామూర్తుల క్రొత్త ఫక్కీలతో నిండివున్నదే. వెనుకటిమార్గముల కేమాత్రమూ అపశ్రుతిరాని క్రొత్తదారులు ఉత్కృష్టమైనవి. అనేక సంప్రదాయకర్తలవలె ఈ నూతన సంప్రదాయాని కీతడు మూలపురుషుడు. కళాధిదేవికి ఆనందాత్మయైన నా కీతడీ నూతనకుసుమం అర్పించాడు. అది ప్రేమతో అంగీకరిస్తున్నాను అని ఆమె వీణాపల్లవపాణియై వెలుగుల అంతర్హిత అయిపోయింది.

"ఓ కళాకుమారా! నువ్వు ధన్యమూర్తివి. నీ పాటలు లోకంలో వెదజల్లు. నీ దివ్యగీతికానాదం దిగంతాలు దాటేవరకు లోకాల్లో పాడబడనియ్ అనంతసత్వాల అవతరించనియ్ అని అరచి ఎక్కడికో పోయాడు ఆ పరాయిదేశం మనిషి, ఇంతలో మాయమైపోయాడు.

గుడ్డిపిల్ల

౧

గాడేపల్లిగూడెం స్టేషనులో ఎక్కింది. ఆ బాలిక, బెజవాడ నుండీ, కూడా ఒక చిన్న పిల్లవాడు, ఆ బాలిక చెయ్యిపట్టుకొని దారిచూపుతూ వున్నాడు. చినిగిపోయిన గుడ్డల్లో మబ్బుల్లో చంద్రుడిలావుంది. ఆమె, ఆమె అందం ఆమెకే తెలీదు.

„నిజవేదల్లా మృదూదరణా కరుణా విరాగా గూఢార్థరాణా" అని కల్లని ప్రారంభించింది. ఒక్కసారిగా పెట్టె నిశ్శబ్దత ఆవరించింది. విరిసిన వసంతోదయంలో మల్లికా పుష్పసుగంధంలా, ఆ కిన్నెర స్వరం మహావేగంతో పరుగెత్తుతున్న రైలుపోరు శృతికాగా, ఆ పెట్టె అంతా ప్రవహించింది.

„జనవీథుదానా అద్భుత దండాకాంతనికి" అంటూ హృదయాలు కరిగిపోయినవి కొండచిలువ పెనవేసుకొన్న జీవకళ్ళా. చైతన్య రహితులై వింటున్నారు యావన్మందీన్నీ.

„మాని వేషధారనై చదియేసంబాటిని" ఎవరిభావన గాంభీర్యం ఎంత వుందో అగోచరు. పవిత్రమై నిర్మలమై కాంతి దాటింది.

ఆమె కళ్ళు కనరాకగా విరిసిపోయి, నీలాలవేసుల్లా చెరి వుంది. కళ్లు మాంసముద్దల్లా వున్నవి కాని సంఘా సంపారహితాల్లై ఎండిపోయిన చెరువుల్లా వున్నాయి, తీర్చిదిద్దిన కనుబొమ్మలు, సన్నమైన ముక్కు, చిన్న నోరు, పలికే పెదవులు, ఆమె మొహాన సుందరశ్రీ సాక్షాత్కరింప చేస్తున్నవి.

ఆమె పాట ఒక సేలయేరులా మర్మరించింది. రాళ్లగుట్టల్లో జలజల లాడింది. సుడి గుండాలు చుట్టింది చెట్లనీడ సమతలంలో పోయింది, ఆగింది ఒక బండరాయి కింద మాయమై అవతల తిరిగి ప్రత్యక్షమైంది.

ఆ గానం శ్రావణ మాసపు పచ్చికలా, అల్లుకు పోయింది. శరదృతు పుష్పాలై వికసించింది. నవ వసంత మల్లె తీవలా పర్వమైపోయింది.

౨

అప్పుడే ఒక స్టేషనులో ఎక్కాడొక బ్రాహ్మణోత్తముడు. వచ్చీ రాగానే ఆ పాటకు అడ్డంవస్తో ఒక హాస్యవచనం అన్నాడు. ఆత్మానందం మానసగోచరం కాబట్టి లోతుల్లో మునిగిన వాళ్ళల్లా, మనుష్యులు ఆ ఆనందం అట్టేసేపు భరించలేరు. ఈ హాస్య వచనం ఒక్కసారిగా ఆ పెట్టెలో వున్న మానవలోకానికి నిట్టూర్పు యిచ్చింది. తెప్పరిల్ల జేసింది. ఆ బాలిక పాట మానివేసింది.

కొత్తగా వచ్చిన హాస్యగాడు జబ్బు-హాస్యంతో ప్రారంభించాడు. తనకు తగని జబ్బున్నాడు. అది తిండిజబ్బు భోజనానికి వెడితే వొంగి పెళ్ళి వారికి చేసిన పాకపాకాలన్నీ తన విస్తట్లోనే మాయమౌతో వుండే వింత వైద్యుడిది. "మహా రోగం" అన్నాట్ట. దానికి ఉపయోగిస్తున్న మినపమున్ని తాటికాయలంత మాత్రలు చేసి ఒక్క శేరు తేనెపానం అనుపానంగా, ఒక డజను సేవించమన్నాట్ట వైద్యుడి హాస్యంతో. కోమటి హాస్యం బాపనహాస్యం గొల్లహాస్యం బుడబుక్కల హాస్యం, ముక్కుకూతలు, నక్క అరుపులు, కుప్పే కాదు ఆ రైలు పెట్టెలో హాస్యాలు విరగబడి వచ్చాయి. పక్కన బడి అందరి నీళ్లుకార్తైనా డొక్కలు నొక్కుకున్నారు, ఒకళ్ల మీద ఒకళ్ళు పడ్డారు. ఎంత హాస్యానికైనా చిరునవ్వులు మాత్రం విరజల్లుతుంది హిందూ స్త్రీ జనం. అక్కడ ఆడవాళ్ళు ఒళ్ళు మరచి నవ్వు పొంగుల్లో తూగి పోయారు.

అక్కడినుంచి డబ్బు వసూలుచేయడం ప్రారంభించాడు. కొన్ని అణా కానులు, అర్ధణాలు, రెండణాల కానులు గలగల ఆతని పాత్రలోకి వచ్చిపడుతూ అక్కడే మాయమయ్యాయి. అతగాడు కొంచెం గుంటనక్క ఛాన్సుదొరుకుడిలా ఇంద్రజాలం కూడా ఎరుగున్నవానిలా కనబడ్డాడు. ఒక దమ్మిడీకాసులనాగా పోగుపడింది గాబోలు అంతా "హుళక్కి" అని తెల్లబోయి చూస్తూవున్న ఒక కుర్రవాడిలాగు లోంచి గలగల రాలించాడు. పిల్లలంతానూ, "అమ్మదొంగా" అన్నాడు పెట్టె అంతా ఘొల్లుమని నవ్వింది.

"మీరు చల్లగా వుండాలి, క్షేమంగా వుండాలి. మీ ధాన్యాలు నాగాది నిండాలి. మీ నవ్వులోంచి ధనవర్షం కురియాలి. జయా! విజయీభవ దిగ్విజయీభవ!! మీరెప్పుడూ రైలు ప్రయాణం చేస్తూ వుండాలి. బాబూ! సెలవండి అని తర్వాతి స్టేషనులో దిగిపోయాడు. వేరే పెట్టె ఎక్కాడు కాబోలు.

3

ఇంతసేపూ ఆ గుడ్డిపిల్ల నిర్ఘాంతపోయి వింటున్నది. అప్పుడప్పుడు కేళాకోళం మాటలకి చిరునవ్వు నవ్వుతోంది. కూడా వున్న ఆ పిల్లవాడు వెకిలి నవ్వుతూ వున్నాడు—పాత్యం పాడుగుడా.

ఆ బాలిక, గొంతుకు సవరించుకుంది.

"ఎంతని వేడితే, ఎక్కడవుందువో

కంటు జనకరామా!!"

అని హాయిమనే కృతి ఒక్కటి ఆలాపన చేసింది.

ఆ పాసిగాడి మాటలకే వక్క ఆయనికి ఖాతరు చేస్తూ విరగబడి నవ్వుకుంటూ వున్న ఒక ముసలి కమ్మాయన "వుండు పిల్లా! వుండు" అన్నాడు.

ఆ బాలిక అల్లాగే నిల్చుండిపోయింది. ఆ పసిపాప దబ్బున అను కోవడానికి ..., నా, మూట్టుకుంటావు; చిల్లికి అయిపోయిందిరా! అని పరసగా అంటూనే వున్నారు.

ఆ బాలిక అల్లాగే చైతన్య రహితంగా నిల్చునేవుంది. రయిలు కదిలి పోతూనే వుంది.

అను కొన్ని వరూలయ్యాయి. ఆ అంధబాలిక జ్ఞానశూన్యాలైన కళ్ళల్లో నీటిబొట్లు తిరుగుతునే వున్నవి. అమె నిర్మల హృదయం మాటరానే ఏడుపులో నుంచి తిరిగింది. పిల్లవాడు వచ్చి ఆ అణాన్నర ఆ బాలిక చేతుల్లో పెట్టాడు. అమె మొహం వంక తేరిపార చూశాడు. అమె చెయ్యి పట్టుకొన్నాడు. వాడి లేతమనస్సు చిన్నపుచ్చమంది. వాళ్ళ ఇద్దరకూ ఒకళ్ళ హృదయం ఒకళ్ళకి విస్పష్టమే. ఇద్దరు ఒక తలంపులూల యిరికి కూలబడ్డారు. ఒదిగిపోయారు. చూపులేని ఆ బాలిక కళ్ళు, చూపు పుట్టిన ఆ పిల్లవాడి హృదయం ఒకటికొకటి ఆలింగనం చేసుకొన్నవి. ఆ బాలకుడు కంటినీరు ఆ బాలిక చేతులు అద్దుకుని అపుకోపోయాడు.

౪

ఆ బాలిక పాట ప్రారంభించిన క్షణమే ఒకవ్యక్తి ఆ రైలు పెట్టె ఎక్కాడు అతడూ రైలు బిచ్చగాడే. ఒక చెయ్యి లేదు

మూర్ఖ వేళ్లుంటాయి చింకిగుడ్డా, చిరిగి గోయిన చొక్కాలో ఒక పిల్లంగోవి ఎడంచేత్తో పట్టుని రైలు ఎక్కాడు అప్పుడే ఆ బాలిక తన దివ్యగానం ఆలాపన చేసింది. అతనికి జరిగిన కథంతా చూస్తునే వున్నాడు.

ప్రపంచం అంటే కోదండంగలవాడు షి వెనక రైల్వేపోర్టరుగావుండి రైలుక్రింద పడిపోయి చేయి పోగొట్టుకున్నాడా బిచ్చగాడు. నా అనేవాడు

లేకుండా వుండేవాడు, జేబులోవచ్చిన బొలుగుగాళ్లు మిగుల్చేసేటూ గుడ్డివెన్నెలవాడితో అర్ధశేరు దొంగతనం చేసిన వస్తువులు అమ్మగావచ్చిన డబ్బూ. రైలులోంచి దిగిన ధర్మదాతల సాయం మూలంవల్ల వచ్చిన కూలీ, టిక్కెట్టు లేని రైళ్లలో ప్రయాణాలు చెయ్యడంతో, గాడ్డి పెట్టెల్లో దగ్గరగుంటనే సంపాదించినది అంతా ఖర్చయ్యేది. అంతా కలిపి నాలుగు యాత్రల మూట కట్టాడు. ఎంతకీ చెయ్యిపోయినందుకు, రాజమండ్రి రైల్వే ఆస్పత్రిలో మూడునెలలు వున్నాడు. అప్పుడు తాను ఇంటిలో దాచుకున్న డబ్బు ఎవ్వరో పట్టుకుపోయారు. ఉద్యోగం పోయింది. పెండ్లి లేదు. దాంతో అతనికి మతిపోయింది. దిక్కులేని వాడికి దేవుడు దిక్కు. దిక్కు గాళ్లకు కొందరు గురువులు వుంటారు. అతను ఓ గురువుగారి పిల్లలగ్రూపు మంచిగాగా వుండడం, అందుమీద వేదాంతం పాటలు, భక్తిపాటలు పాడడం నేర్చుకున్నాడు; రైలు బిచ్చం సాగించాడు.

రైలుగా గోవిందం చేసినా! ఆ వచ్చే డబ్బు కాఫీహోటళ్లలో తినడం, కల్లుపాకల దగ్గర కొద్దిగల్లాసులు పోసి, అనకళపునారవు, గళగాని పాంగా సేవించి పిడుగా నిద్రపోయి, మహాయోగంతో వైరాగ్యం సంపాదించి, అనుకొంటూనా,

అలాంటివాడు ఆ గుడ్డిపిల్ల పాడుతున్నాను అని ఏమి అరు మాసన్ను గాలిలో వూగిపోయిన కోపాలు చేసిన మొండి కెల్లగించినల్లు చిరుగు దాల్చింది. ఏ ఆవేశమో అతనికి తెలియకుండా అతనికి కర్తవ్యం తోచినట్లైంది.

మనుష్యుల దండలక్ష్యంగా, కలెక్ట్రుగారు చూస్తే అతనికి అపచారం చేసింది? ఏవ్వరూ లేకుండా చేద్దామంటా, ఆ గుడ్డిపిల్లను నిరసించగానే, అతను వాళ్లు పెంచిన కొడుకు అయిపోయినాడు, తాను పొదుపుచేసుకున్న అరణాల డబ్బులూ ఆ అమ్మాయి చేతిలో పోసి, రైలు

ఆనగానే దిగి వచ్చి_పోయాడు. ఆ అమ్మాయికి ఇంతడబ్బు ఎవరిచ్చారో తెలవలేదు. "దేవుడులాంటి దయగల వర్తకుడు ఎవరిచ్చారో" అనుకున్నారు.

౫

ఆగుడ్డిపిల్లకు జ్ఞానం వచ్చినప్పటినుంచీ ఇల్లా ముష్టిఎత్తుకుంటూ రైలువర్తకగ్రామంలో ఒక పాడు కుటీరంలోవుండు, నాంచి అంతఃకరణగల ఒక రైతు ఇంటిలో ఒక కంచము పెట్టి వుండేది. ఆ పల్లెలో ఒక పెద్దపూజారి తనపిల్లకు సంగీతం చెప్తూవుంటే వీధి వాకిట్లో కూర్చుని ఆ గీతం చెవులార వినేది. ఇల్లా ఏకలవ్యుడులా అద్భుతమైన గాన విద్య సంపాదించుకుంది. ముష్టిబాగా వచ్చేది ఆ డబ్బు ,, మహాయిల్లాలైన రైతుభార్యకు దాచ యిచ్చేది.

పెద్దదవుతూ వున్నకొద్దీ ఏదో భయం. సిగ్గు కలుగుతూ వుండేది. ముష్టికి తిన్నగా వెళ్ళక ఇదివరకు పోగుచేసుకున్నడబ్బులు ఖర్చు చేసుకుని గంజి కాచుకుంటూ వుండేది. తల్లి ఎవరో తండ్రి ఎవరో, ఎల్లా ఆరైతు ఇంట్లో చేరిందో ఆ పిల్లకు ఏమీ తెలియదు.

ఒకనాడు జాన చేతోటిలో ముష్టికిపోయి మధ్యాహ్నం కాల్వగట్టున వంట చేసుకుంటూ వుండగా, ఒక పసిపిల్లవాడు మూడేళ్ళవాడు ఆ అమ్మాయి దగ్గరకు వచ్చాడు. ఎక్కణ్ణుంచి వచ్చాడో! ఆ గుడ్డిపిల్ల అతనిని దగ్గరికి తీసుకొంది. అప్పటినుంచి వాళ్ళిద్దరూ, ఒక తల్లి కడుపున బిడ్డలా అయ్యారు. అతడు దారి చూపించడం, ఆమె పాట పాడడం అల్లా నాలుగేళ్ళు గడిచినై,

౬

ఆరోజు సాయంకాలం కాల్వగట్టున వంటచేసుకుంటూవుంది, పిల్లవాడు చితుకులు ఏరితెచ్చి యిస్తున్నాడు. ఆ సమయంలో ఆ సంధ్యారాగ కాంతుల్లో ఒక పురుషుడు ఆ చెట్టుకిందికి వచ్చాడు. అతని మొహం

చిరునవ్వులు నవ్వుతూవుంది. కళ్ళులేని ఆ కబోది చెవులు, శరీరం యావత్తూ అతి సున్నితమైన గ్రాహకశక్తి సంపాదించుకున్నాయి. ఆ కొత్త మనిషి రాక కనిపెట్టింది.

"ఒరే ఎవరురా! ఆ వచ్చింది"

ఆ పిల్లవాడు ఆ మనిషి దగ్గరకు పరుగెత్తుకు వెళ్ళాడు; అతని కుంటి చెయ్యి చూశాడు. పిల్లంగ్రోవి చూశాడు.

"ఆ రోజు మనిషి"

ఆ పిల్ల గ్రహించింది. ఆమె తెలతెలపోయింది. గుండె కొట్టుకొంటే తల వాల్చుకుని వంట చేస్తూ వుంది.

ఆ మనిషి పిల్లంగ్రోవి తీశాడు.

"ఏదిర లక్ష్మణ సీత,
వనాలలో లేదుగదరా___"

అని పాట పాడినాడు. అతని దుఃఖాన్ని ఆ సంధ్య అంతా ఆక్రమించుకుంది, ఆ పిల్లవాడు అతని దగ్గరగా జేరి మొహం చూస్తూ కూచున్నాడు ఆ అమ్మాయి వంటచేస్తూ వుంది.

"రాజోలి చిన్నవాడా, మావాడా
రాజోలి చిన్నవాడ___"

చీకట్లు పూర్తిగా అలుముకువస్తూ వున్నవి. నక్షత్రాలు మినుకుమినుకు మంటూ ఆకాశాన్ని అలంకరించాయి.

"ఎందుకైనా పుట్టించావు బ్రతికావాలో
రామయ్యతండ్రీ..."

ఆ బాలిక వంటపూర్తి అయింది. నిప్పులు ఆర్పేసింది, బిడ్డగాడు ఆమె దగ్గరగాపోయి కూచున్నాడు.

ఎడంచేతిని పొందింది. అవి పిల్లంగోవికి నోళ్ళుగాని కుడిచేతి వేళ్ళతో మూస్తాడు.

„నీకూ నీవారులేరు నాకూ నా వారులేరు
ఏటిఒడ్డునా ఇల్లుకడదా రంగా !"

ఆ పాట అమృతమయంగా, ఆ చీకట్లో వ్యాపించింది. గాఢ్యస్థ నిర్మలంగా ప్రవహించినై.

„నాకు పెళ్ళిలేదు నేనూ ముసలివాడినే. మనం ఇద్దరం ఎందుకు పెళ్ళి చేసికోకూడదు? "

ఆ అమ్మాయి ఆలోచిస్తుంటూ వుంది. కొంత ఆలోచనలు పోయాయి. కళ్ళు కలిశింది. అప్రయత్నంగా అతని దగ్గరకు జరిగింది. మొహం తడిసింది. దేహం తడిసింది. ఆ మనుష్యునికి వళ్ళు జలదరించింది. ఆ చింపికట్ట అమ్మాయి అప్సరలా తోచింది. తన జీవితం జ్ఞాపకం వచ్చింది. ఒక గుడిలో పూజారించి, భక్తుడయ్యాడు. ఆ బాలికను గట్టిగా తన గుండె కదుముకుందామనుకున్నాడు. చూపులేని ఆ కళ్ళు మూసి కన్నీళ్ళు నింపుకున్నాడు. ఆ బాలిక అతని తల నిమిరింది. కళ్ళు తుడచింది. అతని గుణగణాలు ఏలా అర్థమయ్యాయో!!

„ఈ పిల్లవాడు నాకు తమ్ముడు చిన్నతనాన్నుంచి పెంచుకున్నా."

నాకు తమ్ముడే, నా బిడ్డడే అవుతాడు. ఇక్కణ్ణుంచి నేనూ పెంచుకుంటా."

ఆ నక్షత్రాలే సాక్షిగా, ప్రవహిస్తున్న ప్రవహించే గోదావరి నీరు సాక్షిగా, వాళ్ళిద్దరూ ఆ శుభమహూర్తంలో భార్యాభర్తలు అయ్యారు. ఒకళ్ళ కౌగిలింతలో ఒకళ్ళు కనపడి కరిగిపోయారు.

ఆ పసిపిల్లవాడు స్వప్నంలో „శాంతా" అని నవ్వుకున్నాడు.

ద్వేషము.

అంకితము: శ్రీమాన్ బావ సోమశేఖరశర్మకు గాఢాలింగనంతో

(ఈ కథా, ఈ కథలోని పాత్రలు కేవలం కల్పితాలు.)

౧

ఆ వేళంలో ఆ చిత్రకారుడు [illegible] రంగులు [illegible], కుంచెలు రంగుల్లో ముంచి [illegible] కుంచెలతో [illegible] మీద చిత్రాన్ని చిత్రించడంలో [illegible].

ఆ చిత్రాన్ని చూస్తే [illegible] రంగులు అందాలు, [illegible], [illegible], [illegible], [illegible] తమ [illegible] కనిపించింది.

రేఖలు అసామాన్యాలు, [illegible], రూపాలు వికృతాలు, [illegible] [illegible].

హిమప్రకృతులుగా ఉన్న [illegible] సముద్రతీరానికి [illegible], [illegible] శిశువులూ, వృద్ధులూ: వికృత రంగులూ ఆకాశం నుంచి [illegible] నిలువుగా, నిరాకారంగా అత్యధికమైన [illegible] నడుస్తోంది. [illegible] బండి [illegible] విసుర్లా [illegible] చక్రము [illegible] ఉంది.

అలాగే [illegible] [illegible] భాగాలను. అగ్నిజ్వాల [illegible], ఆ [illegible], ఆ [illegible], [illegible] మీద [illegible] [illegible]. బండి [illegible] భాగం [illegible] ... ...

ఆ యువకుడు ఆ చిత్రం పూర్తి చేసి తన పేరు దానిమీద లిఖించు కొని వెనక్కి వెళ్ళి చిత్రాన్ని చూచి, కళ్లు చెమ్మగిల్ల, బొమలు ముడిపడ, తప్పు దిద్దటమని కోరుకున్నాడు.

విశ్వేశ్వరరావు ఆవేశ హృదయుడు చిన్నతనాన్నుంచీ, అతనికి దేశభక్తి విశేషం.

గాంధీమహాత్ముడు 1919లో అహింసా మహాయజ్ఞం, భారతమాత దాస్యశృంఖలా విమోచనార్థం, ప్రారంభించిన రోజుల్లో, విశ్వేశ్వరుడు పదేళ్ళ బాలుడు. అప్పటికీ అతనికి తాను ఆంధ్రుణ్ణిగా, ప్రాచీన అయిన భారతీయుణ్ణి, గాఢభావాలు మూర్తి మూరంతా వ్యాపించిపోయినవి.

అతని హృదయం ఆంగ్లజాతి ద్వేషంతో నిండి పోయింది. అతనికి ద్వేషం మోము పూని, మబ్బులా వున్నది. చిన్నబిడ్డ గురించి వచ్చినప్పుడు కాల్పుగా వచ్చిన మబ్బులావున్నది.

ఎక్కడ చూచినా పరిశ్రమశూన్య దారిద్ర్యం, అనాగరకతా, అనారోగ్యపు పరిసరాలూ, తెల్లవాడు తెచ్చిపెట్టిన మహాభిక్షు అని అతని నిశ్చితాభిప్రాయం

కఠిన హృదయంతో, స్వలాభాపేక్షతో, ఈ యాంగ్లేషు బందిపోటు. భారత జాతీయత, ఐశ్వర్యము నాగరికతా, హరించుకు పోయినట్లు అతని చిన్న హృదయానికి గోచరించింది.

పాఠశాలలు విడిచి బయటకు రావలసిందని మహాత్మాజీ ఆదేశం ఇవ్వగానే బడికి వెళ్ళనని పట్టుపట్టి నాయకుల సభలకు పోవడం, స్వచ్ఛంద భటులతో తిరగడం ప్రారంభించాడు. గాంధీగారి బోధన అతని చిన్న హృదయానికి అర్థం కాలేదు ఇంగ్లీషు వాళ్ళని దేశంలోంచి తన్నగొట్టడానికి చేసిన ఎత్తు అని మాత్రం అతను భావించుకొన్నాడు.

౧౯౩౨ నుంచి మళ్లీ చదవడం ప్రారంభించాడు. ౧౯౩౬ కి బియ్యే పూర్తిచేశాడు

మళ్ళీ మహాత్ముడు ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించగానే, కదన రంగంలోకి దూకాడు. రెండేళ్ళు జైలు. గాంధీ ఇర్విను ఒడంబడిక వెనక వదిలారు.

కాని అతని జీవితము జైలులో పిశాచరూపం వహించింది. జైలులో ఆనాడు తిన్న దెబ్బలు వాతలు కట్టేవి.

విశ్వేశ్వరరావు కోపం మిన్నుముట్టింది. తిన్నగా ఉత్తరహిందూస్థానం చేరుకుని, లక్నోలో ఒక వర్గపుదొరణిమీద, అతనితో మాడుతూ వున్న నేడేలుగాక విహరిస్తాడు.

చేతిలోవున్న కత్తిమొద్దు ఇంకా ఎవరిమీదైనపుడు మళ్ళీ ఆదికాని ఆ అద్దంలోని ప్రాణం చిన్నాభిన్నం అయిపోయి వుండేది. విశ్వేశ్వరరావుకు ఇకనై ఏళ్ళు ద్వీపాంతరవాసము వరమీయబడింది,

౨

అండమాను ద్వీపాలు చూశాడు. అక్కడ ఇతర ఖైదీలను చూశాడు.

గాంధీమహాత్ముడు సత్యాగ్రహం విరమించమని ఆదేశించిన తర్వాత ప్రాంతీయ కాంగ్రెసువారిని శాసన సభలకు వెళ్ళవలసినదని కోరిన వెనక, అనేక రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పాటైన వెనక, రాజకీయ బంధితులందరూ జైళ్ళలోంచి ఎండిపోయిన శవంగుల్లా వచ్చారు.

అందరూ సత్యాగ్రహం, అహింసలద్వారా తమకు కోరికలైన స్వాతంత్ర్యం కుదరదని, శపథం చేసే బయటకు వచ్చారు కాని కొందరికి మాత్రం వాళ్ల హృదయాల్లో ద్వేషం దాగేవున్నది కొందరు దాచుకొన్నారు. ఆ దాచుకొన్న వాళ్లల్లో విశ్వేశ్వరరావొకడు.

అనేక క్షౌరాలు చేశాడు. అనేక రకాల మార్పులు పడ్డాడు. కొంగ్రొత్త దెబ్బలు తిన్నాడు. అష్టవేదికల్లో, నిలువువేదికల్లో, గోనెసంచుల్లో, చీకటి కొట్లల్లో పిశాచరూపాలు దాల్చాడు. పై పెదవి పైకి పోగా, కింది పెదవి కిందికి పోగా, మాంసపుముద్దలా విస్తరించిన కాగా, కళ్ళు కాంతులు కోల్పోగా, 'ఖా- ఖాం' అని దగ్గులు కొట్టగా, ఉపవాసవ్రతాలు చేశాడు. బలవంతంగా ద్రవాహారం ఇచ్చారు, కొరడాదెబ్బలతో బతుకుబరువుతూ ఉండేవాడు.

అతని హృదయంలోని దావాగ్నులు గాంధీమహాత్ముని చల్లనిమాటలతో చల్లారలేదు, ఇంటిదగ్గర తనవాళ్ళ ప్రేమమాటల్లో ఎక్కువైపోలేదు.

రైల్లో బిచ్చగాళ్ళు. దుమ్ములో పడకొట్టుకుపోయిన గాలివాన, పొలాల వరదలు. ఎండిపోయిన చెట్లు, చచ్చిపోయిన పశువులు, అన్నీ తెల్లని పాము భావాలే.

ఈ తెల్లని పాము భరతదేశం అంతా ఆక్రమించి దానికి లక్షలు లక్షలు పిల్లల్ని పెట్టింది. ఆ పిల్లలు చిన్నపిల్లల్ని కాటుగా వాడుతున్నాయి. కాళ్ళకు చుట్టుకుంటున్నాయి. చక్కని ముద్దులుగారే పసిపాపల కన్నులను పొడిచి నాశనం చేస్తున్నాయి.

అతని ఆస్తి పెద్దది కాకపోయినా, ఆకారం పెద్దది. అందంలో నిలువెత్తు మన్మథుడైనా మాయమాటలకు లొంగని దేశాభిమానపు ఉచ్చునుండి సౌందర్యం కరిగిన సౌందర్యం కళ్ళల్లో తొలగిపోయింది, హింసాకాండలు వృద్ధి కానక్కర్లేని యుక్తి సూర్యుని కిరణాల తీక్ష్ణతలో కనుకొలుకుల నాడి తాండవిస్తున్నది.

జైల్లో ఉన్నన్నాళ్ళూ చక్కగా చదువుకుంటూ గడిపినాడు. ఫ్రెంచి, జర్మనీ, ఇంగ్లీషు భాషలూ, హిందూ, అరబ్బీ భాషలూ, మంచి సత్సాంగత్యం చేసుకొన్నాడు. అనేక గ్రంథాలు వ్రాశాడు. వాటిల్లో

జైలునుంచి రాగానే చక్కని పిల్ల నొకదాన్ని పెళ్ళిచేసికొని చెంత మానవు కూడుకుంటూ ఉండి, మంచి ఎక్కువ రాగాలు తీసుకుంటూ, పరమేశ్వరరావు— ఇప్ ఇప్ —అన్నాడు

౩

అతని జన్మమంతా, నిండిపోయిన కోపానికి విరుగుడు కనబడటంలేదు. ఏం చెయ్యాలో అతనికి తోచటంలేదు. తనలోటివారిని పదిమందిని కలేసి, ఒక పార్టీ చేదామనుకున్నాడు. నడవబడే వారూ లేరు, నడిపే మొనగాడూ లేడు. పదిమందిలోనూ తనకున్న భావాలు గట్టిగా మాట్లాడటానికి వీలులేదు. తెల్లవాళ్ల బానిసత్వ- పరిహారానికి గాంధిమహాత్ముడు ప్రధాన వ్యాసంవంటివాడనుకొన్నాడు.

ఇలాంటి ఇనుమూ నిప్పుల విశ్వేశ్వరరావుకి, ఒక్కటే నీరసగుణం వుంది. శిల్పమున్నా, చిత్రలేఖనమున్నా, సంగీతమున్నా, గబగబ వెళ్లే అడుగు ఖంగున ఆగి పోతుంది. క్రిందికి తిరిగివున్న పెదవుల రేఖలు ఒకొక్కప్పుడు ఒకవైపునా, ఒకొక్కప్పుడు రెండు వైపులా ప్రసరించి, అతని మొహాన్ని వెన్నెల చేస్తవి. వేసంకాలపు ధ్యాహ్నంనాటి అతని జీవితం మాఘపూర్ణిమనాటి శశిరాత్రి ఔతుంది.

ఎల్లోరాలూ అజంతాలూ, చూస్తూ ఆంగ్లేయులని ద్వేషించ వలసిన కాలమంతా, కళలలో మునిగివున్నా పుణ్యంగం తప్పని వాదించుకుంటాడు. గాని కళల మధ్య ప్రతిహింసాత్మకమైన కలలు రాగా కనవచ్చని సమాధానం చెప్పుకుంటూ దక్షిణాదిని వున్న గుళ్ళూ గోపురాలూ, శిలలూ, శిల్పాలూ, విగ్రహాలూ, వితానాలూ, చెక్కడాలూ, చిత్రలేఖనాలూ, దర్శనం చేస్తూ గడుపుతున్నాడు జీవితం విశ్వేశ్వరరావు.

౪

బొంబాయి పట్టణంలో అలెగ్జాండ్రా రేవులో పి. అండ్. ఓ. కంపెనీవారి క్లియోపాత్రా అనే పెద్ద ఓడ వొడ్డుకువచ్చి చేరింది. మెట్లు

దింపివారు. ఓడలో నుంచి కిందికి మొట్టమొదట దిగినవారు పదిమంది ఆంగ్ల స్త్రీలు.

హిందూస్థాన విచిత్ర కళా సౌభాగ్యాన్ని దర్శించి చూరగొని పోదామని జట్టుగా వారందరూ, ఈ శీతకాలంలో బొంబాయి పట్టణంలో అడుగుపెట్టారు. అందరూ ఉన్నత కుటుంబాలకు చెందినవారే! చదువుకున్న వాళ్ళు. ఇరవై ఏండ్ల దగ్గరనుంచి. ముప్పై ఏండ్లవరకు వున్న విలాసవతులు! వాళ్ళు పెండ్లిండ్లు చేసికోవడం స్వాతంత్ర్యానికి భంగకరమని పూర్ణంగా నమ్మిన పూవుబోడులు.

ఈ జట్టుకు నాయకురాలు మార్గరెట్టు సల్లివాన్; ముప్పై ఏండ్ల పడుచు! ప్రపంచంలో కల్లా అందమైన దేశం హిందూదేశమని ఆమె నమ్మకం. హిమాలయ పర్వతం, షాలీమార్, తోటలు, తాజమహల్, అజంతా వీటి అన్నింటికి తలమాణిక్యం, గాంధీమహాత్ముడు - ఇవి చాలవా, ప్రపంచానికి ఒక దేశాన్ని నాయకమణిగా చేయటానికి అని ఆమె వాదన.

బొంబాయినుంచి తిన్నగా సేవాగ్రామానికి వెళ్ళి వారు గాంధీగారి ఆశ్రమానికి చేరుకున్నారు. పదిహేను రోజులూ ఆ ఆశ్రమంలో, ఆశ్రమ వాసులందరితో పాటు ప్రార్థన సమయాలకి ప్రార్థనకు వెళ్ళుతూ, అప్పుడప్పుడు గాంధీమహాత్మునితో సత్యాగ్రహం, ప్రేమ, సంతాన నిరోధం ఉద్యమాలు, ప్రపంచ యుద్ధం, భారత జాతీయత, భగవద్గీత, మొదలైన విషయాలను గురించి ఆ అవతార పురుషుని అభిప్రాయాలు చూరగొంటూ, కాలం గడిపారు. వృత్తి-ఆధార విద్యను గురించి తెలుసుకున్నారు.

మగన్వాడి, నల్వాడి, విద్యా-మందిరం మొదలైన, ప్రదేశాలు తీర్థ-యాత్రలు సాగించి, ఆ తెల్ల స్త్రీలు గాంధీమహాత్ముని మహాత్మ్యాన్ని అర్థం చేసుకోటానికి ప్రయత్నం చేశారు. అక్కడున్న ఆ పదిహేను రోజులూ, ఆ ఆశ్రమ వాసులూ, ఇతర గాంధీ శిష్యులూ, వాళ్ళకు చూపించిన గౌరవం, మర్యాద వాళ్ళ హృదయాలను ద్రవింపజేశాయి.

డెబ్భయేళ్ళు దాటిన ఆ ముసలివాడు, బోసినవ్వుతో చిన్నబిడ్డగా వున్నాడు. దివ్యమయిన కళాకాంతులతో అవతార పురుషుడుగా తేజరిల్లేవాడు, జ్ఞానపూర్ణమయి, స్పష్టమయి, ప్రేమ మహాప్రసాదం నింపిన వాక్కులు కలిగిన ఆ 'మోహనదాసు' వాళ్ళ కళ్ళకు అవతరించిన దేవుడులాగ కనబడ్డాడు.

వాళ్ళ జట్టులో ఇరవై ఒక్క ఏళ్ళు నిండిన 'మేరీ టెంపిల్' అని ఓ అమ్మాయివుంది. ఆ అమ్మాయి బంగారు అందం పిల్ల, బంగారుజుట్టు విశాలమైన నీలికళ్ళు, పరువం పండించుకొన్న స్నిగ్ధమయిన ఉత్తమజాతి దంతంలా వున్న ఒళ్ళు. ఆమె అందాలలో హిమశైలపు కలలు కరిగిపోతూ వుండేవి. ఆమె పెదవుల్లో కాశ్మీరకుసుమవర్ణం జీరలుసాగేవి. సన్నని పొడుగాటి ముక్కు. కోల మోము. గులాబీ రేకల చెవులు. ఎప్పుడూ నవ్వుతూ, జీవితహాస్యసౌందర్యం ప్రతిఫలించే ఫాలమూ ఆమెకు దివ్యసౌందర్యం నివేదనకిచ్చేవి.

మేరీ కన్య ఎదుటివారు మాటాడుతూ వుండగానే అతని భావం గ్రహించేది. ఏపనికే విషయమయినా నచ్చితే దాని గురించి మళ్ళీ తర్జనభర్జన చేసుకొనేది కాదు. ఏ కార్యమయినా, తన ఆలోచనా పథంలో మొదటగా ప్రశస్తమయితే, ఆ కార్యం నిర్వహించుకొనే దాకా నిద్రపోయేది కాదు. అఖిలప్రపంచ శాంతి సంఘాధ్యక్షురాలయిన మార్గరెట్టు సల్లివాన్ శిష్యురాలు. మార్గరెట్టు సల్లివాన్‌కు గాంధీమహాత్ముడు దేవుడాయెను. అందువల్ల గాంధీ మహాత్ముడికి చెందిన జాతిలో వున్న మనుష్యులంతా, భగవంతుని ప్రక్కనున్న దేవతలవంటి వాళ్ళని ఆమె ఉద్దేశం

బొంబాయిలో దిగినప్పుడు, రైళ్ళల్లో ప్రయాణాలు చేస్తున్నప్పుడు, హోటళ్ళల్లో భోజనాలు చేస్తున్నప్పుడు కొందరు మనుష్యులు, తమను మోసం చేస్తున్నారని ఆమెకు తెలిసినప్పటికీ, తన సిద్ధాంతానికి, ఏదో కొంచెం

వ్యతిరేకం సంభవించిందనే భావమే కాని, భారతీయుల యెడ ఆమెకున్న ప్రసన్నతాభావానికి ఈ మాత్రమైనా భంగం కలుగలేదు.

భరతదేశపు ఆకాశంలోని నీలిమ 'లెపిస్‌లజూలీ' శిలకన్న ఎక్కువ కాంతివంతమైనదట; భరతదేశంలోని నదీనదాల నీరు గ్రీకుదేవతల 'అంబ్రోసియా' (అమృతమ్ము)ట. భరతదేశంలోని పుష్పాల యొక్క వాసన స్వర్గధామంలో కూడా దర్శనమవుతుందో లేదో అని ఆమె అనుమానం. రెండు చేతులూ జోడించి, ఆమె జోహారు నివేదనం చేస్తుంది. 'సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం, అని పాడుతూ పులకరించిపోయేది.

"తీసెట్టి మెట్టినాట్లు" గొంతుకు వచ్చేలు విద్దె గొంతుకతో "వైష్ణవజనతో" అని పాడుకొంటూ కళ్లు అరమూతలు చేసుకొని ఎవరికీ పోయ్యేది. ఆంగ్లస్త్రీలందరూ, మీరాబెన్ను లయితేనే కాని, ఇంగ్లండుకు మాత్రం లేదు ఆమె నిష్క్రమించింది.

౨౪

ఉదయసంధ్యా నృత్యరకరకమయిన నట్యేశ్వరుని నవకింకిణీరవాలు, రామప్ప చెరువు చిరుకెరటాలలో లీనమైపోయినవి. లూయీయాప్రోవం, బొగైన్విల్లా, పూల యొక్క కుంకుమవర్ణం, తెగలు కట్టి ప్రతిధ్వనిస్తున్న గంగిరెద్దుల గీతికారవాలను, దేవగాంధర్వ మోహిస్తున్నది ఉదయకాంతసంబినీ నాట్యయొక్క అవ్యక్తమూపాలనుంచి ఉదయనృత్యంలోని వాభిలాషులయిన దివ్యులు అనిమిషులై పానచూపులు నిలుస్తున్నారు. అంగహార విన్యాసక్రమంలో పేర్మితమైన అభినయలాస్యయుక్తలై అప్సరసలు పరమనటునకు హంగు చేస్తున్నారు. రామప్ప దేవాలయంలో ప్రత్యక్షమవుతున్న ఈ దివ్యలీలనంతా, దర్శించడానికి గాఢాభిలాషలై, 'మార్గరెట్టు సల్లివాన్' జట్టువారా తెల్లవార కట్టకే ఆ దేవాలయాన్ని వేంచేశారు.

కారులు దిగడంతోనే, అందరికన్నా ముందుగా, పరుగెత్తుకు వెళ్ళా లని అయిదంగల్లో వంతెన దాటింది, సింహద్వారం దాటింది, మండపం చేరింది మేరీటెంపిల్. ఆ మండపం ముందర, శిల్పవైభవం చాటే స్తంభాలు, ఆ స్తంభాలకు శిఖరస్వరూపాలుగా, నాట్యంచేసే నల్లరాతి శిల్పకన్యకలు:- ఆ శిల్పసుందరుల నాట్య భంగిమరేఖా విలాసాలను చూసి నిస్తబ్ధురాలయి పోయింది. మేరీ. ఆశిల్పబాల లందరిలో ఒక మనోహరాంగి, తన అందంతో మేరీ గుండెను చిదిమివేసింది. తదేకదీక్షతో అలాగే చూస్తూ ఆమె నిల బడి వుంది.

తన వెనకాలేవో చప్పుళ్ళయినట్లు కాంచి, చటుక్కున వెనక్కు తిరిగింది. మేరీ పెదాలు కళ్ళచూపులలో రెప్పవాల్చకుండా, తనకేసి చూస్తున్న ఒక యువకుడు బిరబిగిసి నిల్చున్నాడు

“అకలుషిత ఇక్కడిలాగ దర్శించావేమిటి? ”

తెల్లబోయి మేరీ టెంపిల్ మాటాడలేకపోయింది.

“లోకమంతా పిచ్చిచేస్తూ ఎక్కడో మూల దాక్కొనివున్న ఈ కాస్త కళనుకూడా, నమిలివేయడానికి వచ్చిన తెల్ల రాక్షసి లాగున్నావే నీవు?

మేరీ భయంచేత కుంచుకు పోయింది. అందమైన ఆమె పెదవులు అప్రయత్నంగా విడివడిపోయాయి.

“నీ దేశంపోయి మళ్ళాక్క అపహాస్యం చేయడానికా వేయి! పిశాచంలాగ ఇక్కడికి కొచ్చుకువచ్చావు?” బుర్ర బిగుసుకుపోయి మేరీ రాయిపడి శిలావిగ్రహంలా అయిపోయింది,

ఇంతట్లో తక్కినజట్టు వాళ్ళంతా అక్కడికివచ్చారు. వాళ్ళందర్నీ చూస్తూ అసహ్యంచేత కనుబొమలు ముడుచుకుపోగా, పై పెదవి పైకి తిరిగిపోగా, ఆ యువకుడు విసవిసనడిచి చక్కాపోయాడు.

మార్గరెట్టు సల్లివాన్, మేరీని చూచి, ఆ అబ్బాయి ఏమిటి నీతో ఇంగ్లీషులో మాట్లాడుతున్నాడని ప్రశ్నించింది.

ఎక్కడో నీలాకాశంలోనుంచి ఊడిపడిన పిడుగుదెబ్బ తిన్నదానిలా చైతన్యం తప్పిఉన్న మేరీ మర్గరెట్టు మాటలను వినిపించుకోలేదు. "మేరీ ప్రియా! ఏమిటే అలా చూస్తున్నావు. పాములుచూసి భయపడే పాప్పాయిలా?

"తెలుగువాని దివ్యాంలా మాయామైన అక్షరాదేమైనా అన్నాడా నిన్ను? వాడిమాటలు మాకొంచెం కోపంగానే వినిపించాయి. అని మేరీని వీపుతట్టుతూ సల్లీ పలకరించింది మార్గరెట్.

మూలమూలలకు చెదరిపోయిన ధైర్యశక్తిని నెమ్మదిగా చేరదీసికొని, గుండెల్లో కదిలవస్తుకాని మేరీ వెలవెలబోయే చిరునవ్వు నవ్వింది.

"ఆఁ! ఆ! ఏమిటి అన్నావు మార్జీ! అబ్బే! ఏమీ లేదు! ఆ కుర్రాడు ఏమన్నాడో నాకూ వినబడలేదు. ఈ ఉదయపు చిరుచీకట్లలో ఏమో తెలుసుగదా అని చూస్తే ఆ అబ్బాయి కనబడ్డంచేత భయపడ్డాను. అంతే"

ఇంతట్లో హెలెన్, అనే అమ్మాయి "ఏమి అందంగా వుందే ఈ గుడి! ఏమి అందంగా చెక్కాడు నందుల్ని. ప్రతి స్తంభంపైనా తీర్చిన్న కళంతా, ధారపోసి నాట్యంచేసే ఈ స్త్రీ విగ్రహాలను చెక్కినవాడు ఎంతటి మహాశిల్పకదా!" అని అన్నది.

నని—"రాతిలో చెక్కాడా రాతిని కరించి పోతపోశాడా?"

సెల్లీ:—ఇది రాతిబొమ్మలు కావరా—శాస్త్రజ్ఞానం అంతా కన బగచి ఇనుము కరిగించి తయారుచేసిన బొమ్మలుగాని!"

మేరీ—ఆ దేహాకృతులు, ఆ శరీరసౌష్టవం, ఆ విచిత్ర భంగిమ, ఆ రాతితనంలోని వలపును మరిపింపచేస్తున్నవిదా! రక్తం పోటెత్తుకువస్తూ,

స్నిగ్ధమై, రిక్తమయిన, ఆమె శరీరమే కనబడుతోంది. ఈ కళ్లతో ఆమెను అంటుకొంటే ఆమె ఎంతమార్దవంగా వుంటుందో.!"

సుకి అద్భుతమై వెనక్కి తిరిగి చూసింది. విశ్వేశ్వరరావు దూరంగా ప్రాకారపు గోడదగ్గర నిలబడి, వారి సంభాషణవింటూ తెల్లవాళ్లమీద ద్వేషం, ఒక నిముషం మాత్రం మరచిపోయి భారతీయుల కళను నిర్మల హృదయంతో అభినందిస్తున్న వాళ్ళ మాటలలోని పూజ్యభావానికి సంభ్రమించి పోయాడు. సుకీవంక తదేకదీక్షతో చూస్తున్నాడు. అప్పుడాతని మోములో ఆశ్చర్యానంద వర్ణాలు. తప్ప. ద్వేషవైవర్ణ్యం ఏమీ గోచరించడంలేదు ఒక చిరునవ్వు ఒక చిన్న మేఘంలోని చిరుమెరుములా కలకలమంటున్నది ఆ సమయంలో అతన్ని సుకీ చూసింది.

పెద్దపులో, రాచపామో, పిశాచమో, అని అనుకొని భయంకర్త ఆ బాలిక కూడా అతనికి తెలియకుండానే, అతన్ని ఆవరించిన ఆనంద జ్యోత్స్నను చూచి ఆశ్చర్యహృదయురాలైనది. ఆ క్షణంలో ఉన్నతకాయుడై గంభీర రేఖాసమన్వితుడైన అతని రూపం. అతన్ని ఆమెకు దివ్యజ్యోతిగా కనపర్చింది. సుకుమారమైన, ఆ పాశ్చాత్య బాలకు విశ్వేశ్వరుని హృదయం, పరిస్ఫుటంగా ద్యోతకమయింది ఆమెకు భయము కలుగలేదు. హిందూ ద్వేషం లేదు. ఇంగ్లండులేదు. కాల పథాలలో ఒకరియెడ మధురములు ఆవహించిన యువతి ఆమె. దూరదూరాన ఆ మహా నిర్జన స్థలంలో దివ్యుడయిన పురుష మూర్తి అతడు. ఆమె బుద్ధినుండి జాతి తెరలు పటపటమని క్రిందకు జారి కూలి పడిపోయినవి.

౬

ఇంతకుముందే ఎంత కర్కశంగా తిట్టినాను! ఎవరితను. ఎందుకితని కింతకోపం? ఈ దేశంలోని యువకులంతా, తెల్లవాళ్లని చూస్తే భీభత్స

వారిని తలుచుకుంటే, ఇంక విషపూరితమైన ద్వేషంతో చూస్తూవుంటారా! యూదులంటే హిట్లరుకోపం వంటిదా వీరిద్వేషం?

అతనిది ఎంతచక్కని హృదయం! మీకి హృదయనేత్రానికి ఇంగ్లండులోని తన యువక స్నేహితులందరూ జ్ఞాపకం వచ్చారు మనుష్యులలో ఆంగ్లోశాంగ్జను చెందినవాళ్లు జాతులన్నిటిలో! ఆంగ్లోశాక్జను, జర్మను నార్డు, జాతులు ఉత్తమమైనవి. వాళ్ల వొళ్లు దేవతల వొళ్లు స్వచ్ఛమై నిర్మలమై, సాయంత్రాల కుంకుమ వర్ణాలు పరిపరించిన, ఉదయ హిమంలా, ఉన్న దేహాలు, దేవతలవి కాక మరెవరివి?

గుణగణాలలో ఆంగ్లోశాక్జను జాతి ఉన్నత పథాలలో లేదా? ఆజాతి వారబద్ధాలాడరు. అన్యాయాలు చేయరు. వారి గంభీరత, రాజనీతి, ధీరత్వము సర్వకాలలయందూ ఆరితేరిన తనము, సర్వదేశాలను అరికట్టి నిలబెట్టిన రాజనీతి.

భారతీయులలో ఉన్న అద్భుతత్వమేమిటి? అనేక యుగాల నుంచీ విచిత్రమైనగ్రంథాలు ఉద్భవింపజేశారు.... వేదాంత విచారము కవిత్వము... కాని వీరికవిత్వం షేక్స్పియరుకవిత్వంతో తులతూగగలదా?... విచిత్రాల విచిత్రమైన శిల్పం ఉంది. అలకాని ర్యాగం వున్నది. ఈమాత్రమూ లేకపోతే హిందూదేశంయొక్క గొప్పఏమిటి?

పైగా గ్రీక్కుశిల్పంలో నాజూకు చిత్రలేఖనంలో డోరిక్కు, కాలిని యూను, రోమను, గాథిక్కు నిర్మాణాలలో ఈ అందాలు తులతూగగలవా?......

పైగా వీళ్లు రంగులవాళ్లు: లాటిను జాతులైతే నేమి? స్లావిక్ జాతులైతే నేమి, యూదులజాతులవాళ్లయితే నేమి? మాఫీ నల్లయితే నేమిటి? రంగుల వాళ్లకన్న ఎక్కువకాదూ? రంగులవాళ్లు నీగ్రోలకన్న కొంచెం నయం....

“మీకి నీఆలోచనల కోకపెన్న యిస్తాను. ఏమిటీ ఒకటే ఆలోచన? నీ నీలంకళ్లలో కొన్ని వందల ఆలోచనలు నల్లుతిరిగి పోయినవి. నువ్వు

తేలిపోక పోతున్నాన్ను ఆ కష్టానాకు అప్పుడే చేతనోటకు వెళ్లాను" అని మార్గరెట్ మేరీభుజంమీద చేయి వేసింది. మేరీ మొదటిమాటకే ఉలిక్కి-పడింది. మార్గరెట్టు మాటలు విన్నతర్వాత ఆమె చెంపలలోకి అరుణ వర్ణాలు పొంగిపోతూ వచ్చినవి. ఆమె కళ్లలో నీర్గులు ఆగిమినవి.

మేరీ— మార్గరెట్ నీతో ప్రశ్న అడుగుతాను. నీహృదయము పూర్వకమయిన జవాబు ఇవ్వాలి

మార్గరెట్టు— ఓసీ! శాస్త్రిపిల్లా? నీ కెట్టిదయినా నా అభిప్రాయాలు దాచుకున్నట్లు నీకగుపడునువా?

మేరీ—నీబంధుజనానికే నీవంటే అందరూ భయపడతారు. హైందవ జాతికన్న ఆంగ్లజాతి ఉత్తమమైనదా? కాదా?

మార్గ—ఇదా నీ ప్రశ్న? ఇన్నాళ్లు నా సావాసంచేసి ఇప్పటికా ఆ ప్రశ్న అడుగుతున్నావు! నాకు ఏ విధంగా గోచరించుతుంది? సామ్రాజ్యం స్థాపించటంలోనా, అన్యాయాలు చేయటంలోనా?

అలాగే హైందవ జాతిలో ఉన్న అనేకమైన లోపాలు, ఆంగ్ల జాతిలో లేవని చెప్పవచ్చునా కాదా ?

మేరీ—ఒక జాతికీ, ఇంకొక జాతికీ అనేక విషయాలలో భేదం ఉంటూనే ఉంటాయి కాదా? ఆ భేదాలలో ఒక జాతి ఎక్కువ ఒక జాతి తక్కువా అవుతుంటాయి కదా?

మార్గ—జాతికీ జాతికీ భేదం ఉండవచ్చు. ఆ భేదాలలో హెచ్చులూ తగ్గులూ ఉండవచ్చు. అంతమాత్రం చేత ఒక జాతి గొప్పది, ఒక జాతి హీనమయినది, ఒక జాతి ఎక్కువది, అనేదిమాత్రం నేను ఏ మాత్రమైనా నమ్మను. అలా నమ్మేవాళ్లను చూస్తే నాకు సంపూర్ణమయిన విచారం అనిమాత్రం చెప్పగలను.

వారంతా అక్కడినుంచి లేచి, పాడుబడిపోయిన ఆ రంగమంటపం లోకి వెళ్ళారు. అక్కడ ఒక స్తంభంలో చెక్కిన దివ్య నటరాజమూర్తి విగ్రహాని కెమెరాగుండా, కావ్యాని ఆ బొమ్మయొక్క ప్రతిరూపాన్ని చిన్న చిత్రలేఖన పుస్తకంలో వ్రాసుకొంటూ ఆ యువకుడు వాళ్ళను పూర్తి ప్రత్యేకమయ్యాడు. ఆ విగ్రహంయొక్క అద్భుత సౌందర్యానికి ఆకట్టువాని దీక్షను ఏదో పరవశస్థితి వాళ్లకు గోచరించింది, ఆ నృత్యంలో ఉండే విచిత్రత, భావం ఎవరు కనుక చెప్పగలరు?

ఒక్క అయిదు నిమిషాలు వాళ్ళు నిశ్శబ్దంగా ఆ దృశ్యాన్ని చూస్తూ నిలబడ్డారు. పదిమంది పది స్థలాలకు, అప్పుడే కాలేజోళ్ళు టక్కు టక్కున పద్మాను చూసుకొంటూ, వివిధ విగ్రహాలు. త్యాగబంధము వివాహ శిల్పము, నందిని, ఏనుగులను, తేలికగా చెదిరిపోయినారు.

అతిసన్నని గొంతుకలతో శిల్పాన్ని గురించి వ్యాఖ్యానాలు సాగించడం మొదలుపెట్టారు, చుప్పనవిశ్వేశ్వరరావు లేచాడు. అతనికళ్ళు నిన్న తరంగాలు రాలుస్తున్నాని.

„ హింసాప్రియ నాగరికత ఇంత గొప్పదైనా మాకు ఈ భాగ్యం గొంతగాలేదా? నంగనాచిగా కాలేజోళ్ళు తోముకొన్న అర్థంలేని శబ్దాలు మాటిమాటికి చెప్పుతూ ఈ దేవాలయం అందరికి తెలిస్తే, ఈ పవిత్ర శిల్పాకృతులను మూర్తి సన్నిధానాన్ని శిల్పశాస్త్రానికై అర్పితమైనప్పుడు ఓరుపయ్యని పట్టుయినా మాకు దక్కి అవ్వాలి లేదే. గా ఆయొక్క కుడిమూలకింద ఎంతగా లంపటము భారతీయసాహిత్యాలు చిన్నచిన్నగోట్టాలలా రక్తాలు చిత్రంగా వుండగా నలిపి నలిపి తొక్కగలరా? అని గుప్పిడి మూసిన్నా „ మా అంతరి దినాలు వచ్చాయి. ఏ ఫ్రెంచివాళ్ళో, వాళ్ళ లాగా ఇంగ్లీషువాళ్ళను తెల్ల మొగవాళ్ళు, హిందువులు, ముసల్మాన్ — వాళ్ళు కలుపులు చల్లగా, ఆంగ్లజాతి, ఈ శతాబ్దాల పాదపుకాట్లల్లో పడి భగ్నమయిపోయే .. ..

నాగరికంగా — చిరునవ్వుతో — 'ఏమయ్యా! క్షమించు. ఇది మాది దేవాలయం కాదా! అని జోళ్ళు తొడుక్కు వచ్చాం. మాది దేవాలయం అయితేమాత్రం, ఇది పవిత్రమైన శిల్పదేవాలయం! జోళ్ళు విడిచి రావలసిందే. ఈ శిల్పాలకి మేము కొత్త వాళ్ళమవటంచేత అర్థం చేసుకోవడానికని వాట్లోకొచ్చినాము మనస్ఫూర్తిగా మా అంతట మేము ప్రవర్తించి మిమ్మల్ని క్షమాపణ కోరుతున్నాను. మీ పూజ అయినదాకా పైనే తిరిగివస్తాము" అని చిరునవ్వు నవ్వుతూ తనవెంట యాత్రికులతోను రండని సైగజేసి, వాళ్ళతో వెళ్ళిపోయింది

ఖస్ ఖస్సని బుసలు కొట్టుతూ మాట్లాడిన విశ్వేశ్వరరావు విభ్రాంతి పొంది, తనది జయమో అపజయమో నిర్ణయించుకోలేకపోయాడు. అందాలు ఫణికిపుచ్చుకొన్న ఆ శ్వేత బాలిక చిరునవ్వు నవ్వుతూ తనవైపున వారచూపులు పరిసరింపజేసి వెళ్ళిపోయింది.

ఎంత అందంగా వున్నది. శ్వేతజాతుల్లో అందమైన వాళ్ళు వుంటారా? దేహసౌష్ఠవంలో భారతనారీమణులు ధరించడంలోని తక్కిన స్త్రీలకన్న అందమయినవాళ్ళు కారా? ఒక వేళ బాహ్యసౌందర్యంలో కొందరు పాశ్చాత్యజాతుల స్త్రీలు హైందవ నారీమణులతో సమానమైనా హెచ్చయినా అంతస్సౌందర్యంలో వాళ్ళు ఎట్లాపోలగలరు? కాని ఆ అమ్మాయి ఏదో శిల్పసౌందర్యాన్ని సేకరించుకొన్నది.

అయినా శిల్పసంగతేమి? విశ్వేశ్వరరావు గబ గబ రెండడుగుల్లో వేరే పక్కనవున్న దేవాలయంలోని శిల్పం చూస్తూవున్న ఆ యువతీమండలి దగ్గరకుపోయి వాళ్ళకు ప్రార్థించి, "నన్ను మీరంతా క్షమించాలి. ఈ శిల్పాలను గురించి, నేనంతా చెప్పడానికి మీకు అనుజ్ఞయిస్తే, మీరు నన్ను క్షమించినట్లు ఎంచుకొంటాను" అని పలికినాడు.

మార్గరెట్టు నవ్వుతూ "అలాగే నండి కొంచెం చెప్పండి మా కృతజ్ఞత అందుకోండి" అన్నది.

ప్రతి శిల్పం దగ్గరికి వాళ్ళను తీసుకువెళ్ళి దానిని గూర్చి విశ్వేశ్వర రావు చక్కని భాషలో గంభీరమయిన భావంతో విపులంగా చెప్పారు. కొద్ది వాక్యాలలో భారతీయ శిల్ప లక్షణాలను గురించి వాళ్ళకు బోధ చేశారు. భారతీయ శిల్పానికి పాశ్చాత్య శిల్పానికీ ఉండే భేదాలు అనర్గళంగా ఉపన్యసించారు.

"ఇక్కడినుంచి మీరు ఎక్కడికి వెడతారు?" అని ప్రశ్నించారతను.

మేరీ— గాంధీమహాత్ముని ఆశ్రమంలో పదిహేను రోజులున్నాము. వార్ధావెళ్ళి అజంతా, ఎల్లోరా, ఎలిఫెంటాలు, మొదలైనవి చూశాము. అక్కడనుంచి తిన్నగా అనుమకొండ, ఓరుగల్లు చూసి ఇక్కడికి వచ్చాము. హిందూదేశము యావత్తూ చూడాలని సంకల్పం ఉంది"

విశ్వే— అట్లాయితే ఇక్కడినుంచి, అమరావతి, నాగార్జునకొండ గనులోని అక్కడినుంచి, హంపి, బిజాపూరు, బాదామి, హుబ్బళ్ళి యాత్రలు సేవించుకొని: పెనుగొండ, తాడిపత్రి, లేపాక్షి మీదుగా మైసూరికి వెళ్ళండి. మైసూరులో హళేబీడు బేలూరు, శ్రవణ బెళగొళ యాత్రలు సేవించవచ్చు. నేనున్నూ లేపాక్షివరకు మీతో వస్తాను. మీకు నా సహవాసం ఆక్షేపణ లేకపోతే—

౨

వాళ్ళతో మైసూరుదాకా యాత్రలు సాగించారు. విశ్వేశ్వరరావు. ఎక్కడో దాగివున్న అతనిలోని మర్యాదంతా బయటికివచ్చింది. మార్గరెట్టుకు విశ్వేశ్వరరావుకూ— అహింస, జాతిభేదాలు, కళలు, సాహిత్యమూ, మొదలయిన విషయాల్ని గురించి, వాదాలు జరుగుతూవుండేవి విశ్వేశ్వరరావు

కోపం విపరీతరూపం దాల్చేది. ఆతను మేరీ ఆనందం చూసి భరించ లేకపోయేవాడు.

ఆతనిలోని క్రూరత్వము లోలోన గాలివాన రేగింది. మింగబోయే కప్పను పాము వెంబడించినట్టు వాళ్ళతో కూడా, ఆతను ప్రయాణాలు చేసినాడు

వాదనలోని కరకుతనమూ, విజ్ఞానమూ అతనిలో వెలుగు నీడలు అయ్యాయి. ప్రతివాదన విషయంలోనూ అతని ద్వేషం, ఉడుకెత్తుకుని ఉబు కెత్తుకుని, పగుళ్ళు తోక్కుతూ, ప్రవహించినది. అది 'గైసరు' లా వేడి నీటి ఊటలా ఆకసం అంటేటట్లు గబుక్కున వస్తూవుండేది.

అతనికున్న అపారజ్ఞానం ఆ పాశ్చాత్య స్త్రీలను ఆశ్చర్యంలో ముంచివేసి అతని ద్వేషానికి వాళ్లలో కొందరు ఒణికిపొయ్యారు. ప్రతి భారతీయ యువకుడు ఇల్లాగే ఆంగ్లేయులను ద్వేషిస్తున్నాడా?

నెల్లీ మార్గరెట్టుతో అనేకసార్లు ,,ఎందుకీ రాక్షసుణ్ణి కూడా తీసుకోడం" అని కోపంతో వాదించింది. మేరీ తప్ప తక్కిన వాళ్ళు ఆమె వాదాన్ని బలపరచారు. కాని మార్గరెట్టు చిరునవ్వు నవ్వుతూ.

నా ప్రియబాలికల్లారా! నాకు చాలంపేట గళ్ళో ఒక దీక్ష అంతరాత్మలోంచి ప్రశ్నించింది. రెండు జాతుల్లు పొత్తుతో ఆ భావము సత్యమైనదా? కాదా? అని భగవంతుని ప్రశ్నించుకున్నాను ఈ విషయం యోచిస్తూ గాంధీమహాత్మునకు వ్రాసుకున్నాను. ఆయన జవాబు— పశ్చాత్తాపపడుతూ—నాకనిపిస్తుంది ఈ బాలకుడు మనల్ని చంపుతాడా? చంపనీ! ఈలాంటి వాళ్ళ ద్వేషానికి మనం ఆహుతి కావడం, ఎంత విచిత్రమైన పవిత్రమైన దానము. ప్రేమతో బలిదానం ఈ ద్వేషాన్ని ఆరికట్టదా?" అని అతిమాతృకమైన చూపుతో దివ్యహాస ప్రశాంతమైన పెదవులతో పలికింది. వెంటనే మేరీ ఆమెను గాఢంగా కౌగిలించుకుంది.

"ప్రియా! నాకున్న అనుమానాలు పటాపంచలు చేశావు. ఈ రాత్రి ఒక రహస్యం నీతో చెప్పి, నా హృదయభారం ఉపశమనం చేసుకుంటాను" అని అన్నది.

శకుంతల వాళ్ళంతా, "ఏమిటీ వేణీ! గాంధీగారు రహస్యాలు ఉండకూడదన్నారు కాదా?" అని ఒత్తిడి చేశాడు. చిరునవ్వు నవ్వుతూ కొంచెం తొందరపడకూడదు. స్పృశించని ఆలోచనలు అప్పుడే వ్యక్తం చేయలేము. అది సరేగాని నాన్నగారు! అని మార్గరెట్టు ప్రక్క చూసింది. నవ్వుతూ "అలాగే వేణీ!"

అంటూ నవ్వుతూ పరిహాసం ఆడాడు, విశ్వేశ్వరరావు వాళ్ళ నాన్నగారి పిలుపు విని గబుక్కున నాన్నగారి దగ్గరకు వెళ్ళాడు

దారి పొడుగునా వేణీ కన్యాకుమారి ఆతని ఎదుట మేఘశకలంలా గోచరిస్తున్నది. ఇప్పుడే కన్పించిన కల్లని గుర్తొచ్చిందా ఆమె రూపం, మాట్లాడుతున్న ఆమె స్వరం మారుమ్రోగించింది, అతని హృదయంలో ఉన్న మధురమైన అల్లరి చేస్తుండగా, తేనెలు కారుతూ, రాగుతుంటూ ఏదో ఒక భావం, ఏదో ఒక కోరిక, ఏదో ఒక అనుభూతి!

వేణీ నాట్యం, వేణీ పాటలు, వేణీ వచనం, వేణీ నడక, వేణీ శిల్పకళ...... ఆమె భారతీయ శిల్పానికి [illegible] ప్రతిరూపం [illegible] లోకి ప్రవేశించి

"ఎందుకు ఈ సౌందర్యానికే ఆమె [illegible] ఆ హిందూ శిల్పకళా సౌందర్యానికి ఆరాధకుడై, ఎవరి [illegible] మహా శిల్పసౌందర్యాన్ని సోపానించ లేనని అధికారం సంపాదించడానికి?

"నాకు ఈ కీర్తి త్రిలోక సంచారం వద్దే! వాళ్ళతో పాటు నా దేశ సౌభాగ్యం ఉంటే చాలు! దేశంలోని నవనాగరికులు, దేశ యువతుల మహా సౌభాగ్యమైన అభినయమూ నాట్యమూ నేర్పాలి [illegible]

పోయేటంత పోక ఈ కలిమన్నూ, ఈ బలమున్నూ, ఈ కాగితాలూ, ఈ పూలతోటలూ, ఈ గిల్లులూ, ఈ మేఘాలూ, నా శిల్పం కూడా తిరస్కరించుకు పోవాలీ.''

ఆ మాటలు విని ఆయన ముఖం వివర్ణమైపోయింది. ఆమె పెదవులు, కళ్ళల్లో, ఎటువంటో విరసకు పోయాయి.

మాట్లాడితే అందరూ బల్లమీద గట్టిగా నవ్వుతూ ... ...

వాళ్ళతో సంస్కృతం తనకెంత సిగ్గు తెచ్చిందో? వాళ్ళను బాధపెట్ట లేక పోయినాడు. వాళ్ళకు అంత నీవేం అమ్మేసికున్నావు? వాళ్ళ నవ్వులూ సిగ్గుల్లో పిచ్చివాళ్ళు. ఒళ్ళు నాట్యం చేస్తూ కూడా నిర్లక్ష్యంతో ఆగమూ, అంగమూ, ఆనందమూ పంచి చెప్పాడే, ఏం చెప్పాడో ఏం అయిపోయింది?

మేనకల్లో కన్నె మంత్రం వేసినట్లు తప్పించుకో? తిరుగుతూ గొంతుకతో కబుర్లు చెబుతోంటే, ఏదో మనసుతో శాంతంతో, గాఢ సంతోషంతో, విన్నాను కబుర్లు... ...

ఇప్పటికే అర్థం జరిగిన ఒక విషయం ఒళ్ళు జల్లు. జల్లుమనిపిస్తుంటే; ఆలోచన తోపు, తపస్వి విరిగిపోయిన శిల్పం, అనిమాధుర్యంగా వరిస్తూ, నా కళ్ళలో శిల్పం అర్పించిన మాట నిజం. ఆ రాత్రి వెన్నెల్లో తపస్వి బసవణ్ణ తెలుసుకున్నా, తనకళ్ళు చమరించినమాట నిజం. ఆ సన్నని ఉత్తమ శిల్పం ... ఒక చిన్నశిల్పంలా అయిపోయిన నా ... ... ఆమేనక... ... కూడా చేతులు వేసి..... వెన్నెల్లో శివునిలా నిలబడ్డావు పార్వతికోసమా ... అని ... ... ఆమె హృదయం తొలగతుంటే ... ఒక నిమిషం,... కేవలం,... దక్కను వచ్చి నిలు మున్నది... తనలో ... పలకరాలు, ఒళ్ళుపోసి, హృదయంలో మత్తు... ఏమో

ఏమో...అతి అతి భావాలు! వీళ్లు నైరాశ్య-తియ్యని పాటలతో మోహం పెట్టి, తమమంత్రములో పడవేసుకొని, రక్తం పీల్చి గిర్కుడాకినీ వదిలేలా?

ఆమెకి?—ఏమి ఆమె అందం,...ఎందుకు వాళ్ళని తిట్టుకోడం,

„ఓయి వెర్రి మొగాడు విశ్వేశ్వరరావూ! నువ్వు వట్టి వాజమ్మవు. నీ అగ్ని చల్లారింది! నీ హృదయం చచ్చింది. నీ అభిమానం అధోగతిపాలయింది_నీ దేశభక్తి కుళ్ళి-పోయింది_ ఛీ...ఏదీ, నెత్తి నోరూ బాదుకొని, గాజులు తొడిగించుకొని, వంటచెయ్యి, జుట్టునూర్చు, దద్దునూర్చు! ”

„మేరీ చిన్నఫోటో బాగా తీశావే_ ఏమిటే అతగా పరికిస్తున్నావు ఆ విశ్వేశ్వరరావు బొమ్మను? ' అని నెల్లీ మేరీని పలకరించింది.

వాళ్లంతా మధురదేవాలయం చూస్తున్నారు. తిరుమలనాయకుని మహాభవనం చూశారు. మండపం చూశారు. తెప్పకులం చూశారు. మేల గోపురాలు పరిశీలించారు.

మీనాక్షి సుందరేశ్వరులుండే లోనిమంటపంలోని విగ్రహాలని సందర్శిస్తున్నారు. అంగి అంగి స్పర్శమూర్తియైన శారదాదేవి విగ్రహం కడకు వచ్చారు. ఆ విగ్రహంయొక్క చిత్రం ఓటి_ విశ్వేశ్వరరావు_ చక్కని రేఖాచిత్రంగా, తన స్కెచ్ పుస్తకంలో వ్రాసుకొని ఉన్నాడు. ఆ రేఖాచిత్రం చాలా అందంగా చిత్రించినాడు. „ఆ చిత్రం అందుతో పాటు తనూ ఈ విగ్రహంచూస్తే జ్ఞాపకంరాగా అతనికి తెలియకుండా నేను తీసిన ఆతని ఛాయారూపం, చూస్తున్నాను నెల్లీ!" అన్నది మేరీ. నెల్లీ పకపక నవ్వింది.

„ఓసి నంగనాచీ! నా దగ్గర దాపరికం వద్దు, థియాసఫిస్టులలా, భారతీయులంటే, ప్రేమించడం నేర్చుకున్నావేమిటి?" అన్నది.

"నీ మాటలు విపరీతంగా వున్నాయి నెల్లీ!

"నిన్ను నేను జాగ్రత్తగా రక్షిస్తున్నాను. ఒకటితే మళ్ళీ ఇది పగలే, ఎంతటి యువకులతోనో జాగ్రత్తగా మాత్రం సరదాగా గడిపావు. ఒక్కొక్కర్ని ప్రేమిస్తున్నా వనుకొన్నావు. అల్లాగేనా, ఈ విశ్వేశ్వరరావు గారెవ్వరు?

"నెల్లీ! నీకు ఈ జన్మలో కోళాకోళంగుండా పోయేది ఎప్పుడే?

తిరిగి వాళ్ళంతా రహదారి బంగళాకు జేరుకున్నారు.

నెల్లీ మళ్ళా మేరీని ఒంటరిగా కలుసుకొని, "మేరీ! నువ్వు మార్జితో ఏమి మాట్లాడింది నాకు తెలియకపోయినా, నేను ఊహించుకోలేక పోలేదు. మార్జి జాతికి జాతికీ ఎంత భేదా లేవని వాదించినా, ఒక కథం లాంటి వాదన నేను ఒప్పుకోను, స్త్రీ పురుష సంబంధం విషయంలో మనిద్దరి కోటి నాయకత్వం ఏమీ నన్ను ఒప్పించలేవు" అని తీవ్రముగా వాదించింది

"ఇప్పుడు నీ సలహా అనవసరమే మొదట్నించి నెల్లీ? నువ్వు కాదనా కూడనా వాదిస్తావు అంటావా? అయితే నీ వాదన నీకే అప్పజెప్తాను. సాధారణ హీనవిషయాలలో, జాతిభేదాలు నాకు అభ్యంతరం లేదుగాని, ఉత్తమమైన కళలవిషయంలో, స్త్రీ పురుషసంబంధాల విషయంలో, భగవంతుని విషయంలో, జాతిగుణభేదాలు ఎంతమాత్రమూ ఉండకూడదని నా పట్టువాదన. అంతే అంటుంది మార్జి. అది కాకుండా నేనొకరహస్యం మార్జితో విన్నాను అదేమిటో విను: విశ్వేశ్వరరావు గట్టి దేశభక్తి అని అనుకొని, అతి ద్వేషప్రాగల్భ్యం కలవాడై ఉన్నాడు.

మహాత్ముని ఆదేశప్రకారం, ఆ యువకుడికి మనం, అహింసామహావ్రత దీక్షనివ్వాలి అని నేను మార్జితో చెప్పితే, ఆమె ఎంతో సంతోషంతో శాబాష్ అన్నది. అదే ఈనాటిసంగతి— నీకు తృప్తి అయిందా?"

"ఏమిచేశారు మాకు? అతను మరి కాస్త కోపంతో మండిపోయాడు, మీరు వాడిదారిని వాణ్ణిపోనీక గాంధీ అంతవాడు చేతులేని పిచ్చిపిచ్చి పనులు, చేయబోయి, పీకలమీదకు తెచ్చుకుంటారు,"

౧౦

మధురనుంచి యాత్రలు సాగించుకుంటూ వారు చెన్నపట్టణం చేరుకున్నారు. అక్కడ మైలాపూరు కపాలేశ్వరాలయాన్ని చూచారు. ఆదేవాలయంలో విశ్వేశ్వరరావు శిల్పను ఎక్కువగా [illegible] ఇన్నాడు. నెల్లి [illegible] చూచి పరిపోసంగా [illegible] సర్వేంగి. ఆ [illegible] విశ్వేశ్వరరావు చూచాడు. దానిభావమూ గ్రహించాడు. మనస్సులో ఉప్పొంగిపోయాడు.

విశ్వేశ్వరరావును చూడగానే మేరిగుండె కొట్టుకుంది. మార్గరెట్టు ఆనందంతో విశ్వేశ్వరరావును బహూకరించి, తనతోరమ్మని ఆహ్వానించింది.

ఆ గుడిచూస్తున్నంతసేపూ, విశ్వేశ్వరరావుకూ మార్గరెట్టుకు భారతీయ జీవితాన్ని గురించి వాదోపవాదాలు పెరిగాయి

భారతీయులు అఖండ పరిశ్రమంచేసి శుభ్రజీవితం అలవాటు చేసుకోకపోతే ఈ ఉత్కృష్టజాతిఅంతా, నశించిపోగలదు అని మార్గరెట్టు.

ఈ హీనస్థితికి కారణం ఆంగ్లేయులే అనిన్నీ దేశాన్ని పీల్చిపిప్పిచేస్తే ఈలాంటి జీవితం తమకు వచ్చిందనీ, అతని వాదన:

అక్కణ్ణుంచి, అందరూ, కలిసి, 'కానమాలరా' హోటలుకు వెళ్ళారు. అందరూ తమ గదులకు దుస్తులుమార్చుకొనేందుకు పోయారు. హోటలువాకిలిలో మార్గరెట్టూ విశ్వేశ్వరరావూ వాదించుకుంటూ కూచున్నారు

"మీరు హిందూదేశ క్షేమమే నిజంగా కోరేవారైతే అందుకోసం అకే లండనులో 'భారతీయ సంపూర్ణ స్వరాజ్య సమితి' ప్రారంభించి పని

చేస్తున్నవారనుకుంటే, మీవాళ్ళంతా సంపూర్ణస్వాతంత్ర్యం ఇచ్చి వెళ్ళేందుకు ఎందుకు ప్రయత్నం చేయరు?

"ఏమండీ? అందరూ ఒక ఉద్దేశం కలవాళ్ళవుతారా? మా దేశం మొత్తంమీద, ఏ వేయిమందిలో, ఈ క్షణమే భరతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలనేవాళ్లు ఉన్నారు. పదిహేలమంది ఏ కొద్దిసంవత్సరాలల్లోనో. ఇవ్వవచ్చుననే వాళ్లున్నారు. అసలు ఎప్పటికీ ఇవ్వరాదనేవాళ్ళు కోట్లు."

"అందుకనే దబ్బర, 'దవేందరిలోకం' అన్నట్లు, భరతదేశపు మాష్టిరయొక్క బరువూ బలమూ చూపిస్తేనే మీ వాళ్ళు లొంగుతారని మా నమ్మకం."

"అలాంటివాళ్ళు ఏ లక్షో రెండు లక్షలోగా వుండేది"

"తక్కినవాళ్ళంతా, భరతదేశంపట్టిక ఉన్నన్నాళ్ళూ ఆంగ్లేయపాద ధూళి శిరస్సున ధరించేభాగ్యం కాలి అని నమ్మేవాళ్ళనా మీ వుద్దేశం?"

"అదికాదయ్యా, అహింసాధర్మంవల్ల సంపూర్ణస్వరాజ్యం స్థాపించాలి అని నమ్మేవాళ్లు."

"అయితే ఏవి? వారిపనులు, వారిఫలసిద్ధి?"

"నమ్మడానికి, నమ్మకానికి తగినట్లు జీవితాన్ని అనుసరించేటట్లు, చేయగలశక్తి ఉండడానికీ, ఎంతో దూరం వుంది. ఆ దూరం క్షణక్షణమూ మహాత్ముని సాయుజ్యంకింద తగ్గించుకుంటున్నారు భారతీయ ప్రజాలోకము"

"ఓహోహో! ఇదిమాకు ఒక ఆంగ్లస్త్రీ బోధించడం!"

"హేళన ఎందుకు వీరపురుషులుగారూ? నా జీవితసర్వస్వమూతో నమ్మినవిషయం అది. అది నా బోధకాదు. మహాత్ముణ్ణి నేను అర్థంచేసుకున్నరీతి అది"

ఆమె మాటలలోని నిర్మలత్వమూ ఆమె కళ్ళల్లోని నిశ్చలత్వమూ, ఆమె దరహాసంలోని కరుణామయత్వమూ, అతనికి సిగ్గుపుట్టించాయి.

„క్షమించండి మార్గరెట్టుగారూ? నాలోని ఆవేశంచేత అన్నమాటలు మీ వ్యక్తిత్వపు పావిత్ర్యమూ నాకు సంపూర్ణముగా ద్యోతకము అయ్యింది. అహింసవల్ల లోకంలో, శాంతి అవతరిస్తుందని అనుకోవడం శుద్ధ వెఱ్ఱి అని నా నమ్మకం. అహింసా తత్వార్థమూ, దాని తర్కమూ, జ్ఞానమూ నాకేమాత్రమూ హృదయానికి పట్టలేదు. ద్వంద్వాతీతుడైన భగవంతునికి ద్వంద్వాలు ఉండవని మీరూ నమ్ముతారుకదా! అల్లాంటప్పుడు భగవంతుడు అహింసా స్వరూపుడని వాదించడం ఏమిటి?"

„అది కాదయ్యా! భగవంతుడు ద్వంద్వాతీతుడనే, శ్రీ మహాత్మాజీ కూడా చెప్పేది. సిద్ధి బొందినవాడూ, భగవంతునిలో లీనమైనవాడూ అయినవాడు సిద్ధుడు. సాధకుడు ప్రపంచంలో ఉన్నవాడు.

ప్రపంచంలో ఉన్నవాళ్ళకు ద్వంద్వాలలో ఒకటి మంచిది ఒకటి చెడుగు. వెలుగు మంచిది చీకటి బాధ. ఆ వెలుగుయొక్క తత్వం ప్రేమ, విశ్వేశ్వరరావుగారూ?..."

„ఈ సిద్ధాంతాలన్నీ వింటున్నా నాకు నవ్వొస్తుంది. అందులో మా వేదాంతాలలో పుట్టినవి కావని మీరు ఎలా తెలుసుకోగలరు?"

„ఇదివరదాకా పంటకురాని భూములు, ఎరువువేసి దున్నితే, ఏలాంటి పంటవేసినా, అద్భుతం — పండదటయ్యా?"

అక్కణ్ణుంచి విశ్వేశ్వరరావు విడిదికి చక్కా పోయాడు.

౧౧

వాళ్ళతో ఆంధ్రదేశం అంతాతిరిగి, తన ఊరుకూడా వాళ్ళనుతీసికొని వెళ్ళినాడు విశ్వేశ్వరుడు.

ద్వేషము అనుకుంటూనే అతడు వాళ్ళిచ్చిన సత్కారమూ ఆతిథ్యమూ వర్ణనాతీతమైనాయి. విశ్వేశ్వరరావు తల్లితో వాళ్ళెంతో ప్రేమతో వ్యవహరించారు. విశ్వేశ్వరరావు తల్లి వాళ్ళను హృదయాని కద్దుకుంది.

ఆమె సత్సంగంలో చేరడంవల్ల తన పూర్వాచార పరాయణత్వాన్ని దయాల్ బాగు పవిత్ర భూములలో ప్రేమగురునికే సమర్పించిన మహి- సర్వదా భజనా, ధ్యానములలో భగవంతుని అర్చించే భక్తురాలు.

ఆమెకు ఈ ఆంగ్ల స్త్రీలు తన యింటికి రావడం పరమసంతోషమైనది. ఆమెను ఆ ఆంగ్లవనితా సమూహము హృదయమార ప్రేమించినది.

మేరీ టెంపిల్ ఆమెతో విశ్వేశ్వరరావును దగ్గర ఉంచుకొని, అతడు భాషాంతరీకరణం చేస్తూండగా, విశ్వేశ్వరరావు బాల్యచరిత్రం అంతా అడిగి తెలుసుకొంది. విశ్వేశ్వరుని జైలు కష్టాలు అతని సహజప్రేమ హృదయమూ, అతడు ఎల్లప్పుడూ ఏదో యోచిస్తూండగా, హరిజనులకు చేసిన సేవా, ఇంకా ఇంకా ఎన్నో తెలుసుకుంది. తాను భారతీయ జీవనంలోని అద్భుతఘట్టాలు దర్శించిన చిత్రాలు ఆమెకు చూపించింది. చిన్నవాటిఫోటోలు, రెండు ఆమె నడిగి తీసుకొని దాచుకుంది. అవి ప్రతియూరోపా, అతని కవిత్వ గీతాలతో అతని వివిధ కళలను చిత్రించుకున్నది ఆ బొమ్మలు ఎవ్వరికీ చూపించలేదు.

× × × × × ×

ఆంధ్రదేశమంతా తిరిగి వాళ్ళు భువనేశ్వరము చేరుకున్నారు. భువనేశ్వరములో విశ్వేశ్వరుడు తాను చిత్రించిన „[illegible]" అను చిత్రమును ఆంగ్ల స్త్రీ మండలాకి చూపించాడు.

వాళ్ళు ఆ బొమ్మను చూచి భయపడి పోయారు. వాళ్ళు అతని హృదయంలో ఎంత ద్వేషమూ, ఎంత క్రోధమూ, ఎంతహింస, కూడగట్టుకొని పేరుకుపోయిందో, చూచి గజ గజ లాడారు. మేరీటెంపిల్ కళ్ళవెంట

బొటబొట వదవోరు చుక్కలు రాలినవి- ఆమె అన్నది- "నన్నెందుకింత ద్వేషిస్తున్నావు విశ్వేశ్వర్?" అని......

ఆమాటలకు విశ్వేశ్వరుడు ఎంతో సిగ్గుపడి పోయాడు- కుంగి పోయాడు- ఆ సిగ్గుతో దహించుకుపోయాడు- ఆమె కంటనీరు సుడులు బోయి, ఆ బిందువులు, అమృతపు చినుకులై, అతనిహృదయాన్ని దహించి వేసినవి.

అమృతమే కాలకూటమైనది. వాళ్ళఎదుట నిట్టనిలువున, కుంగిపోయిన మోములో కాళ్ళ-తుప్పలుకమ్మిన కళ్ళతో భయంకరదోషి ననుకుంటూ, విశ్వేశ్వరుడు దహించుకు పోయాడు......

ఎవ్వరూ మాట్లాడలేదు. గబ గబ మేకీ, గదిలోనికి పారిపోయింది. చురచుర విశ్వేశ్వరరావును అతి క్రోధంతో చూచి నెల్లీ ఆ బాలికవెనకాలే, వెళ్లబోతే మార్గరెట్టు ఆమెను కనుసన్నలతో ఆపుచేపింది.

చేతులు కట్టుకొని తూలుతూ విశ్వేశ్వరుడు తన బసకు వెళ్ళి పోయాడు.......

అతనిలో గాలి దుమారాలు లేగాయి.

ఆదుమారాలను అణిచివేస్తూ ఆమెకంటి బిందువులజడి, గాలివాన ఆగ్యింది.

ఆ సాయంత్రందాకా, విశ్వేశ్వరుడు తిండితినకుండా, తన బసలోనే పండుకొని ఉన్నాడు. అతనిచుట్టూ చీకట్లు అలుముకొన్నాయి. అతనిలో చీకట్లు గడ్డ కట్టుకుపోయినవి. అతని రక్తప్రవాహం పూర్తిగా ఆగిపోయినట్లయింది.

ఆ సాయంకాలపు ధూప్ ఛాంహోలో మెల్లగా అడుగులువేస్తూ ఒంటరిగా విశ్వేశ్వరరావు తల వాల్చికొని, వరకు రామేశ్వర దేవాలయానికి

పోయి వెలుగువెనక నీడరూపం (సిల్‌హౌటీ) గా కనబడే. అగుడినిచూస్తూ చూచీ చూడనిచూపులతో చతికిలంబడి ఉన్నాడు.

ఇంతలో చీకటి ఎక్కువౌతూ ఉన్న ఆ సంధ్యలో అతని బుజంమీద ఒక చల్లనిహస్తం. ఆ హస్తము ఒక పావురము ఒక బురుజుమీద వాలినట్లు వాలింది.

అతని ఒళ్ళు మరుపులలో తూలింది. అతడు జలదరించి పోయాడు. అతనిహృదయం కరడు తనలోంచి కరిగిపోయింది.

అతడు నెమ్మదిగా వెనక్కుతిరిగాడు అతనివెనక మెరిసిపోయే నక్షత్రాల్లాంటి కళ్ళతో తన్ను కల కల చూపులుచూస్తూ మేరీటెంపిల్ కూచునివుంది.

ఏదో మత్తువిడిచినవానిలా చటుక్కున విశ్వేశ్వరుడు ఆమెవైపుకు మరలి ఆమె రెండుచేతులూ తన చేతులతో అదిమి పట్టుకు,

“మేరీ! మేరీ! నువ్వు నా జీవితంలోకి ఎందుకు ప్రత్యక్షమయ్యావు. నా ప్రేమ విశ్వాలనుపొర్లి. శూన్యాలు ఆక్రమిస్తూంది.........నన్ను నువ్వు ప్రేమించగలవా?” అని ఆమెఎదుట తలవంచినాడు అతని ప్రేమకు ఆమె కరిగిపోయింది.

“ఎందుకు ప్రేమించలేను?”

“నిజంగా, నిజంగా!!!”

ఆమెను అతివేగంతో తన కౌగిలిలోకి లాక్కున్నాడు.......

ఆమె అతని కౌగిలింతలో వివశయైపోయినది ఆమె అతనిమోమును అగాధప్రేమతో చూచినది

అతడామె పెదవులనుండి దివ్యమైన నిర్మలమైన దీర్ఘమైన ముద్దు గొన్నాడు.

ఆమె కనకాంబరకాంతిరూపమైన, గంధరాజపుష్పపరీమళాత్మకమైన వేదనాతీతమైన, మహాపవిత్రమైన ముద్దు నాతనికి వదమిచ్చినది...

"ఆ నృత్యమూర్తివడ రాగమూర్తివైన నిన్ను చూసినప్పుడే, నా మనస్సు, నా ప్రాణము నీకు అంజలి ఘటించాయి శారదీయుడా!"

"ఇది నిజమా మేరీ గాలిగా! నా దివ్యరాజ్ఞీ! ఆంగ్లేయయువతి ఈ దీనుణ్ణి ప్రేమించటం అసంభవం కాదా? కేవలం మహాస్వప్నం అనుకుంటున్నాను."

"నా రాజా! నా ప్రాణేశ్వరీ! నీ హేళన నిన్నింకా వదలలేమా?"

"హేళనకాదు మేరీ ప్రియతమా! హేళనా! ఈ పరమరామణీయ రత్నాన్ని, ఈ ప్రథమరాత్రి క్షణాల్ని అనుభవ...అనుభూ!"

... ...

ఆ రాత్రి బంగళాలో మార్గరెట్టు వరండాలో పడకకుర్చీమీద కూర్చుని లోపలి గదిలోని జరుగుతున్న వ్యవహారం మేరీ నడుమూ చుట్టూ, చెయ్యి వేసి మేరీ తలవాల్చిన్ని, మార్గరెట్టు ఎదుటకు వచ్చి, ఆమె పాదాలదగ్గర మోకరిల్లాడు.

మార్గరెట్టు బయటినుంచే దివ్యానందము పొందిన దృశ్యం చేస్తుండగా కన్నీటిబిందువులు జారుతూ ఉండగా, "నా హృదయం కోర్కె తీరింది నా బిడ్డలారా!" అంటూ వాళ్ళిద్దరి తలమీదా, రెండు చేతులూ వేసింది......

౧౨

ఈ వార్త విని ఢిల్లీ భూమిమీద ఫట్ ఫట్మని చప్పుడుచేస్తూ ఉండగా జోళ్ళపాదాలతో గబగబ, ధడధడ, అతికోపంగా వాదించింది.

"నేను ఒప్పుకోను. ఈ వ్యవహారాన్ని పళ్ళతో గోళ్ళతో పీకి చీల్చి చెండాడుతాను. ఈ సంయోగం కానివ్వను, మేరీ - గాడ్డామను ఈ క్షణం

వాళ్ళిస్తాను కోర్టుల్లో దెబ్బలాడతాను. ఆంగ్లప్రభుత్వానికి విజ్ఞప్తి పెట్టి అడ్డగిస్తాను. సిగ్గు! సిగ్గు!" అని అల్లరి చేసింది. ఘొల్లున ఏడ్చింది. పక్కమీదపడి దొర్లింది.

మార్గరెట్టు ఆమెను చూచి, ఆమె పక్కనే మంచంమీద కూచుని, ఆమెను తన కౌగిలిలోనికి తీసికొని గట్టిగా హృదయానికి కదుముకొని, ప్రేమార్ద్రకంఠంతో, "నెల్లీ! నీకు హిస్టీరియా వస్తోంది. ఇంత నీవు అల్లరి చేయడానికి బదులు ఆనందంతో ఉప్పొంగిపోవలసింది — ఇటువంటి సంవిధానము [illegible]! వందలకొద్ది సంవత్సరాలు, భారతీయ జాతియువతను, ఐరోపావాళ్ళు పిచ్చిపిచ్చి చేసిన [illegible] ఇలాంటి [illegible] నిష్కళంకంగా [illegible]" అని అన్నది.

నెల్లీ రౌద్రంతో లేచి నుంచుని "నీ వెర్రి సానుభూతి ఇక చాలించు. నీకు తెలిసిన [illegible] చేత, అలాంటి దుష్టసందర్భం ప్రాప్తించింది. నీవు పట్టి మొండితనంలో [illegible] ఈ [illegible]. బడాయికోరువాళ్ళు! [illegible] మా ఆంగ్లజాతికి తీరని కళంకము అవమానము తెచ్చిపెడుతున్నారు. ఛీ! నీ దివ్యమైన సౌందర్యమైనా, అందమైన దేహమైనా, నీ గౌరవాన్ని నాశనం చేసే కళ్ళలో కూడా [illegible]? గాఢమైన [illegible], నీలో ఎక్కడో!, నీలాంటి [illegible] మనజాతికి చెందిన అమెరికా స్త్రీలు [illegible] వితంతువులను సముద్ధరింప చేస్తారు" అని [illegible].

మార్గరెట్టు ఆ మాటలను పక్కనపెట్టి నెల్లీ తన [illegible], బొంబాయి చేరినది. ఆ వెంటనే బొంబాయిలో గల స్టీమరుమీద ఇంగ్లండుకు వెళ్ళిపోయినది.

లక్ష్మణరావు [illegible] మేరీని కౌగిలించుకొని "నీవు అద్భుతమైన బాలికవు మేరీ! భగవంతుడు నీ నూతన జీవనాన్ని సుఖప్రదంగా ఆశీర్వదించును గాక" అని ఆమె మూర్ధము మూర్కొన్నారు.

౧౩

"మార్జి! ఇంగ్లీషుభార్యతో కాపురం చేయడానికి తగినధనం లేదు. సంపాదించే మార్గాలూ లేవు"

"ఓయి వెర్రివాడా! మేము భారతీయస్త్రీల మవుతున్నాము నీలో ఐక్యమయిపోయే సరికి నీకు ఏలా అందం చేస్తుందో చూస్తూ ఉండు. ఆమెకు సాలుకు మూడువేల పౌనుల రాబడివచ్చే ఆస్తి ఉంది. అది ఆమె స్వంతం. తక్కిన ఆస్తి తనకు అక్కరలేదంటున్నదట!"

"నేను సాలుకు వెయ్యిరూపాయలు మాత్రమే తెచ్చుకోగలను. ఆమె సాలుకు నలభైవేలరూపాయలు తెస్తే ఏలాగు? దరిద్రునకు వివాహంధర్మమా మార్జీ!"

"ఓయి వెర్రివాడా! ప్రేమ పెన్నిధానం, ధనం కాదు— నువ్వు అహింసా వ్రతాచరణము చేయడమే పదివేలు— ఇన్ని శతాబ్దాలనుంచి దోచుకొన్న ధనం మేము మీకు ఎన్నిరకాలుగా తిరిగి ఇవ్వాలో!"

విశ్వేశ్వరుని ప్రేమ, మహాకావ్యమై లోకమోహనమైంది—

ఆంగ్లయువతులు, ఆంగ్లయువకులకడనుండి, ప్రేమను ఈ అద్భుత స్వరూపంతో చూరగొనియుండరు—

ఆమెను ఒకరోజున పద్మాలు చెక్కిన పీఠంమీద అధివసింపజేసి, పది వేల పూవులతో పూజించినాడు విశ్వేశ్వరుడు.

అందాలు పుణికిపుచ్చుకున్న చీరలు ఖరీదుకు కొని తెచ్చి, ఆమెను ధరింపజేసి ఆమెకడ మోకరిల్లాడు—

అతని కళ్ళలోని పూజ ఉదయసూర్యుని వర్ణాలులా, అలిమివేసినది.

"నీ సౌష్ఠవమూర్తిత్వానికి కాదు. నీ స్నిగ్ధగాలికాత్వానికి కాదు. నీ హిమస్వచ్ఛ శరీరకాంతికి కాదు. నీ ఆంగ్లవర్జను పాతిత్యానికి కాదు, నీ

దివ్య సౌందర్యానికి కాదు, మేరీ! నిన్ను నేను పూజించేది. నువ్వు నా జీవివి! నా మోక్షానివి నా నిశ్వాసవు.

“నిన్ను ముద్దుపెట్టుకొని నీకు వల్లతనము ఇస్తానేమో నన్న భయం...

“నువ్వొకలగా మాయంకావుగదా? నువ్వు నా స్వప్నమూర్తివు కావు కదా?”

“ఇవాళ్టి ఈ ద్వేషం నా హృదయంలో వున్నందుకు ఫలితానివా? నన్ను ద్వేషరహితుణ్ణి చేయడానికి వేంచేసిన దివ్యసాన్నిధ్యానివా?”

అతడు పట్టుశాలీ పొందూరు ధోవతి ధరించి, పొందూరు లాల్చీ ధరించి ఆమెకడకు వచ్చినప్పుడల్లా, ఆమె చిన్ననగవుతో, అతన్నివచ్చి కంఠము బిగియాగగా బాహువులతో చుట్టివేసేది.

అతని విశాలఫాలంలో వేదఋక్కులు పనసలు పాడుతున్నవని ఆమె అనుకొనేది.

అతని కళ్ళల్లో పరమకారుణికుడైన బుద్ధభగవానుని శాంతకాంతులు పుంజీభూతాలయి గర్జనిస్తున్నవని ఆమె వశీకృతయ్యేది.

అతనిమూర్తిలో గ్రీసుదేశపు అపోలో ప్రతిఫలించలేదు. సర్వ సౌందర్యరూపాలు పోగుచేసుకొన్న భారతీయ దివ్యమూర్తి ప్రత్యక్షమయ్యేవాడు.

“మీ భగవత్సేవానికి నేను నూతనయాత్రికురాలిని స్వామీ! నా చేయి పట్టుకుని ఈ దివ్యజ్యోత్స్నలో నడిపించుకుపో” అని ఆమె అన్నది.

వారిద్దరూ ఒంటరిగా ఉన్నంతసేపూ ఆమె అతని ఒళ్ళో ఉండవలసినదే! వారి హృదయాలు రెండు ప్రవాహాలలాగు ప్రగీతాలు కావలసినదే.

౧౪

మేరీ తక్కిన వారితో ఇంగ్లండుకు వెళ్ళి తన వ్యాపారాలన్నీ సర్దుకొని తిరిగి వచ్చేటట్లూ అంతవరకూ విశ్వేశ్వరుడు శివగామిను ఆశ్రమంలో వుండేటట్లూ ఏర్పాటు చేసుకొన్నారు.

మేరీ, మార్గరెట్లు మొదలయిన వాళ్ళతో బొంబాయి కెళ్ళిపోయింది. ఒంటిగా పాతాళలోకానికి పోయినవానిలా ఉస్సురంటూ ఆశ్రమంలో ఉన్నాడు విశ్వేశ్వరుడు.

అతి వేగంగా అతి సున్నితంగా, యిరువది నాలుగురకాల దారం వడకడం నేర్పుగా ప్రారంభించాడు.

అతిశ్రద్ధతో ఇంకో చిత్రం ప్రారంభించాడు మరల. ఉజ్జ్వలరూపమైన భారతస్వాతంత్ర్య మూర్తియైన శాంతిదేవియొక్క చిత్రము. సర్వశక్తి సమన్వితయైన సర్వ శ్రేయోభిలాషయైన, పరమ ప్రేమమూర్తి! శ్రేయఘనమైన మా పరిభ్రమణం లో ఒక్కొక్క విజయంలో ఒక్కొక్క దివ్యవిధానాన్ని అహింసా స్వరూపమును సరయించుకుంటూ, పోరాటాయుధమైన, గాంధి అహింసా మార్గమును ఆశ్లేషిస్తున్నాడు.

ఆ సాంకేతార్థాన్ని సర్వవిధాలా ఆక్రమించి ప్రకాశితం ఆ చిత్రం మూల్యధన్యము.

ఆ చిత్రం నిరీక్షింపవేగంతో ప్రారంభించిన సాగరనీలాలు, వంగపండు రాయలు పొటాపంచలాలు

అర్థదివసాలోజూప నాంచారంతట్రం ఒంటిగా ఆశ్రమానికి ఆవలిదూరంలో వున్న ఎత్తైన కొండమీద కూర్చుని విశ్వేశ్వరుడు మేరీదివ్యమూర్తిని ఊహించుకుంటూ పులకిత దేహుడౌతూ, ఈ రెండు నెలలూ ఎట్లా గడపడమా అని ఆలోచించుకుంటూ పరవశమైన హృదయంతో ఉన్నాడు

పడమటి చంద్రుడున్నాడే, సింహాసనంలో పైననే ఉన్నాడు- చంద్రకాంతులూ సంధ్యాకాంతులూ, నిర్మలమంగాతూ వున్నవి-

పట్టుచీరైన చంద్రికాకాంతులలో రెండు చేతులూ అతని మెడను చుట్టుకొన్నవి. అతడు గుండె కొట్టుకోగా వెనక్కు తిరిగాడు ,,మేరీ! నువ్వా?''

,,కాదా, నేను నిజాన్ని పిలిచానా? నిన్ను వదిలి ఇంగ్లండు వెళ్ళలేక పోయాను. రెండు నెలలయి వెనక మార్జి నా వ్యాపారాన్ని సర్ది మన...... మన...వివాహానికి వస్తుందట''

,,ఓహో మేరీ! నీ ప్రతి పనిలోను నీ నెట్లా తగుచును సఖీ!'' వెన్నెల వెలుగు దీప్తి దాల్చినది. ఆశ్రమంలో అందరూ ప్రార్థన చేస్తున్నారు.

గాలివాన

[పాటకథ]

౧

గాలివాన వచ్చి పంటల్ని గట్లులమీద కొక్కొస్తే, ఇళ్ళుకూలిపోయి ఊళ్ళు తలకిందులై ఏళ్ళూ ఊళ్ళూ ఏకమైపోయి, పెలమీళ్ళు మహానదులై కొండవాగులు గోదావరీనదులై, మేఘాలే భూమికి దిగివచ్చి ప్రపంచంలోని సముద్రాలన్నీ ఎత్తివచ్చి, కెరటాలెత్తి, పగబట్టి, అవన్నీ అంబరమూ పాత్తుకు పోయి ప్రళయరుద్రుడు తాండవంచేస్తే, కాలరుద్రుడు గంతులువేస్తే విలయరుద్రుడు వీరాంగం ఆడితే, విరుచుకుపడింది తుపాను శ్రీకాకుళం జిల్లా పైనా కందామా!

ఈ మహోపద్రవం మధ్యనే కాయకల్లోలిగిరిం, గాంధీమహాత్ముని భైరవస్వామివాళ్ళు, అప్పలస్వామి అనే తెలివైన రైతు అన్నమాట నిలబెట్టుకొనే దిట్ట. అసలాయన కావు. పెద్దైన గుణాలనాడు కందామా!

గడచినాటి రైతు నాలు పెట్టిన అప్పలస్వామికి కళ్ళకి ప్రత్యక్షం అయ్యాయి, పడిపోయిన పంటలూ, పాడైపోయిన చేలూ, కూలిపోయిన గోడలు, కొట్టుకుపోయిన ఊళ్ళు, గోలపెడుతున్న ప్రజలు కందామా కాన కందామా—

ఇళ్ళు లేవు వాకిళ్ళు లేవు. గృహాలు పడిపోతే దేహాలు వదిలేసినవాళ్ళు వరదల్లో కొట్టుకుపోయినవారు, ఇదవరదాకా చిన్న నగరకాటకంతో ఎండి

పోయారు జనాలు ఈ వ్యాపారం దివాలా తీసి వాళ్ళ ఇంట్లో దొంగలు పడ్డట్టే అయింది తందానా తానా, తానా తందానా తానా!

అన్నీ చూసిన అప్పలస్వామి తన పెద్ద గాదెలు సముద్రాలుగా పారేశాడు గుండిగల్లో అన్నాలు పెట్టించాడు అండిగల్లో కూరలు వండించాడు. పాత్రల్లో పప్పులూ, బానల్లో పులుసులూ వండించాడు బీదా మాత్రమే కాదు సాదా మాత్రమే కాదు అందరికీ, అబాల గోపాలానికీ, కొద్ది వారికీ గొప్ప వారికీ, ముసలివారికీ మనుమలకి బిడ్డలకి పెద్దలకీ, ఆడవారికీ, మగవారికీ, అష్టాదశ వర్ణాలకీ అన్నమో రామచంద్రా అని వచ్చిన వారందరికీ, సిగ్గు పడినా మొహమాటం పడినా అందరికీ అన్ని విధాలా కనుక్కుని కాశీ అన్న దాతలా పెట్టాడండీ తానా, తానా, తందానా తందానతానా

౧

కామమ్మ అప్పలస్వామి కూతురు అందాలబరిణ, అనురాగాలపోగు పెద్దదయితూ అవడం చేత ఊళ్ళో పంతుల్ని పెట్టి చెప్పించాడు చదువు. రాజ మానగర పంపించాడు పెద్ద చదువు తన శారదేవి కళ్ళతో చూసిన పుస్తకం తప్పకుండా హృదయగతం. గుంట వప్పు ఘటాలల్లా ఉన్న చెవులతో విన్న పాఠం, బుద్ధి గతం: నవ్వితే నవరత్నాలు ఒలుకుతవి; నవకుసుమాలు వర్షాలు కురుస్తవి, తన తీయని కంఠంతో పాటపాడిందా, గోవులు కదలవు, జవ్వ దూడలు మెదలవు. నాగులు ఆడతాయి. నాగులు నృత్యం చేస్తవి. పక్షులు నిలిచి బొమ్మలవుతవి ఆకాశంలో మబ్బులే ఆలకిస్తాయి! అందానా! జయమ్మా!

ఆ అందాలబొమ్మ తుపాను సంగతి వినగానే కాలేజీనుంచి, అన్నపూర్ణలా వచ్చిపడింది చిన్నతనంలో రామమ్మా, నేడు కామేశ్వరి, స్నేహితురాండ్రకు కాముడు, చుట్టాలకు కామం! తందానతానా!

ఆ ఖండం అంతా కాటకంతో మాడిపోతోంది. బియ్యం దొరకటం లేదు. జొన్నలు, చోళ్ళు, సజ్జలు, గంటెలు పండించుకోవాలని లేవో, అవి ఉద్భవించనేలేదో, అవి [illegible] తిండనా! తిండానా!

ఎంతమంది తల్లులు తమ తీపుల అడ్డాలబిడ్డలకు ఆకలి తీర్చడానికి పాలు లేవని, కల్లడిల్లి పోతున్నారో, కుళ్ళి పోతున్నారో, తిండానా తానా, తిండా... నా!

గ్రామ నాయకులు, జిల్లా నాయకులు, దేశ నాయకులు, ఎంతగగ్గోలు పడినా, గంతాలు బద్దలు కొట్టుకొని ఉపన్యాసాలిచ్చినా ధనం కూడబెడుతూ దాక్షిణ్యంతో [illegible] ధర్మం [illegible] కాదు, [illegible] ఆదరించ ఉండో! తానా తానా; తిండానా తానా తానా తానా!

అప్పలస్వామి గాదె ఖాళీ అయింది. పాత్రలు బయట పడ్డాయి. అప్పలస్వామి స్నేహితులూ ఆ బైరాగియ్యా, ముట్టాలు [illegible], చక్కాలు పత్తా దొరకటం, మొగావాటప్తులు మొహాలు చాటు చేసికొన్నారు. రండి బాబూ, బాబూ బాబూ బంగారు బాబూ [illegible]!

ఇంట్లో నగలన్నీ అమ్మాడు, వండిసామానులమ్మాడు, భూములు తనఖా పెట్టి, ఈనాములు కుదువ పెట్టి, విజయనగరం షావుకార్ల వద్ద [illegible], జాజా అంటూ దొరికిన జొన్నలు, చోళ్ళు, గంటెలు, సజ్జలు, వరిగెలు పట్టుకు వచ్చాడా [illegible] అయిన అప్పలస్వామి గారా ఏమీ చూశారా తిండానా తానా!

3

కామేశ్వరి విజయనగరం ఉత్తరాలు రాసి తనతో చదివిన స్నేహితురాళ్లనందరినీ ఒక సంఘంగా కూడమంది, సభ్యురాండ్రను చెర్చ

మంది, సభలు చేయమంది, చందాలు వసూలు చేయమందీ, తండ్రి తందాన తందానా!

జనాభా ఎక్కువ, ధనాలా తక్కువ, తినడానికి కడుపుల సంఖ్య ఎక్కువ. తినడానికి గింజలు తక్కువ; చచ్చినవాళ్ళు చచ్చారు భగవంతుని ఇష్టంలేక చంపగల వారెవరు ? చావగలిగిన వారెవరు అని అమ్మలక్కలందరూ వేదాంతాలాడారు, ఓ అమ్మలారా తందానా, తందానా !

తన ఒంటినున్న నగలు రెండు వేల రూపాయలు వచ్చినవి, అవన్నీ తండ్రికి ఇచ్చింది కామేశ్వరీదేవి తందానా. తందానా!

“ఓ అయ్యా, ఇవి అమ్మి ప్రజలకు పెట్టూ, తిండిలేక మాడుతున్నారు బీద రైతులకు విత్తనాలకు గింజలు లేవు కూలికి సత్తువలేదు.

“ఏ దేశమో పోయి
ఏదైన తేబోతే
నడచి పోలేరయ్యా
గడిచి పోలేదు.”

“ఆకారమే లేని
ఆ చిన్ని కందులకు
పాలెక్కడున్నాయి
బట్టెక్కడున్నాయి
కళ్ళు దించుకు పోవు
తల్లులటు వారంత
తల్లి పిల్లలపాలి
దైవమే మున్నాడు ? ”

అయ్యా నన్ను విజయనగరం పోనీ, ఏమవుతుందో,” అన్నదండి ఆ అమ్మాయి కామేశ్వరీదేవి తందానా !

౮

టిక్కెట్టు లేకుండా ఆడవాళ్ళ పెట్టెలో రైలెక్కిందిరి. టిక్కెట్టు తనిఖీదారు టిక్కెట్టడిగాడు.

"లేవండి బాబూ!"

"నీ వేషం బాగుంది. చదువుకుంటున్నావా?"

"అవునండి"

"ఏం చదువు"

"బి. యస్. సి."

"వాగిరా! నీ పేరు?"

"కామేశ్వరి"

"అల్లాగా కామేశ్వరీ! మరి డబ్బియ్యి. టిక్కెట్టిస్తా!"

"అయ్యా! మా ఊళ్ళో కాటక దేవత కాలుపెట్టడంచేత, కరువు రాక లేక వర్షాలు మానడం చేత విజయనగరంపోయి, పెద్దలకూ పిన్నలకూ, ఉద్యోగులకూ, ఉత్సవాలవారికీ, ధనవంతులకూ గుణవంతులకూ మనవి చేసి ధనమో, ధాన్యమో వసూలు చేద్దామని బయలు దేరానండి" అన్నాది కామేశ్వరి జేపీ తందానా.

"షట్, డామిట్, అది కాదమ్మాయి, అందాల చదుచా! నీ మాట ఎవరు వింటారే? రా! నేను పెద్దల నెంబరినో ఎరుగున్న వాణ్ణి నీకు సహాయం చేయిస్తానన్నాడ డీ, టిక్కెట్టు కలెక్టరు తందానా!

రాజ్యం దివాను నాకెరుక, మహారాజా నాకెరుక, కలక్టరు నాకెరుక ఖామందు నాకెరుక, షాహుకార్లు నాకెరుక, సంస్థానాల్లో నాకెరుక, నాతో రా దివానుగారి దగ్గరకు తీసుకెడతా" నన్నాడండీ టిక్కెట్టు కలెక్టరు తందానా తానా!

రైలు ఆ స్వామి ఆ రోజు సాయంకాలానికైదు గంటలకు విజయ నగరం చేరుకుంది. టిక్కెట్టు కలక్టరు కామేశ్వరిని వెంటబెట్టుకొని, ఒక గుఱ్ఱం బండి కుదిర్చాడు వాడి చేతిలో రూపాయి పెట్టాడు, అయిదు రూపాయల నోటు కొట్టేశాడు. అమ్మాయిని ఎక్కమన్నాడు, తానెక్కడండీ టిక్కెట్టు కలక్టేరూ రంగా !

గుఱ్ఱం మంచి జాతిది. బండివాడు కనుక కళ్ళెం లాగాడు, ఫెక్ ఫెక్, పరుగెత్తింది. పట్నం దాటేటప్పుడు, కన్నాగారిలో కోట పక్కే పరుగెత్తింది; జాతి గుఱ్ఱమండీ తందానా!

కోట దాటింది, తోటలు దాటింది పొలాలకు గాలి విసురు పట్నం కోట్లు పట్టింది. గుఱ్ఱంబండి వేగంగా వెళ్తోంది బండి, దౌడు తీస్తోంది గుఱ్ఱం, జాతి గుఱ్ఱమండీ తందానా నా నా తందానా!

బూచు ఎక్కెట్లా గుఱ్ఱాన్ని తోలుకుపోతున్నాడు. బండివాడు, ఉప్పొంగి పోతున్నాడు టిక్కెట్టు కలక్టరు ఐతే టిక్కెట్టు కలక్టేరు, తందాన తానా!

హహహో! ఆకాయమ్మను భయమేసింది. గుండెల్లో దడుపు పుట్టింది. ఓ కాళీ అన్నపూర్ణా, కంచికామాక్షీ, నన్ను రక్షించు తల్లీ! అని లోన దండాలు పెట్టుకుంది. కామేశ్వరమ్మాయి తందానా, తందానానా, తాన తందానానా!

„సార్ ఇంకా దివానుగారి ఇల్లు ఎంత దూరం?

„ఇదిగో వచ్చాం! ఆపు బండీ!"

బండి ఆగింది, బండినిగూడా టిక్కెట్టు ఇనస్పెక్టరు ఆ అమ్మాయి దిగింది బండి బండివాడు వెంటనే బండితిప్పి గబ గబ వెనక్కితిప్పి విజయ నగరం కి పట్టాడు. అది విజయనగరం దగ్గరైనా కాని నిజంగా సలం అమ్మయ్యో భయమేసింది బంగారు తల్లికి తందానా!

'ఇది ఏమిటండి బాబూ!'

'ఇదే తోట ఆ పక్కనే మేడ, పద. నా చెయ్యిపట్టుకో!'

కాని అమ్మాయి చెయ్యి పట్టుకోలేదు. అప్పుడే ఆమె చెయ్యి గబుక్కున పట్టుకొని, ఒక చిటికెలో గద్ద, కోడి పిల్లను తన్నుకుపోయి నట్లు పొలంలోకి లాక్కు పోయాడు. ఆ అమ్మాయి భయంచేత "ఓ" యని మూర్ఛపోయింది. మా తల్లి కామేశ్వరీ తందానా!

నా బాగుండనుకొని ఆ రాక్షసుడు, రక్తచరుడు, పిశాచి పొలంలోకి, సొమ్ము మూట ఎత్తుక పోయే దొంగలా తీసుకుపోయాడు. వాడి బ్రతుకే నీచమైపోనూ తందానా!

ఆ మూర్ఛలాంటి కళ్ళల్లో, ఆమె ఎరుగని చిక్కుపోయినార్పు, పాలులేని పిల్లగ, పంటలులేని రైతులా, వేకువచూడని కనబడ్డావా, మా తల్లి కామేశ్వరీదేవి కోటమ్మా తందానా!

ఒక్కసారిగా ఆ అమ్మాయికి మెలకువ వచ్చింది. ఏ శక్తి ఆవహించిందో, ఏలా విడిపించుకొందో వాడి కౌగిలింత, కిందికి తిరిగి వాణ్ణి సాగదీసి తొందరగా కొట్టి, ఆ పొలాలలో, గోతుల్లో, గొయ్యల్లో లేడిలా, పరుగెత్తింది. వెనక వాడు, ముందు ఆమె పడవాడ దపవాడ తందానా తందానా తాన తాన తాన తందానా!

ఆమెని, ఆ రాక్షసుడింక అందుకోలేక పోయాడు ఒక లాంతరు వెలిగిస్తూ ఆమె రోడ్డు మీదికి పరుగెత్తిందీ తందానా.

ఇంతలో కారొకటొచ్చి, ఆగు ఆగి, ఒక పెద్ద మనిషి దిగి, "ఎవరమ్మా మీ రున్నారు" దేవుడై అతడూ తందానా

"అయ్యా రక్షించండి, ఆ ఘాతకుడు రైలు... టెక్కట్టు - దివాను - ఇల్లు - ఇక్కడికి అన్నాడు" అందిరగరుస్తూ" మా తల్లి కామేశ్వరీ తందానా!

"అమ్మా నీ పేరు"

"కా...కా...కామేశ్వరండి."

"తల్లీ నువ్వా! చేతి దివాణము. నీ ఉత్తరం అందింది. పక్క ఊళ్ళో పని ఉండి, నువ్వు వస్తావని తొందరగా వస్తున్నా! రైతు బిడ్డా గా తల్లీ! ఈ కాగా ఎక్కడ! చందాలు పదివేలు వసూలు చేసెదము? జమీనారు పదివేలమ్మా" అన్నాడాడి, ఆ అమ్మాయి తియ్యటి మూర్ఛ పోయిందండీ తందానా తందానా! జై జై జై జై! తందాన తాన!

కథ కంచికి, మనం హైదరాబాదండీ తాన తాన తందనానా తానా!

దీపావళి

౧

కటిక చీకటిలో దీపాలు. నల్లటి ఆకాశంలో నక్షత్రాలు కారు చక్కదనం నవ్వితే ముత్యాల దంతవరసలు.

అరుగులమీద దీపాలు. వాకిటిముందర మొగ బొబ్బాసిచెట్లమీద అమరించిన దీపాలు. ఆకాశదీపాలు, ఇళ్ళల్లో దీపాలు. గుళ్ళల్లో దీపాలు రంగు రంగుల మతాబాలు. విదేశీ బాణాసంచాలు, స్వదేశీ బాణాసంచాలు టపాకాయల ఫిరంగిమోతలు చిచ్చుబుడ్లు తూటాలు. తారాజువ్వలు దీపాలవంటిగ వెలుగువర్షం.

నోట్లో వేలుపెట్టుకొని, ఆ దీపాలవెలుగుల్లో మెరిసేకళ్ళతో నిలుచున్న ఆ పుర్వరి అబ్బాయికిమాత్రం దీపావళి లేదు.

౨

పొగ్గుబట్టిన గాలంచా పొట్టిగా చింపిరిజుట్టుతో ఆలుప్పామి నిలయం మట్టికుండతో, నీలి కేరుకూనలిపిన వంటిరంగు వెలుగుతో ఆ పుర్వరి అబ్బాయి నిలిచి విస్తుపోతూ చూస్తూనే ఉన్నాడు అందరికీ బాణాసంచాలు అతనికిమాత్రం లేవు

సాయంత్రందాకా మందుముందుకేసుకొని ఒక్క తాటాకు టపాకాయ గాని, సిసింద్రీగాని, మతాబా అగ్గిపుల్ల గాల, ఆ కుర్రవాడి చేతిలో పెట్టి వినోదించి సంతోషించేందుకు కలవారు ఒకరూ కనిపించలేదు. పాపం నిన్న చిలక్కొట్టుడు టపాకాయలమ్మిన సాహెబు.

..సొంపు బాగా పేలుతాయండీ! బర్మాకీ వాడి ఫిరంగిలాగా వుండాలి. మీకే అయితేసంగీతం ఏమనుకోండి" అని వివరించగా అమ్మగలిగాడు కాని కొనేవాళ్ళకి మ పి [illegible] దానికి [illegible] పేలుతుంటూ, తుపాకుల్లా టపాకాయ కూడా ఆ [illegible] కొంటున్నారు వాడు.

పొద్దున్నుంచి ఇంటికెళ్ళి తిండైనా తినలేదు. ఆ పుష్పగాడు వాళ్ళ [illegible] "ఎవరో [illegible] ఎవ్వడికి [illegible] గంటి గిల్ల కాయలా వచ్చాడు కా." [illegible] అనుకున్నా [illegible] ఆ పిట్టగాడికోసం [illegible] వచ్చిన పుష్ప [illegible].

ఆ సాయంత్రంనుంచీ బందరు వీధుల్లో తిరిగి, ఆ పసిగాడు బస్సు స్టేషన్లో బాగా బాణాసంచా కాల్చి ఒక టపాకాయ [illegible]. ఆ ఇంటిలోని పెద్దలు, ఆడపిల్లలచేత, మగపిల్లలచేత కాల్పించిన బాణసంచాలు మిగిల్చిన [illegible] రూపాయలదాకా ఉంటాయి.

పిల్లల కిల కిల [illegible] పెద్దల నవ్వులూ, గున్నంగొగ్గ [illegible] [illegible] ఆ [illegible] చూడటానికి [illegible] వెళ్ళిన [illegible] పిల్లలూ; వెళితే [illegible] గాడండీ! అవి ఇవ్వండి!" అని అడిగి [illegible] పారేసిన [illegible] ఉన్న [illegible] చూస్తూనే [illegible] చూశాడు. కాని ఒక్క [illegible]

[illegible] ఒళ్ళు [illegible] ఎగిరాయిలా, [illegible] వెలుగుగా [illegible] పొద్దుటి [illegible] చూశాడు.

౩

సాయంత్రం నేను ఆ ఇంటి దగ్గర నిలుచున్నప్పటినుంచీ, ఆ ఇంటి వారి వెనకవాకిడనుండు ఆ అమ్మాయివైపు తీక్ష్ణదృష్టితో చూస్తూనేవుంది. ఆవిడకి [illegible]. చిన్నతనంలో సౌందర్యం [illegible] మురిపాల [illegible], సాంగత్యమెరుగని భర్తృవియోగం సంభవించి ప్రేమ కోసం [illegible] వైధవ్యం [illegible], అలంకారము [illegible] మాత్రం [illegible]. [illegible] వెళ్ళినా, [illegible] వెళ్ళినా, [illegible] వెళ్ళినా, [illegible] వెళ్ళినా, [illegible] ఎప్పుడూ [illegible] స్త్రీ [illegible] ఎప్పుడూ [illegible].

[illegible] గోపాలవిగ్ర[illegible] [illegible].

అపాయంతగింపుంచీ, ఇంటికెదురు గుండాలిలుమన్న ఉత్పరవాళ్ల బ్బాయి— —మీదనుంచి, ఆ కేమాపులు మరలి పోనీకేరు చీకట్లలో కలిసి పోతూ, వెలుగుల్లో మెరిసిపోతూ కదలుతుండగా ఈ కాలిమీదవంగి ఒక మాటూ ఆ కాలిమీదవంగి ఒకమాటూ నిలుచునిఉన్న ఆపాపను, ఆ మెప్పైన యాన్ని, ఆమెశోధననూ, ఇదుముదు అయుసాంతం. లాగేసినట్లు లాగే శాడు.

పంచితే ఒక్కొక్క పిల్లవానికి గాని, పిల్లదానికి గాని, వచ్చిన అయిదు రూపాయల బాణసంచావున్న బుట్టనూ వాడి చేతికిచ్చి, "నాయనా! కాల్చరా!" అందామనుకొన్నది.

„ఓసిపిచ్చివాడా!" అని అందరూ నవ్వరా? ఏమిటీ పిచ్చి ఆలోచన

౪

ఉన్నట్టుండి కళ్ళు తిరిగి ఆకుల్లోవాడు భగ్నమైన ఆశలు కిందకూలినట్లు పడిపోయాడు. ఆ హ్వాగా మహోత్సవంలో అరుగుమీద ఉన్నవాళ్ళెవ్వరికీ, ఆకుల్లోవాడు పడిపోవడం గమనించవలసిన అవసరమే లేకపోయింది. అది పురుషోత్తమ్మ చూసింది. ఒక్కఉదుటున మెట్లన్నీ దిగింది. తృణాసురుణ్ణి పారిమార్చి, భూమిమీద వాలిపోబున శ్రీకృష్ణుణ్ణి ఎత్తుకొన్న యశోద లాగ, పురుషోత్తమ్మ ఆ బాలుణ్ణి ఎత్తుకున్నది: సాకట్లో బల్లమీద పక్కలో పెట్టి ఇంట్లోకి పరుగెత్తుకు వెళ్ళి, వెండిగిన్నెలో ఇంత మజ్జిగపోసి, అందులో ఇంత వేడి వేడన్నం మెత్తగా పిసికి, మెతుకులు పిండి పారేసి, ఆ గిన్నె పట్టుకు చక్కా వచ్చింది.

ఆ పిల్లవాడి నోట్లో ముక్కుముక్క ఆమె పోయడం మొదలు పెట్టింది. ఇదంతా చూస్తూ తెల్లబోయి, వాళ్ళ వాళ్ళెవరూ మాట్లాడలేక

పోయారు అన్నపారం దిగినకొద్దీ ఆ పాపడికి ప్రాణం తెప్పరిల్లి నెమ్మదిగా మెలుకువవచ్చింది.

ఒక ముసలాయన:— ఈ వెధవను తీసుకువచ్చి బల్లమీద పడుకోబెట్టిందేమిటి? పాడుపని!"

ఒకావిడ:- వీడెల్లా వచ్చాడిక్కడికి?

ఒక చిన్నపిల్ల:— మనయింటి ముందర పడిపోతే అత్తయ్య తీసుకొచ్చింది.

ఆవిడ:- మనిషిగట్టుగాని దగ్గిర పడపడి మొట్టుకోవడమేనా? మన పనివాళ్ళ చేతికిస్తే నోట్లో పొయ్యరూ?

ఆయన:- ఈవిడగారికి ఈ పెత్తనమేమిటి?

పురుషోత్తమ్మ ఈ మాటలన్నీ వింటమేలేదు. ఆ కుఱ్ఱవాడు కళ్ళు విప్పేటప్పటికి ఆమె ప్రాణాలు కుదుటపడ్డాయి. చల్లని గాలిలా సంతోషం ఆమె దేహమంతా వ్యాపించింది. „నాయనా? ఇదంతా తాగు" అని ఆగిన్నె వాడిచేతికిచ్చింది.

„ ఇంక వీణ్ణి పంపించు. చీకటిపడిందిగాలు"

„నీ పేరేమిటోరీ నాయనా? ఎవరబ్బాయివి?"

„ మేం మాలవాళ్ళమండి నా పేరు చిట్టిగాడు."

భోంచేసి చెయ్యికడుక్కోవాని వచ్చిన ఇంటి యజమాని, „ వాడిచేతులో రెండు కాసులు పెట్టి పంపించి వేయండి ఎవరైనా ఇల్లాంటివి చూస్తే మనకి అపఖ్యాతి కూడాను" అన్నాడు.

౫

ఇదంతా జరిగి ఏడాదయింది, మళ్ళీ దీపావళి పండుగ వచ్చింది. తాను చిట్టిగాడిని తన గదిలోనికి తీసుకువెళ్ళి వాడిచేతులో రహస్యంగా

రెండు రూపాయలు పెట్టి నాలుగు మతాబులిచ్చి, పంపించిన ఆనాటి సంగతంతా, ఆమెకు జ్ఞప్తికి వచ్చింది. ఆమె కళ్ళు నీళ్ళు చెమరించినవి. చీకటి పడిన దగ్గరనుంచి, దీపాలు వెలిగించు కొంటూ వీధి అరుగుమీద కూర్చుని వీధిలోకి ఇటూఆటూ పదే పదే చూస్తూన్నది. పురుషోత్తమ్మ మూడేళ్ళ మేనగోడలు మొలకు కట్టిన బిళ్ళ ఇటూ అటూ ఆడుతూండగా, తోకలాంటి వాళ్ళు కదిలి పోతూండగా, చేతులాడించు కొంటూ, పురుషోత్తమ్మ దగ్గరకు పరుగెత్తి వచ్చి, "అత్తయ్యా! టపాకాయలంటే, బయమేస్తుంది అత్తా, వాళ్ళూ కాల్తే చక్రాలు చూస్తుకోవూ?" అని పురుషోత్తమ్మ మెడచుట్టూ రెండు చేతులూ పెనవేసింది.

"నా తల్లి! అల్లాగేనమ్మా ఎత్తుకు టానులే," అని అవిడ ఆ బిడ్డను బళ్ళోకి తీసుకొని ఒళ్ళంతా ముద్దు పెట్టుకొంది.

అప్పుడే చీకటి ప్రపంచమంతా రంగురంగుల వెలుగులతో అలంకరించుకొంటోంది. మతాబాలు వెలుగుతున్నై! పటేలుమంటూ టపాకాయలు పేలుతున్నై: అనంత పథాలలో ఉన్న నక్షత్రాల వన్నింటినీ, పోగుచేసి, మళ్ళీ ఆకాశంలోకి వదులు చున్నారా! అన్నట్లు వేసు తూటాలు జాజ్వల్య మయిపోతున్నై. ఇంతట్లో చిట్టిగాడు దీపావళి పొట్లాలు పట్టుకువచ్చి నెమ్మదిగా ఆవిడ దగ్గర పెట్టాడు

బీదవాళ్ళకు దీపావళి పొట్లాలే మతాబులు, కాకరపువ్వొత్తులు, టపాకాయలు, తూటాలున్నూ! ఇంక తాడిచెట్టు గుబకలు పోగుచేసి, కాల్చి బొగ్గుచేసి, గుడ్డలో పోసి పొట్లంకిందచుట్టి పైన దారాసి, తాటిమ్మని గుబ్బలు కందచీరి, మధ్యన ఆ పొట్లం పెట్టి. నిప్పులుపోసి బాగా రాజేసినతరువాత దాన్ని తిప్పడం ప్రారంభిస్తారు. చిటచటమని పేలుతూ రవ్వలు వర్షం కురుస్తవి. ఆ రవ్వల ప్రవాహంలో మునిగిపోయిన ఆ పిల్లల ఆనందానికి అంతుండదు.

పురుషోత్తమ్మ పొట్లాలు చూసింది. చిట్టిగాణ్ణి చూసింది. చిట్టిగాడు నవ్వుతూ ఆమెకేసి చూశాడు.

పురుషోత్తమ్మ గుండె దడ దడ లాడింది, పురుషోత్తమ్మ మేనగోడలు చిన్నపిల్ల కిలకిలా నవ్వి, చప్పట్లు కొట్టింది. పురుషోత్తమ్మ గబ గబ లోపలికి పరిగెత్తుకువెళ్ళి, మంచం కింద ఎవరికీ కనిపించకుండా, దాచి ఉంచిన బాణ సంచా బుట్ట—ఇవతలికి తీసి, చీరకొంగు చాటున కనబడకుండా పట్టుకు బైటికి వచ్చింది.

ఆమెకు పెదవులు కంపించాయి. ఆమె కళ్ళు చెమరించాయి. ఆమె హృదయంలో ఏదో చిపిపట్టి, ఆమె వక్షోజాలను ఉప్పొంగ జేసింది,

"ఇది పట్టుకుని ఇంటికి వెళ్ళి కాల్చుకో! పో!" అని పురుషోత్తమ్మ ఆ బుట్ట చిట్టిగాడి చేతిలో పెట్టింది. చిట్టిగాడి మోము తళ తళ లాడి పోయింది. వాడి పెదవుల్లో కన్నుల్లో ఉషఃకాంతులవంటి నవ్వులు పరుగులిడినవి—

ఇంట్లో ఎక్కడనుండి వచ్చాడో! కారు మేఘంలా చిట్టిగాడి దగ్గరకి ఆ యింటియజమాని వాడి చేతిలో బుట్ట లాక్కొని మొహం ఊడిపడేటట్లు ఛెళ్ళున ఒక్క లెంపకాయ కొట్టినాడు.

"వెధవగాడిదకి పెత్తనాలు ఎవరమ్మా ఇచ్చారు? ఈ బాణసంచా ఏమిటి? ఊళ్ళోవాళ్ళ కందరికీ బాణసంచాలు పంచిపెట్టేటట్టయితే ఇల్లూ వాకిళ్ళూ అమ్ముకుని అడుక్కోవాలా?" అని "పోరా! వెధవా! నీకడొచ్చావు చాలదూ? వెళ్ళి ఇలా దాపురించావా!" అని ఆ యింటి యజమాని చిట్టిగాణ్ణి ఒక్క తాపు తన్నాడు.

"అమ్మయ్యో! చంపేశా" అని మరి అనికూడా ఆలోచించకుండా, అరుగుమీదనుంచి ఉరికి వాణ్ణి చివ్వున ఎత్తుకొన్నది పురుషోత్తమ్మ.

"ఛీ! పాడుముండా!" అంటూ ఇంటి యజమాని మెరుపులా బుట్ట అరుగుమీద పెట్టడం, చిట్టిగాణ్ణి ఆమె చంకలోనుంచి లాగడం, ముట్టుకుంటే

నే తన పవిత్రతంతా, ఎగసిపడి పోతుందేమో అన్నట్లు వాణ్ణి చెయ్యెత్తు గాని వీధమధ్యకి విసిరివేయడం అంతా తృటిలో జరిగిపోయింది.

౬

చిట్టిగాడికి లోకం తల్లక్రిందులై పోయింది. రోడ్డుమీద రాయి తలకు తగిలి, తగిలి రక్తం కారడం మొదలుపెట్టింది. పురుషోత్తమ్మ కెవ్వున అరుస్తూ అరుగుదగ్గరే కూలిపోయింది.

ఈ గలభాకు ఇంట్లో వాళ్ళూ పిల్లలూ, పెద్దలూ, అరుగు మీదకు చక్కా వచ్చారు. పోట్లాడ్డం తప్పో, బట్టలు విప్పుకోవడం తప్పో, ఉప్పర వాడై పుట్టడం తప్పో చిట్టిగాడికేమి తెలుస్తుంది? వాడి మొఖం అంతా రక్తసిక్తమై పోయినది, కుర్రాడైపోయిన యజమాని ఇంకా లేచిరానందుకు తన్నుదానికి పిడికిళ్ళు ముడుచుకొని, పళ్ళు కొరుకుతూ కాళ్ళు కుక్కలా దుమ్ము దుమ్ము రేగుతూ వాడి దగ్గరికి నడిచాడు. అరుగుమీద దంటిబిడ్డ ఒకటే గోల వాడికి రొమ్ము చూపిస్తూ, బుసకొడుతూ వచ్చే మహిషాసురుడిలా ఉన్న ఇంటి యజమానుణ్ణి చూచి, పచ్చిపట్టులాగ తల మీద బాధ అయినా, గమనించకుండా, చిట్టిగాడు లేచి, భయంతో కనుపాపలు తిరిగి పోగా కెవ్వు కెవ్వున అరుస్తూ పరుగెత్తడం ప్రారంభించాడు. పురుషోత్తమ్మ లేచింది. మహాశక్తిలా ఉగ్రురాలై పోయింది. "ఈ గాడిదకు పుండే కొంపలో, నే ఇసలే ఉండ"నని పొలికేక పెట్టింది. శోకాన్ని దుఃఖం తరుముకొని వచ్చింది. "చిట్టిగా! చిట్టిగా!" అంటూ వాడు వెళ్ళిన దారినే కూలుతూ ఆమె ఆ దీపావళి వెలుగుల్లో, చీకట్లలో చీమలలో సందులలో పడి పడి నడిచి పోయింది.

"ఆత్మహత్య కావాలి, ఆత్మహత్య కావాలి" అని అరుగుమీద దంటిబిడ్డ రాగాం పెట్టింది.

సోమసుత

౧

ఓ. సోమసుతా! నువ్వు నా ప్రియురాలవు. కాని నీకోసం దేశాలన్నీ వెదుకుతూ ఉన్నాను. నువ్వు ఎప్పుడూ దూరదూరాన నే. నీమూర్తి నాకౌగిలికి యెప్పుడు అందలేదు. విదియనాటి చంద్రవంక విరిసే కొత్త లేవెన్నెల లోని మసక మసక కిరణాలమధ్య చిన్నబాలిక నడివేసవిలో పూలకై వెదకులాడినట్లు నీకోసం వెదికి వెదికి యేటిఒడ్డున నిట్టూర్పు విడుస్తూ దిగులుబడ్డాను. తియ్యటి చంద్రవంక యెర్రటి నవ్వులు నవ్వుతూ పడమటి కొండల వెనుక పక్కన మాయమైంది. దిశలు చీకటి మేలుముసుగులు సవరించుకొన్నాయి. ఏటి కెరటాల అంచులమీద చంద్రవంకలు నృత్యం చేస్తూన్నట్లే కనబడ్డాయి. ఓ సోమసుతా! నువ్వు చంద్రుని తనయవు. నువ్వు ప్రేమబాలవు. నిన్నెప్పుడూ నాకళ్ళల్లోనే పరికించాను. వెన్నెట్లో పడుకొని నిన్ను గురించి కలల మధ్యన నేను పులకరాలు పొందుతూ ఉంటే ఒక్కనాడైనా నువ్వు నాకు ప్రత్యక్షం కాలేదు. ఆ వెన్నెట్లో నేను గాఢసుషుప్తిలో మైమరచి ఉన్నప్పుడు ఉజ్వలానంద జ్యోత్స్నలైన నీ చూపులు అరమూతల చక్రవాకాలు కాగ నా సమీపంలో మూర్తి పొందినన్ను నీ లేతచిగుళ్ళ చల్లని వేళ్ళతో తాకి నేను ప్రేమతో జలదరించి మత్తిల్లూర తీపితేనియల తేలి కళ్ళు తెరిచే లోపలే నువ్వు అదృశ్యవైనావు.

నువ్వు నా ప్రణయవల్లరివి నా భావాలు, నా కోర్కెలు పసిపిల్ల లోనుంచి చిగుపసిరి కంనుమొగ్గలు తొడిగే చిన్ననాటి నా ఆటపాటల్లో నేను రాజకుమారుణ్ణి, నువ్వు రాజకుమార్తెవు. ఒక్కణ్ణీ నీలేత వెన్నముద్ద బుగ్గలు, నీ తెల్లవారిగట్ల చుక్కల్లాంటికళ్లు, నీ నును కసిరి చిగుళ్ల పెదవుల్ని ముద్దెట్టుకున్నా. మా అమ్మ "పిచ్చినాన్నా ఏమిట్రా కల్లో ఎవళ్ళనిరా ముద్దెట్టుకుంటున్నావు అన్నది" నేను సిగ్గుతో చిరునవ్వు నవ్వుతూ, కళ్ళుసగం తెరిచి అప్పుడే పట్టే తెరలోని మొదటి చుక్కల్లాంటి చూపులు ప్రసారించి ఊరుకున్నా. మా అమ్మ నా దగ్గరకు వచ్చి వెళ్ళిపోయింది.

"తమ్ముడూ, కాశీమజిలీలు చదువుతున్నావా?"

"కథ పూర్తి అయింది."

"అందుకనేనా పుస్తకం రొమ్ముమీద పడవేసుకుని దిండాని పడుకున్నావు?"

"రాజకుమార్తె!"

"పెళ్ళాడావా?"

"ఏడంతస్తుల మేడ!"

"హంసతూలికాతల్పంమీద ఒక్క రాజకుమార్తె?"

"ఇద్దరు!"

"ఎవరెవర్రా?"

"సూర్యుడికూతురూ, చంద్రుడికూతురూ!"

"ఓరి నాన్నా. ఇద్దర్ట్రా చెగిపోతావురా! ఇద్దరిపోరూ పడలేవురా బాబిగా!"

"కాదు ఇద్దరూ ఒకటేనే!"

"అదేమిటిరా నాన్నా! బాబయ్య చెప్పిన కథలు కంగాళీతం చేస్తున్నావు!"

“ చంద్రుడు ఓమాటు ఎక్కని ఆడపిల్ల అయోధ్యను అస్తన సూర్యుడు మోహిస్తే వాళ్ళిద్దరికీ ఓ అమ్మాయి పుట్టింది.”

“ సుమారవృత్తి కష్టంగా ఉంది. బాబయ్య చెప్పాడుగా ”

“ అవును. అట్లాంటి కథలు చాలా ఉన్నాయిలే.”

౨

చిన్నతనంలో ఎంతమంది అందమయిన పల్లెల అమ్మాయిల్ని నువ్వే మోనని చూశానుకాదు! యౌవ్వనంలో దేశాలు తిరిగాను అందుకని రైళ్ళల్లో బాలికల్ని, రైళ్ళలోని వాళ్ళను, తీర్థాలకు వచ్చిన పడుచుల్ని. కాలేజీలకు, హైస్కూళ్ళకూ వెళ్ళే, నవ్వే చంచలనేత్రల్ని సభలకి మహా సభలకి ఏతెంచే కోమలస్వనలను తేరిపార చూశాను నవ్వులు రువ్వినాను, తెల్లపోతున్న పారచూశా' తిట్టాలుకూడా వినిపించినా కొందరు బాలలు “ఎవరకోసం?” అని విద్యాశాలల దగ్గిర ప్రశ్నించే చూపులకు జవాబివ్వక పారిపోయినాను.

ఒకనాడు, ఒక పెద్దపట్టణంలో సినీమా ప్రదర్శనం అయిన వెనుక ట్రాముఎక్కి వెళ్ళబోయే నాకు ఒక బాలికా సమూహముచ్ఛం ప్రత్యక్షం అయ్యింది అందులో ఓ అమ్మాయి చాలా అందంగా ఉన్నట్టు కనబడింది. ఆమె నావేపు ఓసారి చూచింది. కళ్ళు మెరిశాయి నా కలల్లోని చంద్ర బాల. ఆమె చిరునవ్వు నవ్వింది. నేను తెల్లపోయినాను. అడిగో సూర్య చంద్రసుత. శిల్పాధిదేవత సర్వారసవహ్ని

“ వెదికినానే నిన్ను
చదల భూమిని గాలి,
చదివినానే నిన్ను
కథల, పాటల, కలల

సుమతి నా యాత్రికే..
విఘ్నము ఫలమిచ్చేను?

బాలికా బాలికా
బంగారుతూలికా
మల్లె నాకామల్లె
మాలికా మాలికా॥

ఈ పాట నా గొంతుకలోనుంచి అప్రయత్నంగా వచ్చింది.

ఆ అమ్మాయి వెనక్కు తిరిగి "మీదేవూరు" అని ప్రశ్నించింది. దగ్గరొక పల్లెఅని జవాబు చెప్పాను. "ఈ పట్టణంలో చదువుకుంటూన్నారా?"

"చదువు పూర్తి చేసుకొని సరదాకోసం దేశాలు తిరుగుతోన్నాను."

"మిమ్మల్నెక్కడో చూచినట్లుంది?"

"ఇక్కడే చూచి ఉంటారు"

"ఎక్కడ మీరు చదువు పూర్తి చేసికొంటూ?"

"శాన్తి నికేతనంలో"

"ఏమి అదృష్టమండీ. శాన్తి నికేతనం చాలా అందమైనదట! ఎంతో చక్కగ చదువూ_నాగరికతా_జీవితమూ ఉంటుందట కాదూ?"

"ఔనండి. ఈనాటి కవి ప్రపంచంలో దివ్యుడైన మహాకవి పరిపాలిస్తూవున్న ఆ రాజ్యంలో సంచరించటానికదృష్టం పొందినవాళ్ళంతా అమరులు అని మనవి చేస్తున్నాను."

"అయితే మీకుకూడ అమరత్వం బాగా అబ్బిందన్నమాట!"

"ఎవరో నావంటి మూర్ఖులకు దప్ప"

"అయితే మీరు తప్పకుండా మాయింటికి రావాలి. మా నాన్న గారికి రవీంద్రుడంటే మహా వెర్రి రేపు తీరుబడిగా వుంటే వస్తారా?"

"ఆహ సంతోషంగా"

ఆ రాత్రి ఎలా వేగించానో తెలియదు. అసలు నిద్రే లేదు. సముద్రము లోని మహాతరంగాలులా కలలు తరుముకు వచ్చినవి.

"ప్రతి మిల మిల లోన

తళుకు నవ నవ లోన

వెలుగు నీడలనైన"

వెదకుతూ ఉన్నాను.

ఈమే సోమసుత కాబోలు. కాబోలేమి? ఈమే నా సోమసుత. ఎంత అందమైనది ఆమె మాటలు పాటలే. ఏదో మహదర్థము లేక యిట్లా తనను తానై ఎలా పలకరిస్తుంది. ఇంటికి రమ్మన్నది ఆ యిల్లు నాకలోకంలోని ఒక భవనమా? దాని గోడలు పూలతో కట్టి ఉంటాయి. పైకప్పు చిగుళ్ళు. వెన్నెల కిరణాలు దూలాలు. రంగు పక్షి పాటలు తలుపులు. ఆమెను చెలి-కత్తెలు నక్షత్రాలు. ఏ అలంకరం మక్కోనా? గుప్తమైయున్న నిధులన్నీ ఆకా-శగంగ సౌభాగ్యమైన నగల కోసం మంత్రపు కాటుక పెట్టుకొని పాలించి చూడాలనా? నేను సంతోషంతో లోకమావరిస్తోన్నాను. వెన్నెలలో తేలిపోతూన్నాను ఈ వెన్నెల ఎంతపరిమళమైయున్నది. ఈ వెన్నెల కొంత తీసుకొని మొఖానికి ఒంటికి రాసుకోనా? ఈ పువ్వులు వర్షం కురుస్తోన్న దేమిటి? ఈ పువ్వులలో దాగిఉన్న గానాలన్నీ యమునా నదిలా ప్రవహిస్తూన్నది ఈదలేక మునిగిపోనుకదా?

3

అరుణకాంతుల గులాబీ రేకల్లా చల్లుతూ ఉదయ సంధ్యాదేవి ప్రత్యక్షమై నన్ను చూసి చిరునవ్వు నవ్వుతూ మాయమైపోయింది. ఆ రేకలపై ఒదిగియున్న పన్నీటి మంచుబిందువులు చెదిరి నా వొంటినిండా పడ్డవి.

అలంకరించుకొన్నాను అమృతభూషణాలూ– ఆనందవసనాలూ–

ఎనిమిది గంటలకు వారి ఇంటికి చేరుకొన్నాను. సేవకుడు చూపించిన కుర్చీపై త్రిభంగాకృతిని అధివసించాను. "కలయో? నిక్కువమో?" అనుకొన్నాను.

"ఏమండీ కల అని అనుమానం తెచ్చేది?" అని నిన్నటి ఆ బాలిక గాలికి కదిలిన తామరపూ దళములులా పెదవులు కదిలించి నవ్వింది.

ఓ సూర్యసుతా నీవప్పుడామె కళ్ళల్లోనుంచి తొంగి చూచావు. నీ నిర్మలజ్యోత్స్నలు ఆ మందిరమంతా అవరించినవి

అప్పుడు నేనన్నాను "కలగాని కల, నిక్కువముగాని నిక్కువము, వెలుగు నీడలలా చక్రాకృతిని మహావేగంతో తిరుగుతూంటై గదా!"

"మంప్చాహం చూచినవారినాట" ఇదే సమయం సంభాషణ వేరే విధంగా మార్చటానికి

"ఆ సూరదాసుకథ యెంత మనోహరంగా ఉన్నది. ఆకథను ఏ న్యూథియేటర్సు వాళ్లో ఫిలుం తీస్తే బాగానే వుంటుంది."

సోమసుత అయిన ఒక బాలిక భౌమ్యవాసనల నానదించు భావపూర్ణహృదయగా ప్రత్యక్షం ఏలా అవుతుంది? స్వర్గములోని దేవతాకన్యలు శాసనసభలను గురించి చర్చించుకుంటారా?

ఈ ఆలోచన మనస్సులో మెరుములా ఉద్భవించిన మరుక్షణంలో ఆఅమ్మాయి అన్నది "ముక్కు మొగము ఎరగని ఒక యువకుని ఉద్ఘా

టించి మా యింటికి రావయ్యా అని పిలిచిన ఓ అమ్మాయి నీ మనస్సులోని ఆశయమూర్తి అయిన దేవతాకన్య అనుకున్నావా? "

ఈ బాలికకు ఎదుటి వారి మనస్సు అవలీలగా గ్రహించే శక్తి ఉన్నదా ఏమిటిచెప్మా!

ఆ అమ్మాయి చిరునవ్వు నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది. చదువుతూ వున్నప్పుడూ స్వప్నాలు కన్నాను. పలికిన పలుకులలో పాడిన పాటలలో తలపులకు దాటిన వర్ణాల కలుపులకు మీరిన స్వర్ణాల స్వప్నాలను ఆవలి అయిన రూపురేఖల రుచి తాళతళ్యానికి ఒదుగుతూ నులువెచ్చని దైహిక పరిమళాలకు అందీ అందనట్లున్న ఏదో ఒకమూర్తికై ఆశించి ఆశించి అది గీటురాయి గాక అలంకార నిబంధనగాక వీటికి మించిన ఏదో అనన్య సౌందర్య శాస్త్రానుభూతమైన ఒక పరమభావానికై చేతులు చాచిన నేను, నా సోమసుత ఈ బాలికామూర్తిలో తేజస్వినియై నాకు దివ్యదర్శన మిస్తుందని నేనెలా అనుకొని వచ్చాను?

ఒక్క పరమభావము నాకు
చిక్కునో లేదో
ఒక్క అతిలోక సౌందర్య
మది దొరుకునో లేదో

ఎందుకీ అన్వేషణ
ఏందుకీ యాత్రలు
మృగతృష్ణలోనీరు
ఇంద్రధనువులతీరు
ఏనాటికైన నిజమా?

ఈ పాట నేను సన్నని గొంతుకతో పాడుకుంటూ వుండగా ఆ అమ్మాయి రెండుమూడు మిఠాయిలతో వొలిచిన సాత్తుక్కుడి తొనలతో కాఫీ సెట్టుతో ఆవి అన్నీ పనికత్తెచేత పట్టించుకుని లోపలికి వచ్చింది.

"నిరుడు మీరూ నేనూ ఒకే కాలేజీలో చదివితిమి. నిరుడు మీ చదువు పూర్తి చేసుకుని వెళ్ళిపోయారు. నా చదువు యింకా రెండేళ్ళు పట్టుతుంది. కాలేజీలో మీ ఉపన్యాసాలు విన్నాను. కృష్ణశాస్త్రిగారి ఊర్వశి బాపిరాజుగారి "శశికళ" మీరు అత్యుత్కృష్టభావాలని ఇచ్చిన ఉపన్యాసాలు విన్నాను."

"ఆ మీటింగులో మీరు కూడా ఉన్నారా ఏమిటి?"

"ఆ, వున్నాను. మీరు ఆరోజున "ఊర్వశి" పాటలు 'శశికళ' పాటలు రెండూ చదువుతూ అభినయం చేశారు జ్ఞాపకం వుందో లేదో. మీరు చదివే విధానం మీరు చదివినపాటలలో ముఖ్యంగా మీరు కనపర్చిన వాచికాభినయం నన్ను ఆనాడే సమ్మోహపర్చాయి."

"అప్పటినుంచి మీరు నేనానాడిచ్చిన ఉపన్యాస విషయాన్ని చర్చించుకుంటూనే వున్నారా?"

"వినడమే కాదు. నేను ఆయన శశికళనైతే ఏమనుకుంటాడని అనుకున్నాను" అని ఆ అమ్మాయి పక పక నవ్వింది

౨

నేను తెల్లబోయాను. నాకు మాటలేదు. ప్రపంచాతీతమైన సోమ నుతాభావము ప్రపంచములో వున్న ఒక బాలికలో ఏలా ప్రతిఫలించ గలదు!

"మీరు వెదకే స్వప్నము ఎప్పుడూ స్వప్నమే. స్వప్నాలు ఎప్పుడూ నిద్రపోయేవారికే. ఈనాడు దేశంలో కాటకం; దేశం అవతల భయంకర యుద్ధం. దేశం అంతా రోగాలు; దేశం అవతల దారుణయుద్ధాగ్నిజ్వాలలు

పరిసంపన్నంతో ఆస్వాదించాం. ఆస్వాదించి ఆ మహా ప్రశాంతంలోను అందం ఎక్కడ, ఆనందం ఎక్కడ? ఊహించాను. సగానికి సగం ఒక మూర్తిని నిర్మించుకొని అది ఎక్కడ అని సర్వప్రపంచము ఎన్ని యుగాలు వెతకగలదు? కళ్ళు [illegible] లేని లోకాల్లోకూడా కలలు కనడానికి తావు ఏదీ?”

“మానవాతీతమైన సౌందర్యం నరకంలో మానవోత్తమమైన సౌందర్యం దర్శనమిస్తుందా లేదా?”

“ఎంత ఉత్తమమైనా! మానవ సౌందర్యమే కదా!”

ఈ సంభాషణానంతరం నేను మెల్లిగా ఇంటికి చేరుకున్నాను. ఈ సౌందర్యాన్వేషణ యొక్క పరమార్థమేమిటి?

౨

సౌందర్యోపాసన, మనుష్యుని జీవితాభ్యుదయానికి కావలసిన [illegible] త్వాన్ని కరిగించివేసి, బానిసత్వ చిహ్నమైన వెన్నెతనాన్ని, నీళ్ళుకారే [illegible] తనాన్ని మనుష్యుని ప్రకృతితో [illegible], ఏ దేశంలోనైనా [illegible] కళలు ఉద్ధృత [illegible] కాలం వీరులైన మహారాజులు సామ్రాజ్యాలు స్థాపించిన [illegible] సామ్రాజ్య నిర్మాతలైన ఆంధ్రులు [illegible] కాలంలో [illegible] కటకం [illegible] శిల్ప, [illegible] విజయనగర శిల్పాలు ప్రబంధ [illegible], [illegible] సామ్రాజ్య [illegible] అత్యంత [illegible], [illegible] మహాశిల్ప [illegible] సంగం అల్లి వేశాను [illegible] సౌందర్యాన్వేషణ [illegible] మోహాల అనుభవిస్తుందని [illegible] యొక్క భావం [illegible] ఉంటుందని? [illegible] స్వరూపమైన సౌందర్యాన్ని సామ్రాజ్య [illegible] ది, [illegible] నవజీవిత సౌందర్యాన్ని, మహోత్కృష్టమైన [illegible] పరిపడిస్తుంది” అని కవులు! పునీతమైన [illegible] సౌందర్యమేమి? [illegible] సౌందర్యానుభూతులన్నీ [illegible] చేసి. [illegible] తాళం వేసి, [illegible] దర్శం [illegible] సిరుగ [illegible] చేరలేదు. [illegible] నాయికవలె, [illegible] చేసుకొన్నది.

ఎందుకు ఈ బాలిక నన్ను పిలిపించింది? [illegible] నా దారిని నేను

"తోపు తెలియని నేను
ఎన్నెప్పుడు పోదునో!
నా వేదుకు పసుపులో
నా హృదయే నాకు"

అని పాడుకొన్నాను.

ఆబాలిక నా ఆలోచనా పథాలనుండి మాయముకాదు. ఆమె సౌందర్యస్ఫూర్తి రేఖా ప్రవాహాలు, నా హృదయ సముద్రంలోనే సంగమించాలా! ఆమె నున్నటి గులాబిపెదవుల హాస్యహాసాంచలాలు, నాకు సోమసుత వెన్నెలలేయగునా? కర్కశమైన ఆత్మానుభవం [illegible] స్త్రీపురుషప్రేమ తన్ను తాను మరపించుకొనే మోసబుద్ధితో, సోమసుత భావమున ప్రత్యక్షం చేసుకొంటున్నానా?

రాత్రి పన్నెండైంది. నా గదిలో [illegible] ఎవరో తట్టినారు. దీపాలన్నీ వెలిగించుకుంటూ కిందకు వచ్చి తలుపు తీసినాను. ఎదుట ఆ అమ్మాయి, ఆమె అన్నగారు. "నేను లోపలికి రావచ్చునా?"

"రండి," నా [illegible] కలుపవచ్చినది కాబోలు.

ఆమె: "[illegible]! [illegible] నేను రాలేదు. నా ప్రేమను నీకర్పించవలెనని. [illegible] మనుష్యులలోని నీరసత్వాన్ని కప్పిపుచ్చే అందంగా చెక్కిన మూర్తివి నీవు. నిన్ను చూచి నేడు నీ డాబామీద నీవు తిరగడం చూచి నిద్రపట్టని యీ సోమసుతా రాత్రి నా వేదన నాకు నన్ను కలిగిస్తే [illegible] సంయోగము కాని నీ తలపులు నాలో కలిగి ప్రోత్సాహపరచి నన్ను నీ గుమ్మం దగ్గర ఆపి నిన్ను పిలిపించ చేసినవి. నీ తలపు ప్రవేశముకో, నేను నీ గుమ్మం ఇవతలనే వెనక్కు తిరిగి నాదారిని, నేను. నా ఇంటిపై [illegible]...

నేను...... నా ఏకనిశ్చలంలో [illegible] పోయిన మొగ కన్యకను. మీ యిరువురూ లోపలికి దయచేయండి, అదే నన్ను క్షమించిన గుర్తు—"

నేను మగ్గసుతమూ, ఆడాబాలైకెళ్ళికూర్చున్నాము. నాకు మాట లేదు. ఆలోచనలేదు, ప్రశ్నలేదు జవాబులేదు. కుంగి హృదయంపై తల వాల్చి, అమర్యాద వస్త్రము కప్పుకొని, వారిరువురి ఎదుటా, నాకు ప్ర లోకే, సోమసుతా! సౌందర్యమే నీవై, సర్వగసాధి దేవివి నీవై ఆనందనిధానివై అర్చనవై, ఫలమవై. కోమలత్వానివై, అలంకారమవై సమ్యగ్రేఖావిన్యాస మవై, నీవే నాకు,

“వెన్నెల వెలుగులో
ఘుమఘుమగు పూవులో
తియ్యకాదు రాగంలో
తరుణబాలహృదిని
నీవు నిలిచెదవే మోహ
నిరూపేమి తెలియసాలనే?”

వారివారి ఆసనాలపై నాట్యమూ, ఉన్నారా! లేరా! అని తలెత్తి చూచాను. అప్పుడు నేను ఆమె నాదగ్గరగా నిల్చునివుంది.

“సోమసుత కలలరాణీ! కలలు కడుపులలోనికి కాంతి కూడా పెట్టగలవా? నీ చరిత్ర చరిత్రను నా మనస్సు తెలిసి నేనకే చెప్పినాను. నువ్వు [illegible] నా ప్రశ్నకు నిర్ధారిత వేస్తున్నా. కడుపులువాని, [illegible] ఎంచుకుపో [illegible] కల్పించలేక, [illegible] హస్తాలలో ప్రాణాలు చివర్లు నలిపివేయబడిన మానవజాతి, నీ సౌందర్యార్చనలో భాగం కాలేదా?”

“[illegible] సౌందర్యారాధనకు [illegible] నిత్యానికీ తృప్తి కలవారు.”

నీ [illegible] బాలికలలో [illegible] నవంటి [illegible] కాదా. నన్ను చూసి చెప్పు, రంగులు [illegible], [illegible], సృష్టిలోని అప్రతుకుని సవరించానను [illegible], కల్పనా సుందరిని నేనా సౌందర్యవతినా కానా, నన్ను చూసి చెప్పు నీవు నిర్వాపించిన దిక్కులలో ఈ కాంతులున్నవా? నీవు పులకించిన ఆ దేహపురాగు

లో ఈమసృణస్వప్నమున్నదా? పరిమళపూరితమై నువు వచ్చావై మహామహిమ కాంక్షలను ప్రసరింపజేస్తూఉన్న నాయీ అపూర్వమూర్తికి నువ్వా వంకర దిగ్గువాడవు, ఎంత వెఱ్ఱి చిత్రకారుడవు, పోనీ నీ పాటలతో నన్ను వర్ణించు, ఎన్ని పాటలు వ్రాయగలవు? నీరంగులపెట్టెలోని అనంతవర్ణాలన్నీ తిరిగి, తిరిగి కలిపినా, దివ్యమనోహరాద్భుత సమన్విత మంజిష్ఠవర్ణము తీసికొని రాగలవా? ఓయి వెఱ్ఱివాడా! పిపాసా ధుర్యం గుర్తెరిగినవాడే, అమృతా వ్రాహించుకోగలడు. గాఢ నిర్మాణ నవదైన్యం హృదయమగ్రేఫులు తెలిసినవాడే దివ్యకాంతులు నిండిన కరుణా-గసాత్మక బ్రహ్మానందము వి చూడగలుగుతాడు నేను నీకై వచ్చాను. నీకైయే నన్ను నీ గుమ్మముదాటి వెళ్ళిపొమ్మంటావా?”

ఆమెచుట్టూ వెన్నెలలు, ఆమె నుంచి వెన్నెలలు, ఆమె చలితాక్షుల వెన్నెలలు, ఆమె రసాలకిసలయ-మసృణాంగోష్ఠాల వెన్నెలలు, దేవీ? నువ్వేనా, సోమసుతవు? బహుకాల స్వాతంత్ర్య యోగతప్త శుష్క-వపువులో నువ్వు, సర్వమానవకోటి కల్యాణగమ్యపథ దుర్గమయాతనలైన నాయకశ్రమిత ఘర్మాంబువులలో నువ్వు, సర్వ సౌందర్యాలలో నువ్వు, సర్వ వికృతులలో నువ్వు. రసాకృతీ! రస-మయాకృతీ!

ఆమె పాదములు స్పృశించి, లేచి, ఆమె రెండు చేతులను గ్రహించి, నాచుట్టూ నిర్మించు-కొన్న నాయింటిముఖద్వారము నా సోమసుతతో-దాటి సముద్రతీరానకు జేరినాను.

సముద్రుడు అధివసించి మేము మాయెదుట నృత్యము చేయు తరంగ లాసికాగమణీ బృందము.

ఆమెను హృదయాని కద్దుకొని, ఆమె పెదవులను ముద్దిడినాను. కంటికొలకులనుండి స్రవించి, పెదవుల తగులు ఆమె బాష్పములు. లవణ-మయములు, ఆమె పెదవులు- మహా మధురములు

లావణ్యములైన శృంగాలను పంచేస్తూ మహామధురములైన వెన్నెలలు.

కన్నె

౧

నుపూర్వైనా ముష్టిబాలికను కొంచెం కరుణతో చూచి. ఎవరైనా, గుప్పెడు గింజలుగాని, ఒక రాగి పైసగాని, మొహంఅవతలకి త్రిప్పి విసిరేస్తారు.

కొంచెం కనుముక్కుతీరు సరిగావున్న అమ్మాయి, యవ్వనంలోవుంటే బాబూ! ఇవ్వాళ పొద్దుటినుంచి, ఒక్కపిడచైనా లేక మలమల మాడిపోతూ వున్నాను ఏమైనా ధర్మంచెయ్యి రాజా! అంటే, ఛీ! రోగమూ లేదు, పోతున్నావ్, ఇంత పనిపాటూచేసి నాలుగురాళ్ళు సంపాదించుకో కూడదూ? అంటాడా మహారాజు.

అంతపనీఅయిపోతే కన్నికి- రాత్రిపేపల్లో తిండి సరిగావుంటేనా? పనిపగల కూటుంబాలే, దూరాన్ని గెంటి పోనుకొని బ్రతుకుతున్నారు. అన్నమో నా సంబాగి! అంటే - అన్నమోరామచంద్రా! అని వానలరూపం మారిపోయిన పొలాలుగాని ఆయోగ్యాన్ని. ప్రతి స్నేహిస్తాయి చెలువులు పైపు చూసి తలాంటు, పొలాలు పైపు చూసి చెరువులు, కంటతడి పెట్టాలికైనా నీళ్ళులేవు, వేసవిగాల్పులు వీస్తాయి ముసలిబళ్ళకైనా ఒక్కదమ్మిడీరాని రోజు ఏవైనా చెల్లు, కొట్టి కడుపులోపలిగుంటలు చేసుకొనేదుకే పనికివస్తాయేమో!

౨

కుటుంబాన్ని పోషించేభారం కన్నమ్మమీదే పడింది. గుత్తిస్టేషను వెనకపక్క ప్లాటుఫారంమీద నుంచుని, రైలుపోతున్నా, తిరుగుతూ ముష్టెత్తుకొనేకన్నికి పైసలు అణాలు. రెండణాకాసులు ఒక్కొక్కప్పుడు పావలాకాసులు కురిపించేది రైళ్ళపెట్టెలన్నీ నిండివుండే సిపాయివీరులు-

డబ్బులు వేస్తూ వినరాని కూతలు కూసేవారు పళ్ళు పుచ్చుకుని ఆమె రొమ్ము మీదా పొత్తికడుపుమీదా విసిరికొడుతూ హేళనచేసేవారు. కన్నితోపాటు ముష్టెత్తుకుంటూ తిరిగే పెంచెలమ్మ, కన్నికన్న ఎక్కువదుడ్డు సంపాదించేది. కాంక్షలతో చూడని మర్యాదను నిలువునా సంపాదించేది. సిపాయీల అసభ్యపు అసహ్యపు మర్యాదను భరించలేక కన్ని రైలుదగ్గర ముష్టెత్తడం మానింది.

3

ఇన్నాళ్ళూ ఖర్చుపోను ముష్టివల్ల కూడబెట్టి సంపాదించిన యిరవై రూపాయిలూ రెణ్నెల్లలో అయిపోయాయి, కాని కన్ని ఒక తెల్లని పెద్ద వెండినాణా న్నమాత్రం అతిరహస్యంగా ఓచోట దాచుకుని పైకి తీసేదికాదు. ఆ నాణెము అమెరికా డాలరు వెండినాణెము అది తనకిచ్చింది ఒకసిపాయి మూడువంతల జన్మలెత్తినా కన్ని ఆ సిపాయిని మరచిపోలేదు ఎంతపొడుగ్గా వున్నాడా కుఱ్ఱవాడు!! రోజూ బొంబాయియెక్స్‌ప్రెస్సు గుత్తిస్టేషనులో చాలాసేపాగింది. యుద్ధకాలం సిపాయిలందరూ తినను డబ్బూ వేశారు, పళ్ళు గిరవాటువేశారు నానుగొట్టెలు దుమ్ముకుకొట్టారు ఇంతలో ఓసింహంలా ఆమడరాము నాయుళ్ళబ్బాయి ఊరుసుకళ్ళు అల్లరపెట్టే, ఆవుదూడదగ్గరకు వచ్చే గోమాతిలా వచ్చాడు.

"నీ పేరేవరు ?"

"కన్ని అంటారు సార్ !"

"ఇదిగో కన్నీ! నీకు గా ఈముష్టి ఎందుకు ?"

చక్కని నీ మొగంలో విషాదం కురవపోయే... ఏ.. మొయిల్లా వుంది నాన్‌దా మద్రాసు నాయుళ్ళకుఱ్ఱాణ్ణి. ఆఫ్రికాలో జర్మనువాణ్ణి చావకొట్టి అలసటపడి ఇంటికి నెలరోజులు సెలవుమీద 'దా_వస్తుంటిని. ఆయుద్ధంలో ఒక అమెరికా సైనికుణ్ణిదా. నాన్ దా రక్షిస్తిని వాడిదేశం నాణెం దా ఇది బహు_మతీ ఇచ్చినాడు ఇది నీదగ్గర గుర్తుగా వుంచుకో. ఈ దడ్డు తీసికొని రేపు ణించి ముష్టి దా మానెయ్యి" అని తనచేతిలో ఇన్ని రూపాయి నోట్లుఒక డాలరునాణెముపెట్టికదలబోతూన్న రైలెక్కి యమైపోయాడు.

౪

ఆ మర్నాడునుంచి కన్నె ముష్టిమానింది. తమపశుత్వపు ఆకలిని తీర్చుకోడానికి ఆ బాలికను తమ పక్కలపైకి రమ్మని పలువురు ఆశించారు. పలువురు కన్నులతో కబళించారు. ఆరుకడుపులున్న తనకుటుంబాన్ని రక్షించుకోడానికి అవిఘ్నంగా ధనం సంపాదించే సులభమార్గాన్ని కన్నె మైలమారినైనా రానిచ్చిందికాదు. రహస్యంగా దాచుకున్న ఆ డాలరు నాణెం కన్నుల కద్దుకొనేది.

"ఏదారివచ్చావో?
ఏదారిపోయావో
నీదారి నీదిరా!
నాకు దారే లేదురా"

గొణుగుకొనేది. అప్పటికి మూడురోజులనుంచి ఆకుటుంబానికి తిండి లేదు. తల్లీతండ్రీ అందరూ "మాయముండకు మానాభిమానాలొచ్చాయంట" అని తిట్టారు. తిండిలేక నీరసంపడిపోయినకన్నె కదలదు. రైళ్ళువస్తున్నాయి పోతున్నాయి, ఊళ్ళోవున్న బస్సుడ్రైవర్లు, మంగలిషాపువాళ్ళు హోటలు పనివాళ్ళు ఈ చిక్కిపోయినబక్కముండ ఎవరిక్కావాలి? అని చక్కాపోయారు. వారిక్కా, వలసినా, కన్నె సిద్ధంగావుందా? దెబ్బతిని చచ్చిపోయే పెద్దపులిలా వాళ్ళని చీల్చి చెండాడి, చచ్చిపోయివుందునుకన్నె. ఆరా[illegible] వారున్నగుడిసెప్రక్క అతిఆకలి మత్తులో చావుబ్రతుకుల సంధ్యలో [illegible] ప్రపంచమూ మరచిపడివుందికన్నె. తెల్లవారుతూంది. "కన్నె ఎ[illegible]" అని ఒక గంభీరకంఠం వినబడింది. అంతటి శల్యావశిష్టావస్థలో [illegible] ఆనందాలబలంతో ఆకంఠం ఆనవాలుపట్టినకన్నె ఇక్కడే వు[illegible]యుడుబాబూ! అని కాకలీస్వనంతో జవాబిచ్చింది. ఒక్కఛం[illegible]స్వామి నాయుడు ఆ బాలిక దగ్గరకు ఉరికాడు. ఎముకల పోగైన కన్[illegible] తనహృదయానికి కదుముకొన్నాడు. ఆ కౌగిలింత సంజీవి. అతని హృదయము సంజీవి, భగ్నవ్రతము

౨౪

రామస్వామి నాయుడు వాళ్ళింట్లో పదిరోజులున్నాడు. ఊళ్ళో ఎన్నయిల్లు అద్దెకుతీసుకొని అక్కడ ప్రవేశపెట్టించాడు. నీళ్ళు పోయగా పసిమి పొందిన మిలమిలలాడిన జాజిచెట్టులాగా కన్ని వెనకటి అందం అంతా తెచ్చుకొంది.

"చిన్నతనాన్నుంచీ, పుస్తకాల దగ్గర దాచుకొని ముక్కలు ఎత్తే వాణ్ణి కన్నీ! అటునుంచీ నేనూ ఇక్కడ నువ్వూ నగల్లా కలిసి మిత్రులునుంచి చూచినావు, నువ్వు ఏనాడో తప్పిపోయిన నేస్తురాలివిదా, కనిపిస్తివి!"

రామస్వామి కన్నను అందాల మోహన గ్రామాలు ముత్యాలు వేసినాడు మళ్ళీ పదిరోజులకు రామస్వామి యుద్ధానికి వెళ్ళిపోయినాడు. దేవుడే నా రామస్వామిని తలుచుకుంటూ, నెల నెలకూ అతడు పంపే ఐశ్వర్యంతో కుటుంబాన్ని రక్షించుకుంటూ ఆగడాలన్నీ ఇగిరిపోయే నిర్మల అతనికోసం కై పదిదినాలకొంటూ కన్ని కనిపెట్టుకొని వుంది

"ఇటలీయుద్ధము వెళ్ళాము. నా కుడిచేయి ఇటలీకి అర్పించాను కాని ఆరోగ్యము మహా సమృద్ధంగా వుంది. నిన్ను గట్టిగా కౌగిలించుకోవడం కు ఒక చేయి లేదు కన్నీ!" అని రామస్వామి టెలిగ్రాము. నా ప్రాణమే అయిన నా స్వామికి నేను ఒక చేయి కాలేనా! అని కన్ని అనుకుంది.

సమాప్తి